UNIVERSAL LIBRARY
OU_206092
UNIVERSAL LIBRARY

OUP -730 -28-4-—10,000

OSMNIA UNIVERSITY LIBRARY

Call No. Accession No.

Author

Title

This book should be returned on or before the date last marked below

ప్రత్యూష ప్రచురణము ౧౧

# ఆముక్త మాల్యద

## — పర్యాలోకనము —

★

వెల్దండ ప్రభాకరరావు.

★

సాధన సమితి

సికింద్రాబాదు.

ఒక రూపాయి

# సాధన సమితి కార్యనిర్వాహక వర్గము

♦ తారణ నామ సంవత్సరము ♦

★

ఆధ్యక్షుడు

శ్రీ భాగి నారాయణమూర్తి

ఉపాధ్యక్షుడు

శ్రీ కందాళ సత్యనారాయణ

కార్యదర్శి

శ్రీ జమ్ములమడక వ్రాగ్నచంద్రరావు

సహాయకార్యదర్శి

శ్రీ మునిగొండ రాజేశ్వరరావు

సంపాదకులు

శ్రీ పిల్లలమఱ్ఱి వేంకటహనుమంతరావు

శ్రీ జమ్ములమడక సూర్యప్రకాశరావు

శ్రీ భండారు చంద్రమౌళీశ్వరరావు

ప్రత్యూషప్రచురణము. ౧౧.

# ఆముక్తమాల్యదా—పర్యాలోకనము.

కవిరేవ విజానాతి కవేః కావ్యపరిశ్రమః
నహి వంధ్యా విజానాతి గుర్వీం ప్రసవవేదనమ్.

శ్రీ వెల్దండ ప్రభాకరరావు.

[సాధనసమితి

సర్వస్వామ్యములు గ్రంథకర్తవి.

ప్రథమ ముద్రణము. 1945.

మూల్యం రు. 1—0—0

[illegible] ముద్రాక్షరశాల, సికింద్రాబాద్.

# అంకితం.

ఆంధ్రభాషాభిరుచి కల్పించిన

అస్మద్గురువర్యులగు

ఆచార్య శ్రీ కుసుగంటి సీతారామయ్య

ఎం. ఎ. గారికిని,

ఆచార్య శ్రీ సరపల్లి విశ్వనాధశాస్త్రిగారికిని,

ఈ చిన్ని పొత్త మర్పణ సేయబడినది.

## రా బో వు న వి.

ఈ గ్రంథకరవి.

CHECKED

1. కావ్యతరంగిణి.

2. వ్యాసమాల.

956

# ఆశీస్సు


చిరంజీవి ప్రభాకరరావు నాకు శిష్యుడు. సాహిత్యోత్సాహి. సన్నాశీర్వదింపుమని కోరగా శిష్యుని యభ్యర్థనమును నిరాకరింపజాలనైతిని.

ఇందు చిరంజీవి యొక్క పరిశ్రమయు, సాహిత్యాభిరుచియు సువ్యక్తమగుచున్నవి; విమర్శనాశక్తియొక్క బీజములును పొడకట్టుచున్నవి. చిన్నవాడగుటను, అనుభవము తక్కువయగుటను అనేక శబ్దార్థదోషములు దొరలినవి. బాల్యచాపల్యమును, గ్రంథకర్త కావలెనను ఔత్సుక్యమును గ్రంథముద్రణమును పురికొల్పినవి. సహృదయులు దోసగులను పాటింపక గుణలేశములనే పాటించి చిరంజీవి నాశీర్వదింపవలెనని వేడుచున్నాను.

ఇతడు తన విజ్ఞానము నభివృద్ధిజేసికొని ఉద్బోధకముగా గ్రంథరచన సాగించుగాక యని యాశీర్వదించుచున్నాను.

నిజాముకాలేజి,
హైదరాబాదు
15-3-45.

కురుగంటి సీతారామయ్య.



శ్రీ వెల్దండ ప్రభాకరరావు.

# పరిచయము

మా సాధన సమితి యీనాటికి ఆంధ్ర సాహితీ సంస్థలలో సముచితమైన స్థాన మలంకరించి నది; సహృదయుల మన్ననలందినది; ఉదారుల దృష్టి నాకర్షించి యొడుదుడుకులులేక సాగుచు న్నది. సహృదయులైన సాహితీపరులయొక్క, సాహితీపోషకులయొక్క ఆశీస్సులే మే మాకాం క్షించునది.

ఇంతవరకు గేయ, పద్య, కథా, నాటికలలో మా సభ్యుల సాధనా ఫలితముల ప్రచురించితిమి. ఆంధ్ర సాహిత్యమును మథించి యందలి వెలుగు జిలుగుల వెలువరచు బాధ్యత సాహితీలోకము మీద నున్నది. ఆ దృష్టితో వ్రాయబడిన దే యీ గ్రంథము.

సాహితీ పిపాసియు, నుత్సాహవంతుడైన మా ప్రభాకరరావు నీ విధముగ పరిచయము చేయుట ముదావహము. 'ఆముక్తమాల్యద' 'అయఃపిండము' వంటిదని పండితులకు చెప్పనక్కర లేదు. అంతటిదాని 'పర్యాలోకనము' జేయ సాహ

సించినాడు మా సాధకుడు. ఇంతకుపూర్వ మీ విషయము 'మీజాన్' పత్రికాముఖమున వెలువడి నదే. ఇందు ప్రతిపాదితములైన సిద్ధాంతములకు సమితి యెంతమాత్ర ముత్తరవాదికాదని మనవి.

ఆంధ్రసాహితీ విద్యార్థులకి 'ఆముక్తమాల్యద' యొక్క సమగ్రస్వరూప సాక్షాత్కారము, ప్రతి గ్రంథపఠనమం దాభిముఖ్యత కల్గినచో నీ 'పర్యాలోకనము' యొక్క ప్రయోజన మీడేరినట్లుగా భావింతుము. సహృదయలోక మీ విధిగా గైకొందు రని విశ్వసింతుము.

బ్రహ్మశ్రీ కురుగంటివారి 'ఆశీస్సు'లకు సమితిపక్షమున వారికి కృతజ్ఞత తెలుపుచున్నాము.

మా రాబోవు 'సాహితీ విపణి' నొనుల సమాదరమును చూరగొనునని యాశింతుము.

ఇట్లు,
కార్యదర్శులు.

శ్రీరంగం బొక పుణ్యధాత్రి యనుచున్
శ్రీవిష్ణుచిత్తాత్మజన్
సంరంభంబున పెండ్లియాడి పిదపన్
సద్భక్తునిన్ మోదమున్
పారావారమునందు ముంచి మహిమా
ప్రాగల్భ్యముం జూపు నే
నీరేజాక్షుని గొల్తు నా మధురపున్
నిత్యంబు తథ్యంబుగా.

# 1

# తొలి మాట

ఆంధ్ర వాఙ్మయ మపారపారావారము. తీరంబుఁజేరుట దుర్లభము. ఆ పారావారమును ద్రచ్చిన నందునుండి సానెలుతీరిన జాతిరత్నములే వెలువడునుగాని దేతన్మథన కార్యభారంబునకు గడంగినపుడు రత్నములొచ్చినను, హాలాహల మొచ్చినను గ్రహించుటకు సంసిద్ధులమై యుండవలెను. ఆంధ్ర సరస్వతిని సృష్టించినది వాగనుశాసనుడు, కవిశిఖామణియగు నన్నయ భట్టారకుడు. సోముడుత్తర హరివంశము రచించి శబ్దార్థవైచిత్రీపటిమలకు 'సాహిత్య రసపోషణ సంవిధాన చక్రవర్తి' యను బిరుద మందినాడు. ఈతని కవితాప్రతిభ యెక్కువని చెన్నపురి దొరతనపు కళాశాల యాంధ్రోపన్యాసకుడగు కందుకూరి వీరేశలింగము పంతులుగారు, విమర్శ తరంగిణీ గ్రంథకర్తయగు నటకుదుటి వీరరాజు గారును, శబ్దరత్నాకర గ్రంథకర్తలును ప్రథమ నిఘంటుకారులునగు బహుజనపల్లి సీతారామా

చార్యులవారును తెలిపిరి. తరువాత భాషాభానములకు ప్రాధాన్యమిచ్చుచు నాంధ్రీకరణమందు స్వేచ్ఛామార్గ మవలంబించి యితరులకు మార్గదర్శకులై సంస్కృత దీర్ఘపదభూయిష్ఠముగ గ్రంథము వ్రాసి శ్రీనాథకవిసార్వభౌము డాంధ్రభారతి కపార సారస్వత సేవ చేసి యశఃకాముడైనాడు.

తరువాత విద్యానగర మేకచ్ఛత్రాధిపత్యముగా విజయనగర సామ్రాజ్యమేలిన (1509-1529) కృష్ణదేవరాయ కవిసార్వభౌముని కాలమున సాహిత్యరంగమందున ప్రబంధరచనయను నవీన రచన మొదలయినది. ఆ సరణిలో పెద్దన మనుచరిత్రము ప్రథమ ప్రసూనము.

ఈ ప్రబంధసరణిలో శ్రీరాయలు ఆముక్తమాల్యదయను ప్రౌఢప్రబంధరాజమును వ్రాసినారు. ఈ గ్రంథమును వ్రాయుటకు విద్యానగర సాహిత్యస్థితియే ప్రబల ప్రమాణము. అప్పుడు స్వభాషానురాగము పొటమరించినది. మాతృభాషానురాగము హెచ్చినది. రాజులు సారస్వతప్రియులై, విద్వాంసులై, కవులై మెలగినారు.

అప్పటి ప్రభువులు సరస సంస్కృతాంధ్ర శృంగార కావ్యరసైక లోలురు. అప్పుడే శ్రీరాయలు "దేశ భాషలందు తెనుగులెస్స" అని స్వర్ణాక్షరములతో లిఖించెను. ఆంధ్ర సారస్వత చరిత్రలో కృష్ణరాయల యుగమొక సువర్ణఘట్టము. ప్రజాసామాన్యము కూడ భాషాప్రియులై సారస్వతమే ఆహారముగ గైకొనుచుండిరి. ఈ రాజచంద్రుడు 18-1-1471 నాడు జన్మించినట్లు చరిత్రకారులు స్థిరపరచి యున్నారు. ఈతడు తన యాస్థానమలంకరించిన మహాకవి కంఠీరవములచే "ఆంధ్రభోజుడు, సాహితీ సమరాంగణ సార్వభౌమ" అను బిరుదద్వయముల గాంచినాడు. 1512 లో దక్షిణ దిగ్విజయయాత్ర ముగిసినది. 1513–15 పూర్వదిగ్విజయయాత్ర ముగిసినది. గజపతుల ప్రాబల్యము మంటగలిసినది. వేంగిమండలమును గెల్చి కటకమును గెల్చి సింహాచలములో స్తంభమునాటి వెనుదిరిగెను. ఇప్పుడే శ్రీకాకుళక్షేత్ర స్వామియగు శ్రీరంగనివాసునిగాంచి ఆముక్తమాల్యద సంకల్పించెను. మను చరిత్ర వ్రాసినతరువాతనే ఆముక్తమాల్యద వ్రాయబడెను. ఏలనన ఆముక్తమాల్యద యందు పట్టణ జీవన ములను బాగుగ చిత్రించినాడు. అదియునుగాక

తానే గ్రంథమందు మున్నే కళింగదేశ విజిగీషా మనీషం దండెత్తిపోయి విజయవాటిం (బెజవాడ) గొన్ని వాసరంబులుండి శ్రీకాకుళ నికేతనుండగు ఆంధ్ర మధుమథను సేవింపబోయి హరిసరోపవాసర ముచ్చటగావించిన పుణ్యరాత్రి చతుర్యామాంతమున అని నుడివియున్నాడు. కుందుకూరి ఈశ్వరదత్తు గారు ఆముక్తమాల్యద వ్రాసిన తేదీని స్థిరపరచిరని అచ్యుతరావుగారు తెల్పియున్నారు. క్రీ॥ శ॥ 1519 జనవరి 26 వ తేదీని రాత్రి సుమారు పదిఘడియ లకు కుంభసంక్రమణ కాలము, ఆ దినము మాఘ శు॥ ౧౧ కాబట్టి 27–1–1519 తేదీతో సరియైన మాఘ బహుళైకాదశినాడు శ్రీ రాయలు ఆముక్తమాల్యదా ప్రబంధరచనకు గడంగిరి. ఇంతటితో తత్కావ్యారచనాకాలము సంఘచరిత్ర తేలి నది. ఈ గ్రంథమునకొక గ్రహచారము బట్టినది. కృష్ణరాయలు గ్రంథము వ్రాసినను వ్రాయలేదని. దానిని ముందు వివరించుచున్నాను.

# 2

# కవి యెవడు?

ఏ సద్గ్రంథ రాజము నీ కవి వ్రాయలేదనియు, నెవరో వ్రాసి రాయల పేరు పెట్టి యుండిరని అందురు. ఇట్లే వాదప్రతివాదములు కలవు. జరుగుచున్నవి. రాయలు ఆశ్వాసాంత గద్యమున స్పష్టముగా కంఠోక్తిగా చెప్పెను. వీరి వాదమేమన రాజులేడ ? గ్రంథరచనయేడ ? రాజులందరు " బండాయాం బ్రూహి " గ నందురు. అందులో మహాకవిత్వ పటుత్వ మహత్వ సంపదతో రాయ లీ గ్రంథ మెట్లు వ్రాయగల్గెను అంతఃపురమందు విషయ సుఖలోలుడైన ప్రభువు దేశీయపదములు తెనుగు నుడికారము లోకోక్తు లెట్లు తెలిసికొన గలిగెను. అదియునుంగాక ఏదో పోతన్నను లాక్షణిక సమ్మతుడు కాడని తిట్టి అప్పన్న అనిపించుకున్న అప్పకవి ఏదో పిచ్చిచేత కృష్ణదేవరాయలు వ్రాయలేదు, అల్లసాని వాడు వ్రాసెనని అప్పకవీయంలో వ్రాసినంత మాత్రాన కృష్ణరాయుని గ్రంథము కాక మానునా ? డా॥ చిలుకూరి నారాయణరావుగారు రాయలు వ్రాసినదేయని తెలిపిరి.

దానిపై వోరుగంటివారు తీవ్రముగా విమర్శించిరి.

ఇక పోతేమన, ఈతడు కవి కాడనియే వీరి వాదము. రాజులుకూడ గ్రంథములు వ్రాసిరి. శ్రీహర్షుడు (చక్రవర్తి, భట్టహర్షుడు కాడు) నాగానంద, రత్నావళి, ప్రియదర్శిక యను మూడు సంస్కృత నాటకముల రచించెను. భోజరాజు చంపూరామాయణము వ్రాయలేదా? తంజనగరము రఘునాథరాయలు సాహిత్యరత్నాకరమును, శృంగార సావిత్రిని వ్రాయలేదా? నన్నెచోడుడు కుమారసంభవము వ్రాయలేదా?

కొందరు విమర్శకులు పెద్దన రచించినదందురు. ఒక్కకవియే వ్రాసినదానిలో, (అనగా రెండు గ్రంథములందు) శైలియందుగాని, రచనా సంవిధానమందు గాని, కల్పనాసామర్థ్యమందుగాని పోలికలుండును. కాని యవి యేమియును లేవు. శ్రీకృష్ణరాడ్భూమీశానుడు శ్రీరంగమును దర్శించియేకదా ఆముక్తమాల్యద సంకల్పించినది. నేటి వారివలె యాతడబద్ధమాడి యుండెననియేకదా వీరి నిర్వచనము. భగవంతుని యెదుట నెవ్వడును యసత్యమాడుటకు సాహసింపడు గదా! కంపు

కూరి వీరేశలింగము పంతులుగారును, గురజాడ శ్రీరామమూర్తిగారును, ఆముక్త మాల్యద రాయలు వ్రాసిన దేయని నొక్కి వక్కాణించి యున్నారు. అదియునుంగాక మద్గురువర్యులగు శ్రీ కురుగంటి శీతారామయ్యగారు తమ

A Hand Book of Telugu Literaure లో యిట్లని వ్రాక్రుచ్చినారు.

Krishna Deva Raya was himself a great Poet His Amukta Malyada a Vishnu chitiya is an unique work in its own sphere. His deep study of human nature and naturalness of description giveto his work on "Exalted place" in the history of Andhra literature. The customs prevailed in those times are vividly described in it. It is a work which stood the test of the times and ranks with the greatest of the Telugu kavyas"

## సన్నిధానము వారికి—ప్రతివచనము.

సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రిల గారు ఆముక్తమాల్యద పెద్దనకృతము కాదు, రాయలకృతము కాదు, వేఱొక ద్రావిడ వీరవైష్ణవుడు వ్రాసెనని యొక విమర్శనము వ్రాసిరి. (చూడుడు దివ్యవాణి విజయసంచిక 10-10-40)

దాసిలో వాడు

క॥ శ్రీ వేంకట గిరివల్లభ
సేవాపరతంత్ర హృదయ చిన్నమదేవీ
జీవితనాయక కవితా
ప్రావీణ్య ఫణీశ కృష్ణరాయ మహేశా.

అని పెద్దనామాత్యుడు స్తుతించిన స్తుతికి రాయ లెంతమాత్రము దగడట. కవులతిశయోక్తి గా వర్ణింతురుగాన యిది యతిశయోక్తిగా వర్ణించుటచేసెనట. ఇయ్యది నా కసమంజసమని తోచెడిని. ఏలనన రాయలు కవి కాడనుకొనదు! అతని యాస్థాన కవియగు పెద్దనామాత్యుడు మనుచరిత్ర రచించిన దల్లరికు తెల్లమే కదా! కవి కాదని యొకని కవితను పరికించి తగుబిరుద మొసగుట

గడుంగడు సాహసకార్యముగదా !! అదియునుం గాక కవిగాని వానికి పెద్దన మనుచరిత్ర మర్మము శాముగదా !!! పెద్దనకాంధ్రకవితాపితామహ బిరు దొసంగుట సర్వజన విదితమేగదా !!!! శ్రీ శాస్త్రి గారు రాయలు పెద్దనకా బిరుదే యివ్వలేదందు రేమొ? కవి కానివాడు యింకొకని కవిత్వము పరి కింప జాలడు, ఏలనన

కవిరేవ విజానాతి కవేః కావ్యపరిశ్రమః
నహి వంధ్యా విజానాతి గుర్వీం ప్రసవవేదనమ్.

అను నాభాషణము జగద్విదితమే గదా! దీనిలో అరవజాతీయము తెలుగుడుగా నున్నదట. దానంజేసి ద్రావిడ వీరనైష్ఠ్యపుటలకి యితర భాషలు వచ్చియుండ కూడదా! శ్రీ శాస్త్రిగారు ఖడ్గతిక్కనలో మైదానమును హిందీమాటగా వాడినారు. దానంజేసి ఖడ్గతిక్కనను వ్రాసినది పిరు కారనవచ్చును గదా! అదియును ఆముక్తమాల్యద యుత్తమకావ్యము కాదట. ఉత్తమ కావ్యలక్షణములందులో యేమియు లేవట. పాపము వారి కావ్యములు విమర్శనము లుత్తమశ్రేణిలో జేరు నేమొ? నాకి ఆముక్తమాల్యదపై యెంత యభి

కారమున్నదో నాకును వారికాముక్తమాల్యదపై నున్న యధికారముతో సమానాధికార మున్నది. ఆముక్తమాల్యద ఉత్తమకావ్యమే కాకపోయిన దానిపై నీయనకు తనకు విమర్శన వ్రాయుటకు తగిన కారణమేమిటో యాలోచింప వలసియున్నది. పాపము శాస్త్రిగారికి రాయలు స్వప్నమందగు పడి వారుల్లేఖించిన విషయము చెప్పరేమో! ఆనాడు శ్రీరాయలు వ్రాసిన గ్రంథమును నీనాడు కూడ చదువబడుచు యింకను యిప్పటివరకు 500 సం॥ దాటినను యుండుటే యీ తద్గ్రంథ ప్రాశస్త్య మును తెలుపుచున్నది.

ఇంతకు కృష్ణదేవరాయ లాముక్తమాల్యద వ్రాసిరా యను సందేహము క్రీడాభిరామము వల్లభామాత్యునిదా! శ్రీనాథునిదా యను వాగ్వాదమువలెనే బయలు దేరింది. ఇప్పుడల్లసాని వాడు మనుచరిత్ర వ్రాసినదనుటకు ప్రబల సాక్ష్యమే మున్నది. కేవలము నమ్మికయే కదా! అట్టియెడ ప్రతివాడు వ్రాసిన ప్రబంధము వ్రాయలేదని నొక్కి వక్కాణింప వచ్చును. ఇంకను శాస్త్రిగారు గ్రంథమంత నోజోగుణ భూయిష్ఠమనిరి. ఓజోగుణ

భూయిష్ఠమనగ సంస్కృతపద సమాస ఘటితమట. సంస్కృత సమాస ఘటితములేని ఘట్టము లనేకములు గలవు ఇది కేవల మసంబద్ధవాదన. అందు కుదాహరణ మీ పద్యమును తిలకింపుడు.

ఉ॥ నేను మహాకాళి మధుర నిష్ఠురయంబున
జొచ్చి యందు పాం
డీకుట నాణముల్ గెలియు నించిన బ్రేలెడు
దుర్మదాంధులన్
పోడిమి మాన్చి మన్మహిమముల్ ప్రకటించి విహా
రింపు శుల్కముల్
వాడనురోసినా డిహము నైష్ఠువుగా నొన
రింపు సత్కృపన్.

దీనిలోని చండాల బ్రహ్మరాక్షస సంవాదము, యామునాచార్య చరిత్రము, ఆముక్తమాల్యద చరిత్రములు ఖండకావ్యములని వచించియుండిరి. మరొక విమర్శకుడు ఖండకావ్యము లందు రసముండదని వచించియున్నారు. పాపము శాంతించుగాక, శ్రీశాస్త్రులగారి ఖండకావ్యములు

నాకు వచించిన పలుకుల యన్వర్థాభిధానము
చేయుచున్నవేమొ! ఇవి ఖండకావ్యములు గావు.
పూర్వకవులు వాగ్దేవిస్తుతి పరిపాటము. వానికి
గ్రంథము వ్రాయవలెనన్న యెక్కుడు కాల మవ
సరము లేదు. మొదటి ఘట్టము మాతృభక్తిని,
రెండవఘట్టము [illegible]సంబంధ భక్తిని, మూడవది
అనురాగ పూరితమగు భక్తిని తెల్పుటకు కవి
యీ కథలఁ గుచ్చి ప్రకృతాంశకు సంబంధము నొప్ప
పోషక ప్రబంధరాజముగా సిద్ధము చేసెను.
వీరిపై నొకరు విమర్శన రాసిన కోపపడుదురు. వారు
తృణకంకణ విమర్శన వ్రాసినప్పుడు కవిభూషణ
ఆచార్య శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారి మనస్త
త్వము గ్రహించి యూహింపజాలలేకపోయి
రేమో! వీరిపై యీ విమర్శన వ్రాసినందుకు
నన్నొకసభలో 'బాగుగ వ్రాయుండి మా
బోటి వాండ్రపై మీరేనా వ్రాయండవారు మేము
మీబోటి వారికి ప్రోత్సాహమిస్తామని' పలికి
నారు. అందుకు నేను "మీరింత ప్రోత్సాహమిస్తు
న్నారు కాబట్టి మీపై బాగుగ వ్రాసెదనని"
ప్రత్యుత్తర మొసంగితిని. వారు చెప్పినట్లుగానే
యీ సారి వారిపై నొక్కపగా వ్రాసినాను. ఇది

వారిని నిందించుటగాని వారి పాండిత్యమును ధిక్క-రించుటగాదు. ఇది వారు వ్రాసిన విమర్శకు ప్రతి విమర్శ. వారలు పండితప్రకాండులు. వారి పాండిత మనన్య సామాన్యము, అసాధారణము, అపార పారావారము. విమర్శకులందఱికి నిశ్చితాభిప్రాయ ముండినదేమొ? ఏలనన వారికి మొదటి యభిప్రాయము మారి యీ విమర్శన వ్రాసిరని వ్యాసములో చెప్పిరి. రాయలు వ్రాసెననుట కింకొక ప్రబల ప్రమాణమేమనగా, శ్రీ రాయలకూతురు తన గ్రంథమగు మారీచీ పరిణయమందలి యీ పద్యమే

అకలుష మాధురీకలితమై యలసానికపీశుబోలె న
    ల్లికబిగి ముక్కుతిమ్మనకవి
        లీలను ముద్దుగుబల్కు పాండురం
గకవిగతిన్ బదప్రముఖమున్ గల్గు కవిత్వముతోడ విష్ణుచి
    త్తకథ రచించు మజ్జనకు
        దోరభటిన్ నుతించి మ్రొక్కెదన్.

[ చూడు గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారి "భట్టుమూర్తి రామరాజ భూషణుడా" యను పుస్తకము ౫౩ పేజీ ]

# 3

# శ్రీ కృష్ణదేవరాయలు ఆంధ్రుడు.

సన్నిధానమువారి వ్యాసమువల్ల రాయలు కర్ణాటకుడని తెలియుచున్నది. మూలములో చోళరాజని వున్నదట. కాని దీనిలో పాండ్యరాజని వున్నదట. దానికేమి, కవి రసానుగుణముగా నిచ్చవచ్చినట్లు మార్పుజేయవచ్చు; వారు ఖడ్గతిక్కనలో జేసినట్లు. ఇది యిట్లుండ వారి ఆచార్యులవారును, గుంటూరు క్రైస్తవకళాశాలాంధ్రోపన్యాసకులునగు శ్రీ వేదాల తిరువేంగళాచార్యులవారు హైదరాబాదాంధ్రసాహిత్య పరిషత్తు వార్షికోత్సవమునకు విజయముజేసి ప్రసంగవశమున ఆముక్తమాల్యదనుగూర్చి యిట్లనిరి:

"ఆముక్తమాల్యద వ్రాసినది కృష్ణదేవరాయ కవిసార్వభౌముడే. ఇది నిర్వివాదాంశము. అది యినుపపెట్టెలో దాచపెట్టబడిన ధనము. దానిలోనున్న యలంకారములు, దానిలోని భావగాంభీర్య మెచ్చుటను లేను. ఆంధ్రవాఙ్మయమందంత

ప్రౌఢప్రబంధము లేదని నొక్కి వక్కాణించు చున్నాను. దాని యర్థము విప్పిచెప్పువారు వేదము వేంకటరాయశాస్త్రిగారు తప్ప వేరొకరు లేరు. దాని ప్రౌఢిమ యిదమిత్థమని చెప్పగలవికాదు. దాని యర్థము విప్పిచెప్పువారలు ఎన్నడువత్తురో మనమీ కావ్యరసంబు గ్రోలుదుమో లేమో తెలియజాలమని తను విచారపూర్వకముగ నుపన్యాసము ముగించిరి. ”

ఏది యెట్లున్నను ఆముక్తమాల్యద వ్రాసినది రాయలేనని ఘంటాపథంబుగా చెప్పగలము. పెద్దనగారు యిటువంటి గ్రంథము వ్రాయుటకు జన్మాంతరము తపస్సుచేయవలెను. ఏలన పెద్దన ప్రవరాఖ్యునిగూర్చిన పద్యము రాయలు విష్ణుచిత్తునిగూర్చి చెప్పిన పద్యమును పోల్చిన దేటపడును. అదియునుంగాక వంశావతారవర్ణన పద్యములు కొన్ని మనువు ఆముక్తములలో నుండుటచే పెద్దన వ్రాసినదని చెప్పరాదు. తన ముద్దుకవి గనుక రాయలు యాతని వంశావతారవర్ణనా పద్యములు వ్రాసుకొని యుండవచ్చును.

ఇప్పుడు శ్రీ రాయ లాంధ్రుడా కర్ణాటుడా యని వాగ్వాదములు జరుగుచున్నవి. అతడాంధ్రుండు గీర్వాణాంధ్రి నికషోపలమనఁగు ఆముక్తమాల్యద వ్రాయుటే ఆంధ్రుడని తెల్పుచున్నది. అతడు కర్ణాటుడైన "దేశభాషలందు తెనుగు లెస్స" యని స్వర్ణాక్షరములతో లిఖించను. అతడు కర్ణాటభాషయందు వ్రాసిన గ్రంథము లేవియును లేవు. గీర్వాణమున నాతడు సత్యావధూప్రీణనము, మదాలసచరిత్ర, సకలకసాధార సంగ్రహము, జ్ఞానచింతామణి, రసమంజరి, జాంబవతీ పరిణయములను వ్రాసెను. కాని యిప్పుడు జాంబవతీ పరిణయము, సకలకథాసార సంగ్రహములు మాత్రమే లభించినవి. వాటి ప్రశంస ప్రథమముననే చేసియుంటిని. అతడు కర్ణాట కవీశ్వరుల నాదరించిన నాతనికొక బిరుదముండెడిది. కాని యాంధ్రకవి కంఠీరముల నాదరించుటచే నాతని కాంధ్రభోజ బిరుద మొచ్చినది. ఆంధ్రభోజుడనగా కేవలము కవుల బోషించినందుకు కాదు. కాని, భోజుడు తన పాండిత్యము తెల్పుచు చంపూరామాయణమును వ్రాసెనుకదా! అనగా నీత డాంధ్రమున భోజునికి సంస్కృతమందెంత

సాహితీపటిమ యుండెడిదో తద్వతే రాయలాంధ్రమున నంత సాహితీపటిమ కేమియు దీసిపోని వాడని గూహ్యార్థము. దేశము కర్ణాటమై యుండవచ్చును కాని, యాతడు కర్ణాటుడు కాడు. విజయనగర సామ్రాజ్యము కర్నాటసామ్రాజ్యము కాదు. శ్రీనాథుడు "నా కవిత్వంబు నిజము కర్ణాటభాష" యనెను. దానిని జేసి అక్కిరాజు ఉమాకాంతవిద్యాశేఖరులు శ్రీనాథుని కర్నాటుడనెను. అతడు సంస్కృతము తెనుగు సమానముగా సమ్మిళితమైన భాషను కర్నాటభాష యనెను. కాని యాతను కర్ణాటుడు కాడనియేనా వచించినది. ఈతడు కర్ణాటదేశమును కాదు నేలినది. గోదావరీ నదీ తీరము నుండి శ్రీరంగముదనుక నున్న దక్షిణ దేశమనబరగు విజయనగర సామ్రాజ్యమును "నా విష్ణుః పృథివీపతిః" యను నా భాషణమును సార్థకముచేయుచు నేలెను. ఈతని కులమును గురించికూడా వాదప్రతివాదములు కలవు. మరియు నాతని దాసీపుత్రుడందురు. కాని నాకుజూడ దాసీపుత్రుడైనను పూర్వజన్మ సంస్కార పూజవలన విష్ణుభక్తిపరుడై దివమలంకరించెనని విష్ణుచిత్తీయము వ్రాయుటచే నెల్లరకు తెల్లముగున్నది.

4

# ఆముక్తమాల్యద కథాసారము.

## విష్ణుచిత్తునికథ.

వైజయంతముల మించు ప్రాసాదములతో, చైత్రరథమును మించు రమణీయోద్యాన వనములతో, పరివిదాంగనల చతుర పరిహాస విలాసోక్తులచే, లక్ష్మీనారాయణుని యపూర్వమగు కోవెలతో, విద్వాంసులైన స్త్రీలతో, వారనారీ జనంబుల విలాసములచే, రమణీయ మధుర సుగంధ పుష్పవాటులతో, పికశుకాళులచే తియ్యని మాకందములచే, కోవెలలో ప్రతిసాయంకాలము వాయించబడు పటపటాత్కారంబు భేరీనినాదములతో, అతిథి సత్కార పూజాసక్తులగు భాగవతోత్తములచే శ్రీవిల్లిపుత్తూరు వెలుగుచుండెను. ఆ విల్లిపుత్తూరిలో, ద్వయపద్మ పద్మవదనుండును, అద్వంద్వుండును, అన్వర్థాభిధానుండును, ఛందోబృందతదంత వాక్పతనా సంజాత పర్జన్య నిష్పంద దివ్యాతసుసంవిదాలయుడును, నిష్ఠాగరిష్ఠుండగు విష్ణుచిత్తుడను వైష్ణవోత్తముడు నివసించుచుండెను. అతడు

శ్రీరంగేశ్వర పాదారవింద కంకళితాంతరంగుండునై యుండెను. ఆ భాగవతోత్తముడు హిమాచల మలయాచలములకు పోవు బ్రాహ్మణులకు " అభ్యాగతః స్వయం విష్ణుః " అను ఆచార్య న్యాయమును చేసి, తలలంటుక స్నానమాచరించుటకై సున్ని, యుప్పపిండుల నిచ్చుచు, పెఱుగు, పాలు, ఘృతము నీరు మజ్జిగ వడియములతో, బుడమ వరుగులతో చెవులలో పొగరెక్కు చిమ్మరేగెడి అరవచారులతో పోరిలి శంగాయలతో, యవ్వారిగాగ, సంతుష్ట మృష్టాన్నుల జేయుచు వారల యమందానంద సాగర పంకనిర్మగ్నుల జేయుచు నాగేంద్రశయాను దివ్యప్రబంధ సంధాన ధ్యానములతో పాపపరిహార మొనర్చుచుచు తనకు పెరియాళ్వారను నామము సార్థకము చేసికొను చుండెను.

ఇట్లుండ వప్రస్థలీ చుంబితాంబరమైన ప్రాకారములతోడను, దివ్యాంగనల ధిక్కరించు లలితాంగీమణీ రత్నములతోడను, నర్మమర్మగర్భ మాటలాడు పుష్పలావికలతోడను, కుబేరుని ధిక్కరించు వైశ్యశిఖామణులతోడను, మేఘరంజి నాలాపన సేయగల సంగీత విద్వాంసులతోడను, సాంద్ర

నాథుఁడయగు వత్సరాజ మధుర యలరారుచుండెను.
ఆ ధరిత్రినేలు క్ష్మాపాలచంద్రుఁడు మత్స్యధ్వజుఁడు
“ రాజానాం బహువల్లభా ” యను వాక్యమును
ప్రతిపదసార్థకముసేయుచు కేవలము విషయసుఖా
స్వాదలోలత స్వాంతుఁడై భటఃకర కరవిలసిత అసి
ప్రోత్స్వల వనవాటిలో దిమ్మరుదేటియగు లక్ష్మిని
కైవసము గావించుకొనుచు కాలము గడుపుచుం
డెను. ఇట్లుండ నొకనాఁడు దేశాటనముజేసిన
బ్రాహ్మణుండొకఁడు “ దేశాటనమ్ పండితమిత్ర
తా ” యను శాస్త్రప్రమాణమువలన రాజు
భోగినికడ కేఁగుచుండ

......నేఁట చతుర్వ్యాయి నివృష్టి దినాళికి......

అను పద్యము చదివెను. దీనివిని యా నృపాల
శేఖరుఁడు మనంబున భయమొంది భోగినికడ కేగుట
మాని గృహంబుకేఁగె. మరునాఁడు తన కొలువు
కూటమందుగల నిఖిలమత విద్వాంసులను పిలిచి
“ మీ మీ శాస్త్రంబులలో నెవ్వఁడు మోక్షం
బొసఁగునో ” నిశ్చయించిన వానికి వరహాల్క
మిత్తునని వరాలసంచిని వ్రేలాడఁగట్టెను. సభలో
కొందఱుయింద్రుఁడని, కొందఱు చంద్రుఁడని, కొందరు

అగ్నియని పిలుచుడ శ్రీమన్నారాయణుండు కష్టచిత్తునకు సాక్షాత్కరించి భక్తశిరోమణీ! పాండ్యరాజు మోహాంధుండై యున్నాఁడు. ఆ రాజ ముందు నీవరిగి శ్రీసర్వేశ్వరుఁ డొక్కఁడే సత్యమని తెల్పుమని కోరిన నాతఁడుత్కయ్యాంగు భక్తిదోల కాఁగ భక్తవత్సలా! నాకు శాస్త్రపరిచయమా నాస్తి. జ్ఞానలవ దుర్విదగ్ధుఁడను. మీకు సన్నాధము నీరు తెచ్చుటయో, మీ దేవాలయ మూడ్చుటయో తప్ప యితర కైంకర్యంబులు సేయ నోపనట్టి నే నెవ్విధమున వాదము గెల్తును. యింకె వ్వానినైన యీ కార్యమునకు నియోగింపుఁడు. బ్రహ్మపాలశ్రేష్ఠుని ముగ్ధుని సుందరయము గద్దిన నయశంబుల్కురుగావా యని. నీవు వేగుము, జయమ్మగును. శ్రీమన్నారాయణుఁడే సత్యమని చెప్పుమని తెల్పి పురికొల్పి భక్తశిఖామణి మహాత్ముల నాదరించుట సద్ధర్మముగదా యనిన నాతఁడా దేవుని యాదేశానుసారము మత్స్యద్విజుని యాస్థానమున కరిగెను.

యత్నాస్థాన మండపమునకు వచ్చి తత్పాండ్య మత్స్యద్విజుని యతిథి సత్కారమునకు పాత్రుఁడై

రాజడంబు నరస్వర్ణ రత్నపీఠస్థుడై “ సర్వం విష్ణు
మయమ్ జగత్ ” యను శ్రుతివాక్యము నాధార
ముగ జేకొని యద్వైతమత నిరసనగావించి శ్రీమ
న్నారాయణుడే సత్యము సర్వము మిథ్యయని
“ ఏష సర్వభూతాంతరాత్మాఽపహతపాప్మా దేవ
దివ్యో దేవఏకోనారాయణో హరిః ” యను నుపనిష
ద్వాక్యంబు ప్రమాణము జూపి ద్వైతమత స్థాపన
చేసి విష్ణుభక్తి నిచాటు గాథ వేదాంతములగల బాల
కింపుడను యెత్తి వచించ మొదలిడెను. ।

# ఖాండిక్య కేశిధ్వజ వాదము.

పూర్వము నిమివంశాలంకారుడగు ధర్మ
జుడను ప్రభుండేసికి కృతధ్వజుడను, మితధ్వజుడను
సిద్ధులు తనూభవు లుండిరి. వారిలో మొదటి
వానికి బ్రహ్మజ్ఞానియగు కేశిధ్వజుడును రెండవ
ఖాండిక్యుడను కర్మకాండుడును కల్గిరి. వీరిద్దరును
రాజ్యమునకై పెక్కుదినములు జనభయంకరమ
లైన సమరము మొనర్చిరి. తుదకు ఖాండిక్యుడు కేశి

ధ్వజునకోడి పారిపోయి గుడిసెలో నివసించు
చుండెను. కేశిధ్వజుడు తుదకు రెండు రాజ్యములు
తనకే చేరగా సంసార సాగర తాపత్రయ ఘోషల
నుండి విముక్తుడగు నిమిత్తంబున నొక జన్నంబు
సేయంగ సమకట్టియుండగా యాజ్ఞధేనువు యజ్ఞ
శాలనుండి యడవిలో నగ్రమేయుచు పులితోకను
దాటి దానిగని వెలుగంది యఱచుచు దాకెను
అంత నా కంఠీరవము భయంకరారావమొంద సల్పి
యచ్చట పసువులకాపరి (తెల్ల) నేలకొఱగెను. అంత
నా శార్దూలము మొదవును లాగుకొని గుహాలోని
కీడ్చుకపోయె. ఇట్లుండ నా పాలను కాపులు కోలా
హలము సలుప నెలుగంది ఆ పులి నా గవిని వదలి
పారిపోయె. యజ్ఞగవి వ్యాఘ్రభక్షణమైనందులకు
కేశిధ్వజుడు ప్రాయశ్చిత్తంబడుగ ఋత్విక్కులు
తమకు తెలియదనిరి. శునకముని ఖాండిక్యుని
యడుగుమనెను. అంత నా కేశిధ్వజుడో మునీంద్రా
నాతడు నన్ను చంపెనా నాకు కీర్తి ఫలము
దక్కును. సాధుత్వముచే ప్రాయశ్చిత్తము తెల్పెనా
నా క్రతువు సంపూర్ణముగ నెఱవేఱును. ఎటులయి
నను మంచిదే అతనివద్ద కేగెదను. అతని ప్రశాంత
వేషమునుగంది ఖాండిక్యుడో దుష్టుడా ధనధాన్యా

దుల హరించి మరల నన్నుజంప ప్రశాంత వేషము ధరించి వచ్చితివా యనెను. అందులకు కేశిధ్వజుడు తన వచ్చిన నిమిత్తంబు తెల్ప నాతని ప్రజలంతయు "సూధవైరి ద్రుమోత్ఖాము కృత్త్వైవ కుననమ్ సుఖమ్" కావున యాతని జంపుమని వేనోళ్ళ పలికిరి. కేశిధ్వజు "డన్యనా శరణం నాస్తి త్వమేవ శరణం మమా" యనెను. అంతట ఖాండిక్యుడు "బద్ధాంజలి పుటదీనః గుర్ధుండై శరణుజొరగ గూల్చుట కడుగీ దుద్ధత పరలోకార్జున బుద్ధి" కను కణ్వామహాముని వాక్యమునుజేసి తత్కేశిధ్వజాగమనంబుకుగల నిమిత్తంబు చిత్తంబునందరసి తగు ప్రాయశ్చిత్తము తెలుప నాతడును క్రతువొనర్చి కృతకృత్యుడయ్యె. ఇట్లొనరించి ఖాండిక్యునియొద్దకేగి ఆచార్యవర్యా మీకు గురుదక్షిణ యిచ్చుకొరకై యరుదెంచితి వలసిన దడుగుమనిన తత్ఖాండిక్యుడు నిఖిల జలధి వేలావలయితముగు రాజ్యము నాకు వలదు. కాని సంసార పారావారతీరంబు జేరు మార్గం బుపదేశింపుమనిన శ్రీమన్నారాయణుని ప్రార్థింపుమని చెప్పె. తదనంతరంబ నా ఖాండిక్యుడు విష్ణునుపాసింప తపోవనంబు కరిగెనని పాండ్యరాజుకు చెప్పి విష్ణుచిత్తుడు శ్రీమన్నారాయణుడే

నుపాస్యుడవని బోధించినంత నాతడెందముల కియ్య కొనిన మరుక్షణమే వరాలసంచి నేలగూలెను. ప్రతి వాదులందఱు విస్మయావిష్ట చిత్తులైరి. రాజు విష్ణు చిత్తుని సామర్థ్యమునకు భగవన్మహిమంబు కచ్చె రువొంది యాతని భద్రగజారూఢుని జేసి యుత్స వము జేసెను.

దేవతలు పుష్పవర్షముల గురిపించిరి. విష్ణు చిత్తుని జయమునకు దేవతలు భళిభళి యనిరి. యక్షులు వైష్ణవమత స్థాపన యయ్యెననిరి. పాండ్యుడు విష్ణుచిత్తుని భద్రగజారూఢుని జేసి శ్రీ విల్లిబుత్తూరులో దిగవిడిచి రమ్మనుటయు వారు తదాజ్ఞాపాలన గావింప విష్ణుచిత్తుడు స్వనగరంబు జేరుమార్గమధ్యంబున విష్ణుచిత్తునకు లక్ష్మీశ్వరుండు సాక్షాత్కరించిన ప్రత్యక్షంబైన పరమేశ్వరుని కతడు య్యాంబగు భక్తితో స్తుతింప, హర్షతరంగితస్వాం తాంతఃకరణుడై భక్తప్రవరా! నీవు గెల్చిన వరాల సంచి నిటు తెమ్మని దీసికొని తిరోహితుడయ్యెను. విష్ణుచిత్తుడును స్వనగరంబున కరిగి తొంటికంటె యెక్కువ భక్తిపరుడై యుండె. ఇట్లుండ నొక్క నాడు మధ్యాహ్నసమయ మాలికా సమారోపణా

సంశేరమున మందిరమునకు బోవుచుండ మందస్మిత సుందర వదనారవిందుడై వీక్షించి యయ్యరవింద నందనుండు శతపత్ర నిలయు కిట్లనియె. ఈ విష్ణు చిత్తుఁడు యామునాచార్య లోకకేసుమీ యనఁగ రమా కాంత మనోహరా! యా యామునాచార్యు డెవఁడో యెఱింగింప వలయునసుటయు శ్రీహరి కరుణాయత్త చిత్తుఁడై యిట్లు సెప్పఁదొడఁగె.

# యామునాచార్య చరిత్రము.

మద్భక్తుఁడగు యామునాచార్యుఁ డొకఁడుండెను. ఆతఁడు బాల్యమందె అష్టాదశ విద్యలందసమాన పాండిత్యంబు గడించె. ఇట్లుండ పాండ్య రాజొకఁడు యీ మత్స్యధ్వజునకు పూర్వుఁడు గలఁడు. యింతే, యాతని దురంతం బింతింతని నుతింప శక్యముగాదు. ఆతఁడు శివభక్తిపరుఁడు. మద్భక్తుల నాదరింపఁడు, శివభక్తులకే యగ్రహారము లిచ్చును. ఇంక, నాతని యర్ధాంగలక్ష్మి మద్భక్తురాలు. ఎప్పుడు నప్పడతి మత్కథల

నక్రాంతతో వినుచు కాలము పుచ్చుచుండెను. ఇట్లుండ నేను యామునాచార్యుని యీ సతీమణి ద్వారా సభామంటపంబు ప్రాప్తించి వైష్ణవమత స్థాపన చేయుమని చెప్పి పంపితిని. మదాజ్ఞానువర్తియై యామెను చేరబోయి శివభక్తుల గెల్తునని శపథము చేసెను. అంత నక్రాంత మదింతింత జంకుచు నాథునొద్దకేగి కలతెఱంగెఱింగించిన వెఱగంది నద్ధగణీరమును డెట్టకేలకు సమ్మతించెను. యామునాచార్యుడు సభకరుగు సమయమున రాణి వృక్ష మొకటి యె సాక్ష్యముగా నుండెను. యామునుడు "శూన్యహస్తేన నోపేయా ద్రాజానం దైవతం గురుమ్" అను స్మృతి వాక్యంబు ప్రమాణముగ జేసి పాండ్యరాజు సభాస్థలి ప్రాప్తించి యజ్ఞోపవీత మర్పించి కూర్చుండెను. అప్పుడు పాండ్యరాజు సతీమణితో నిట్లనెను. ఉవిదా! నీ మతస్థుడోడెనేని శివలింగములు కట్టుకోవలె. మా మతస్థుడోడిన మురఘస్మర భక్తాంకితుడనై యర్ధ రాజ్య మొసగగలనని ప్రతిజ్ఞ చేసికొనిరి. యామునునిగాంచి చిన్నవాడవు నీకు వాదనైపుణి తెలుసునా యని యడిగెను. అంత నాత డోనృపాలాశ్రేష్ఠ యాదేశానుసార మరుదెందితి యొకవేళ

గిష్ణువే యపజయము గల్పించినయెడల నే నే మి చేయుఁలేను. నేనేమి నీవద్ద ధనముకై వాదమిచ్చు బున రాలేదు. నే నోడిన అమ్మ దెచ్చిన విద్వాంసు డనవద్దు. అని పలుమాఱులు విన్నవించి వాదసభ నలో యన్యమత ఖండనగావించి స్వమత స్థాపనజేసి యా రాజసాంద్రుని వైష్ణవునిగజేసి యర్ధరాజ్యము పొంది రాజు చెల్లెలిని వివాహమాడి కేవలము విషయ సుఖాస్వాద లోలుఁసాంతుడై యుండెను. అతడు దిగ్విజయము చేసియుండెను. నేను కలలో కనబడిన క్షణమే మేల్కాంచి తపోవనంబున కరిగి శ్రీరంగేశ్వరుని గొల్చెను.

## ఆముక్తమాల్యద చరిత్రము.

ఒకనాడు విష్ణుచిత్తుడు విశాలమైన వృక్ష వాటికలో నొక తెల్లతామర కొలనుచెంత తులసి తోటచెంత చెట్లనీడల ప్రతిబింబముచేత పచ్చరా ళ్ళవేదిక యొప్పారు పాలగచ్చు తిన్నియపైన నొక చిన్నినాడు నిసుగును సద్యోవకళిత పద్మరాగాంకు

రములగు వర్ణములగు వరకాళ్ళును చేతులును మోవి యునుంగల దానిని గాంచెను. ఆ శిశువును గాంచి యాశ్చర్యమొంది చెంతకేగి యా కోమలి కోమ లత(ఫ) మేనివన్నెను, శుభలక్షణ సముదాయము కొంతసేపు తెప్పవాల్పక సప్పాపుబోణిని పరికించి నంతసమంది అహాహా! ఏమిది నా పూర్వపుణ్యా దినము నేను బిడ్డలులేని వాడనని నా మీాద కరు ణించి నారాయణుడు కూతుగ నిచ్చెనని తలంచి ముదమేపారగ తన తొయ్యలికివ్వ నయ్యలవేణి నెయ్యంపుకూతుగ బెంచుచుండె. ఇట్లు దినదిన ప్రవర్ధమానయగు నబ్బాలికారత్నంబు యవ్వన వతియై భగవంతునియందు కందర్పబాణుని నిశిత శరపరంపరలకు లక్ష్యమగుచు శ్రీపతినిగూర్చిన పాటలను చర్యలను లక్ష్మీకల్యాణముల గాంచుచు నంశసించుచు తా నా విష్ణువును పరిణయమాడి యాతనితో కుసుమాస్త్రకేలిని దేలుటెన్నడోయని చాతకంబు మేఘాగమంబు కరణి వేచియుండె. అదియునుగాక దుర్భర మనోజ విపాక వేదనానల దందహ్యమానయగుచు కాలము గడుపుచుండెను. జనకుడు కట్టినమాలికల తాను ధరించి తన ప్రతి బింబము చూచుచు యానందించు చుండె. విష్ణుచి

త్తుండు మాలికల ధరించుచున్నదని యెఱుగక యే స్వామి కర్పించె. ఒక్క నా డామె యిట్లు విరహ వేదనానలమందు దంద హ్యమానయగు తెఱంగంత యెఱింగి వెఱగంది స్వామికి గల తెఱంగెఱింగించిన యయ్యరవింద నందనుండు సుందరవదనారవిందుడై యిట్లని యానతిచ్చె.

# చండాల బ్రహ్మరాక్షస సంవాదము

నా భక్తుడు మాలదాసరి యుండెను. వాడు పూర్వము వామనావతారమున సేవించి యున్న పుణ్యాభివాసంబుకుఁబోయి మూడామడల దూరమందున్న నొక గ్రామము కరుగుచుండి నివసించుచుండి ప్రతిదినము బ్రాహ్మణముహూర్తంబున యిచ్చటికివచ్చి నా స్తోత్రములు (కురుగడి) కై శికిరాగమున పాడుచుండెడి వాడు. మఱ్రిపతి రోజుకు తనకు నిర్దేశింపబడిన జాతిధర్మంబు నాచరించుచుండెను. ఒకనాఁ డా దాసరి యర్ధరాత్రి మున చెంత నొకయింట పిల్లిచోరగా దానికి గృత

పాకము కూయుగా మాతలకు వేగుకూతయని తల
చినవాడై లేచి వెంటనే నన్ను బొడుటకు వచ్చుచు
దారిలో కొన్ని కంటక భరితములైన మార్గముల
దాటి పోవుచుండెను. ఆ విష్ణుభక్తుడట్లు పోవుచుం
డగా నాతనికొక పెద్దమఱ్ఱి గాన్పించె. దానికి
రెండేశి క్రోశముల నిడివిగల యూడలు దిగియుం
డెను. వాని పై భాగములనిండి కొమ్మలు మొలిచి
నవి. ఆ కొమ్మలోనుండి కొమ్మలు మొలిచి యుండె
నవి. గాలివల్ల ఆ వృక్షపాకులలోని గీరలు నా దగ్గ
రకు రాకుడు, నాలో బ్రహ్మరాక్షసు డున్నాడు
యని నివారించు చున్నదో యున నొప్పుచుండెను.
ఆ దాసరి ఆ చెట్టునసమీపింప ఒక బ్రహ్మరాక్ష
సుడు కాన్పించెను. ఆ బ్రహ్మరాక్షసుడు మాల
దాసరిని పోకుము. నిలుపుము నిన్ను చిత్రవధ చేతు
ననెను. ఆతనిజంప నుంకించుచున్న బ్రహ్మరాక్ష
సునిగని ఓయీ! నిన్ననిమిషులైన గెల్వజాలరు
నీవు నన్ను చంపుట మంచిదే. చంపిన యీ చం
డాలజన్మ తొలగును వైకుంఠప్రాప్తమగును. నే
నొక అనిమిషుని యగుదును. అందులకా బ్రహ్మ
రాక్షసు డో మాతంగీ! అమరులు చెడ్డవారట,
పలన "ప్రథమాం పిబతేవహ్ని యను" శాస్త్రం

వాక్కు నొసంగవా! ఓ యీ బ్రహ్మాద్రిరాజసుతా
కీత్య నా దేహమునందలి పాపసమూహము నేను ప్ర
దినము నాచరించు సత్కర్మములను గాలిచి. నాకు
పేరు సత్కీర్తి సామ్రాజ్యము, నాకు కీర్తి మోక్ష
గాడను తెప్పించిన దానిని మదిరాజీవముల మూలకారణ
మగుచున్నది.

ఉ॥ ఎన్ని విధాలఁ జేసిన యఘమ్ములు నిన్ను భజి
సించు నిశ్చయం
బెల్లగ తానురాగమున నా మనసంగిరి యందిడి
యాట్ల నిచ్చితిన్
నిన్నల నోర్చి కొల్చి గడియించిన పాతకి
నేను నేను నే
నెమ్మది నీ పదాబ్జము నేనియు నిన్ని
బంధ మూర్ఖితిన్.

అంత నా దాశరథి విస్పష్ట భక్తి సంకీర్తన
గావించి పరిపరి నా రాజ్యమున స్థిరముగ తాను
సంతసించి మాతలకు కీర్తి యొ.

ఓ మహాత్మా నీకేవ రెవ్వరు? నీవు ఘనఘ
మయిన హరిస్తోత్ర గానతరంగభంగికలవలన సంసార

సాగరంబు దాటుచున్నపుడు "క్షేమోస్తు" యని యాశీర్వదించి గౌరవించుకొంటిను. అంత నాయకుడాన ఓ మహాత్మా! నా దేహమున్నంతవఱకు నీ సేవ చేయుటకై యాదృచ్ఛికముగ రహస్య సంపూర్ణాంత రంగుడై నేను సదిమానసము గని ప్రకటించినా నిజంటి భావనతో నా కిచ్చిన వాక్యము యుండు. నేను యిట్లు సంకల్పించి నెక్కొన సాధింపవలెను లేదు. ఆపై వదిలి విప్పి చెప్పమొదలిడెను.

# బ్రహ్మరాక్షసుని పూర్వవృత్తాంతము

పూర్వ జన్మమున చోళదేశమునందొక యూరిలో యుంటిని. నాకైన నైపుణ్యముచే తార్కికుల గెల్చుచుంటిని. శాస్త్రీయ సభలలో పరపక్షము ఖండించుచు స్వార్థకర్తల ప్రయోక్తలు ఖండించినకారణ పుస్తకములు విప్పగానే పరిహాసము చేయుచుంటిని. విద్యార్థులు గ్రంథపఠనము శాస్త్రవిధానమున నవమానపరచుచుంటిని. ఇన్నడ వడిం ప్రతిభిన్నగండంబగు వేదండంబువోలె యల్ప

విశాలమైనట్టి మహావనమేగాని నివాసములుగల దేశ
యున్నట్లులేదు. నదీప్రవాహము లొడ్డునగల పెద్ద
చెట్లు తోటలును పర్వతములును సరోవరములును జలం
పతనములును అబ్బురపరచు చిత్రవిచిత్రభూములు కలుగు
చుండెను. తీక్ష్ణములగు కాలువలు యుద్ధభూములు దాటి
భీకరమైన ఘోరారణ్యములు దట్టమైన నానా
గిరులు దాటి మార్గము సాగించి కొంతకాలమునకు
ఒక పట్టణమును జేరి యచట నిలిచి యచట ధన
మును గడించితిని. నా దగ్గరనున్న సొమ్ము
కొంత నాయొద్దనుంచి మిగిలిన ధనమును మూట
గట్టి దొంగల కగపడకుండ గలుగ నొక
దొంగ నా కాలియొక్క నా గుప్పిలో దాచి
యుంచి పిదప నగరమును విడిచిపోయితిని.
ఊరు పోగా పోయి సింహళద్వీపమునకు పోవుచుంటిని.
దొంగలువచ్చి మీకు మీ ప్రాణములు కావలెనని
మీ సొమ్మంతయు నొసంగుడనిరి. వారట్లు దోచుకొను
చుండగ నేను పిక్కబలముజూపి పారిపోవుచుంటిని.
ఇంతలో నన్నెఱిగిన యొక దొంగవాడొకడు
నన్ను వెంటాడి వస్త్రమంతయు హరించి నన్ను
దెబ్బల నుంకించి చావమోదుచుండగా జాల
సారుల గుంపొకటి యరుదెంచెను. వాడు కొట్టిన

దెబ్బలకు మిక్కిలి గాయపడిరి. ఇట్టిలో గాం-
భీర్యములో నా యాత్మలో గురుదేవులు నాకు
కల్పించి తీసుకొనివచ్చి దానిలో నన్ను దైవ్య ఉపదేశపు
గూడ యాగానికి తానుగా నొసఁగిన సిరి దాగ్రహో-
ముగు. అందులో నే చరితము. ఇందులో నే నాకీ
యోగా వచ్చిన మాహాత్మ్యమున నే నాడు పోయి
శిష్య యాము శ్రీవైష్ణవోత్తములు దయార్ద్ర భగవం-
తులు విష్ణుచిత్తులవారి యాడుపడుచగు ఆముక్త-
మాల్యద, ఆమె శ్రీరంగేశ్వరుని వలచియున్నది.
ఆమెను శ్రీరంగనాథస్వామిని నా శ్రీరంగేశ్వరున
కిచ్చి ఘనుని పురోహితుడయ్యెను.

స్వామి యాజ్ఞానుసారము కూరేశుడు వెంట
బెట్టుకొని విష్ణుచిత్తుడు శ్రీరంగమునకు తిరిగి యక్కో-
వెలయుండు స్వామికి కైంకర్యములు సేయ సిద్ధా-
రించెను. అంత నొక్కనాడు భగవంతుడామెను
'కామార్థోపి సంశ్రితః' మరియు 'కామాతు-
రాణాం నలజ్జా నభయం' కావున యీ భగవం-
తుడు అముక్తమాల్యద రూపవిభవ చిత్తవిభ్ర-
మాది సౌశీల్యంబులకు మానసంబై యు చలింప
చక్కెరవింటివాని శరపరంపరల కాగలేక తనలో

నైక్యము చేసుకొనియెను. అప్పు డీ విషయమెఱిగి విష్ణుచిత్తుఁడు చీవాట్లుపెట్టెను. అప్పుడా భగవంతుడు సంతసమంది ఆముక్తమాల్యదను పరిణయ మాడుటకు సమ్మతించెను. అప్పుడు విష్ణుచిత్తుఁడు తనయతోఁగూడ శ్రీవిల్లిబుత్తూరు కరిగి తరలివచ్చిన బృందారక బృందంబులకుఁ దగు సన్మానంబుగావించి విశేష వైభవములతో తనయకు వివాహము గావించెను. భగవంతుఁడుకూడ "మాంగల్య తంతు నానేన" యని నామెకు మంగళసూత్రముగట్టి వివాహము చేసుకొని సుఖంబున నుండెను.

# 5

# మాతృకకు-దీనికి మార్పులు

ఆముక్తమాల్యద యితివృత్తము, ద్రవిడ వాఙ్మయమునుండి గ్రహింపబడినది. పలనన కళా పరిపూర్ణ వేదము వేంకటరాయశాస్త్రిగారు సంజీవని వ్యాఖ్యలో

ఉ॥ వ్రాసితిమున్ ప్రతాపుకథ పండితమాన్యుల
గుండెసేరుగా, వ్రాసితి వెంకటయ్యపవివాహము
సిద్ధ సుధా ప్రవాహమున్,
వేసరకాంధ్ర నైషధము విప్రనిభుల్ నెఱచూఱ
లిచ్చితిన్ జేసితినిప్పు తత్పరత సేవలు " చూడుకు
డుత్త దేనికిన్ "

అని వ్రాసెను. ఆముక్తమాల్యద చరిత్రము పెరియాళ్వారు చరిత్ర ద్రవిడ వాఙ్మయమునుండి గ్రహింపబడియెనని తేలుచున్నది. దీనిలోని పెరియాళ్వారు చరిత్రము చూడుకొడుత్త నాంచియారు వైభవమునుండి అరవ వాఙ్మయములోనుండి గ్రహింపబడె. దీనికి నంబూరి కేశవయ్యంగారు (పన్నిద్దరాళ్వారు చరిత్రను) ఆచార్య సూక్తిముక్తావళి యను పేర యాంధ్రీకరించెను. యామునాచార్యచరిత్రము, ఖాండిక్య కేశిధ్వజ వాదములు సంస్కృత విష్ణుపురాణమునుండి గ్రహించి యలతిమార్పులు గావించి రసానుగుణముగ వాక్యవత్కృతిచే వ్రాసెను. చండాల బ్రహ్మరాక్షస సంవాదము వరాహపురాణాంతర్గత మైనకథ. నంబూరి కేశవయ్యంగారు ఆచార్య సూక్తిముక్తావళిలో పెరియాళ్వారు చరిత్ర

9 పద్యములలో కలదు. ఆముక్తమాల్యద దానిలో 24 పద్యములు కలదు. ఇవియే దీనికి మాతృకలు. ఆముక్తమాల్యదను యీ క్రిందిఘట్టములలోనికి విభజింపవచ్చును.

1. విష్ణుచిత్తుని కథ.
2. ఖాండిక్య కేశిధ్వజ వాదము.
3. యామునాచార్య చరిత్రము.
4. చండాల బ్రహ్మరాక్షస సంవాదము.
5. ఆముక్తమాల్యద చరిత్రము.

వీటి నన్నింటినిగుఱించి, తన వాగ్విశేష రచనాచాతుర్యమే పారగ, రసానుకూలముగ వసంత వర్ష శరదృతువుల వర్ణనలపెంచి, రాజనీతి యను పేరట 84 పద్యములతో నాటికాలపు రాజనీతిని దేశ కాలానుసారముగా వర్ణించి, యేడాశ్వాసములుగల ప్రబంధముగ గీర్వాణాంధ్రనికషోపలమ యనగ విద్వన్మణులు స్తుతింపపూరించెను. మాతృకకు అముక్తమాల్యదకుగల మార్పులు రసానీరసములకొంత చర్చింతము. మొదటి రెండవ ఘట్టములుకాక మిగిలిన మూండు ఘట్టములుగుఱిచ్చి

గ్రంథము పూర్తి చేయుటలో రాయలు తనకొక లక్ష్యము పెట్టుకొన్నాడు. ఈ ప్రచారమంతయు భక్తిమయమే కదా.

దీనిలో మూడు విధములగు భక్తి గలదు. యామునాచార్యునిది జ్ఞానసంబధమగు భక్తి. బ్రహ్మ రాక్షసునిది మూఢభక్తి. ఆముక్తమాల్యదది అను రాగపూరితమౌ భక్తి. కవితాకన్యక వశ్యంబగు భావ, వస్తు, రచనలలో భావమునకు భాషకు నెక్కువ ప్రాముఖ్యమిచ్చెను.

నంబూరి కేశవయ్యంగారు రచించిన ఆచార్య సూక్తి ముక్తావళి(ఆఱవశూడుకొడుత్తాళ్) కాంధ్రా నువాదము. అందులో పురవర్ణన మొక్క పద ములో చేసెను. పురము పేరు పేర్కొనలేదు. కాని శ్రీరాయలు విలిబుత్తూరని నామమిడి దానిని 26 పద్యములలో రచించెను.

సీ॥ శ్రీమదంగోపాంగ శీర్షాన్వి తామ్నాయ
విద్విప్ర సాహస్ర విలసితంబు
కమనీయరత్న సంకలిత కాంచనసౌధ
సుందిర ప్రాసాద సుందరంబు

పటహ కాహళశంఖ భవ్యభేరీ వేణు
వీణామృదంగా నిస్సాణరవము

ఫలపుష్ప పల్లవ భగనముగ్రి తరువర్గ
కలకంఠ శారికా కలరవంబు

రమ్య పుష్కరిణీగత రాజహంస
శాంతిమనోహర పతిదేవతాంగనాఢ్య
మాంరుధన్వ పురీరత్నమును ననచి
వాదిభీకర గురుడని మోదమలర.

విష్ణుచిత్తుని వర్ణన గనుడు. ఆచార్య సూక్తి ముక్తావళి.

సీ॥ ఆ పట్టణమునందు, శ్రీపతితుల్యుండు
పరమ వైదికుడనే బ్రాహ్మణునకు

మహాదయమగు జేష్ఠ, మాసమునందున
స్వాతి తారకయందు సకలవేద

మయుడైన శ్రీగరుత్మంతుని యంశము
చే బుట్టె నేవిష్ణు చిత్తసూరి

అమ్మహానుభావుకు వసిష్ఠునకుని పోలిక
జన్మ వైష్ణవుడయ్యె శౌరికృపను

అట్టి భట్టనాథుండు హరికి శేష
శేషతాల్పత్వమంకు శ్రేష్ఠమైన
దాస్య మొసఁగ్గాయని మదిఁదలంచుచును
వాది భీకర గురుడనె మోదమునను.

1. దీనికి లలితోద్యాన పరంపరా పికశుకా యను పద్యము.

2. దీనికి " నాయం కాలమున్ మారజిత్ " యను పద్యము.

3. దీనికి "సౌరభ సుస్థితాలు " అనుపద్యము.

ఇంకను నాట్టి యాచార వ్యవహారములు ప్రతిబింబించునట్లు పరివర్తన చేసెను. మూలమును కన్న యెంత మెరుగుపెట్టెనో పఠించి యానందింపుము.

దీని కాముక్తమాల్యదలో రాయలు

శా॥ అంచుంచున్ ద్వయమున్నపక్ష పదముండ
ద్వంద్వ డశాంత యో

గాంధర్వమాంధర్వ మహాద్విషద్విరము ఓర్వగాంధి
ధాటులందు
ఛందోగ్రంథతంత్ర వాగీశ్వరనా సంహిత
జ్ఞ్యని
ప్రబంధ ద్రావిడ సూక్తి దాలయుము నిష్ఠ న్వి
ష్ణు చిత్తాంచితన్.

ఎన్ని భాషాశాస్త్రములందో గ్రహించెనో
గనుక. రచనలు వారిమూలకము మాత్రము సిద్ధన
"అమార బాలుకోంటు" యను పద్యముతో బొబ్బిల్ల
యొవరు వ్రాసినది తెలియగలదు.

శ్రీ రామలు పాండిత్యము స్వ్యాతీతము.
ఆసన్నహూవిజ్ఞులెనను విద్వద్గోష్ఠిశాలిలో మూడవ
గుణగణాకాలు, మూడవ ముంగిస్వర్గములు ౧ పై
కుములలో నిలిచెను ఉదీప యుండు పాపని సెల్లు
బ్రగించెనో పటికెపుడు.

శా॥ అనిష్టాసిద్ధి గేహాసీమ నకురే
యాలించిన శ్రాయు నెం
తే నాగేంద్రశయాను పాణ్య
కథలున్ దివ్యప్రబంధానసం

ధానధ్యానము నాస్తి శాక
బహుతానాస్త్యన్నతానాస్త్యపూ
పోనాస్త్యోదన సౌఖ్యమున్
కృపయాభోక్తవ్యమన్నాటలుఁ ॥

మూలములో మధురాపుర వర్ణన లేదు. ఈ కవి తత్పురవర్ణనము పుష్పలావికాదుల నర్మగర్భంపు వాక్యములతో కొన్ని పద్యములలో పూర్తి చేసెను. ఈ మధురానగర ప్రభుపాలుడు వల్లభరాయుడని కలదు. కాని మత్స్యధ్వజుడనికూడ కలదు. మూలములో రాజు నాగవాసమునకు పోవుటలేదు గాని శ్రీరామచంద్రుని పరిది నగరీ పరశోధనార్థ మరుగుచుండ నైదేశికుండైన నొక విప్రుడొక గృహాంగణమున నిద్రించుచుండ నతనిని మేల్కొలిపి మహాత్మా మీ నామం బెయ్యది? మీ రెచ్చటికేగుచున్న వారని యడుగ నపుడు యాతఁ డేను గంగాతీర్థముల గ్రుంకివచ్చితి, యిప్పుడిం కొక పుణ్యక్షేత్రము కేగదలచినాడనని యనగా రాజిది యాలకించి, నాతనితో "దేశాటనమ్ మిత్రతత్రితాచ" గనుక మీకు దోచిన శ్లోక మొండు పఠింపుమని పృచ్ఛ సేయ నాతడు:

వర్షార్ధ మష్టౌప్రయతేత మాసాన్
నిశార్థం దివసం యతేత
వార్ధక్యహేతో ర్వయసా న
వేన రత్రహేతో రిహ జన్మనాచ.

దీనిని విని రాజు మోక్షమార్గ మెరయుట గలదా. శ్రీగానములు చేసి మార్గ్య సముంజసమని తోచెడిని. ఏలన నాగవాసునకు బోవు విషయము విషయసుఖాస్వాదలోలుపత్వము తెలుపును.

మూలములో విష్ణుచిత్తునకి శ్రీమన్నారాయణుడు స్వప్నమందగపడి మధురకేగుమని చెప్పెను కాని విష్ణుచిత్తీయములో విష్ణుచిత్తుడు నిష్టవోత్సవమునకు మాలిక వేయునపుడు మధురకేగుమని తెలిపినాడు. మూలములోని వచనము గనుడు. విష్ణుచిత్తునిగాంచి, "మహాత్మా నీవు మధురానగరమున కరిగి వల్లభదేవరాయని గని యానృపతి విద్వత్సభయందు పరపక్ష విక్షేపణ పూర్వకంబుగా సర్వవేదాంత ప్రతిపాదకంబైన పరతత్త్వంబును నిర్ణయించి స్వపక్షంబు స్థాపించి విద్యాశుల్కము హరింపుమని వచింపు" మన.

గానము, "భక్తవత్సలా! సర్వవేదాంత ప్రతిపాద్య వేదశాస్త్రార్థ్యయనాది జనిత జ్ఞానవాసనాహీనుం డు" నగు నే నెట్లుపహరింతు ననగా నా శ్రీహరి జయామ్మగునని భూమిభృత్సభకు ఘనగోష్ఠి భక్త శిరోమణిని పంపెను.

పద్యము హృద్యమగు భావమునకు ప్రధానంబు గావున శ్రీరాయలు చక్రిని సిద్ధంపు సరస మృదుమధురమగు పలుకులతో రెండు పద్యములలో వాక్రుచ్చెను. "సర్వవేదాంతప్రతిపాద్య వేదశాస్త్రార్థ్యయనాది జనిత జ్ఞానవాసనాహీను" డనుదానికి రెండు పద్యము లాముక్తములో గలవు.

శా. స్వామీ నన్ను నిశాఃపురా
పఠిత శాస్త్రగ్రంథ జాత్యంధునా
రామత్మ్నాఖనక్రియా ఖర
ఖనిత్రగ్రాహితోద్యత్కృణా
స్తోమాస్పృష్టకరున్ భవ
ద్భవనదాసు న్వ్యాజిగా పంపుచో
భూమీభృత్సభనోటమెన
నయశంబుల్మ్రకు గాకుందునే.

మ. గృహసమ్మార్జనమో, జలా
హరణమో, శృంగారపల్యంకికా
పహనంబో, వనమాలికా
కరణమో, వాల్లభ్య లభ్యధ్వజ
గ్రహణంబో, వ్యజనాతపత్ర
ధృతియో, ద్రాగ్దీపికారోపమో
నృహరీ నాదము నాకు లేరె
యితరుల్ నీలీలకుం పాత్రముల్.

ఎంత మనోహరంగాగ వర్ణించెనో గనుడు. ఇంకను ఖాండిక్య, కేశిధ్వజ సంవాదము, యమునాచార్య చరిత్రములు గీర్వాణ విష్ణుపురాణమునుండి గ్రహింపబడియె. చండాల బ్రహ్మరాక్షస సంవాదము వరాహపురాణమునుండి గ్రహింపబడియె. ఆముక్తమాల్యదా చరిత్రలోని రసానీరసముల కొంత చర్చింతము.

ఆముక్తమాల్యదలో గోదాదేవి తులసి వనముదగ్గర యరుగుమీద లభించినట్లు గలదు. నాగటి మూలములో జనకమహారాజునకు జానకి లభించిన స్త్రీశిశికి లభించినది. ఆముక్తమాల్యదలో

ఆముక్తమాల్యద భగవంతునికై సేయబడిన సౌరభభరితములైన పరిమళమాలలను ధరించుకొనుగడు. మూలములో దీనిని తెలిసికొని పెరియాళ్వారగు విష్ణుచిత్తుడు మాధవునకు మాలికల నర్పింపక యుండిన సమయమునాగ్రహముం దే భక్తవత్సలుడు స్వప్నమందగపడి "భక్తశిరోమణీ! స్వ మాలలేల యర్పింపవైతివి. నీ తనూయ ధరించిన మాకు పావనములు ఆమె శ్రీమహాలక్ష్మి యామె శ్రీరంగనాయకుని వలచియున్నది. ఆమెను శ్రీరంగమునకు గొనిపోయి శ్రీరంగేశ్వరున కర్పింపుమనెను. కాని ఆముక్తమాల్యదలో భగవంతుడు విష్ణుచిత్తులకు విష్ణుభక్తిప్రతిపాదకమగు వరాహపురాణాంతర్గతమగు చండాల బ్రహ్మరాక్షస సంవాదమును జెప్పెను. ఇంతియే భేదము. అయినను మిక్కిలి రసానుగుణముగ వర్ణించి ఆచంద్రతారార్కము కీర్తిశేషుడయ్యెను.

# 6

## కవనము.

చారిత్రక దృష్టితోఁగాకున్నను సారస్వత దృష్టితో శ్రీ రా య లు మనకు చిరస్మరణీయు డదియునుగాక కవిసృష్టి బ్రహ్మసృష్టికన్న విలక్షణ మని కదా మన లాక్షణికులు వచించిరి. షెలీకవి **Poets are unacknowledged legsilators of the world** అని యుల్లేఖించెను. శ్రీరాయలు నాటికాలపు రాజనీతిని రాజనీతియను పేరుచే 84 హృద్యపద్యములగల యొక ఘట్టమును జొప్పిం చెను. శ్రీనాథుఁ డొక్కఁడే దేశకాల పాత్రాదుల ననుసరించి పురవర్ణనా దుల గావించె. దానిని గాంచియొ రాయలా ముక్తమందు విద్యానగర విభవమంత యుట్టిపడునట్లు పురవర్ణనాదుల నతి ~~ప్రతిభతో~~ గావించియున్నాడు. ఏతద్గ్రంథ ప్రౌఢిమ పరికింపవలెనన్న కవనముకూడ యించుక పరికింప వలెను. ఆంధ్ర వాఙ్మయమున రెండె మహాకావ్య ములు. మొదటిది భట్టహర్షుని గీర్వాణ నైషధ మున కాంధ్రానువాదమగు శ్రీనాథ కవిసార్వ భౌముని శృంగారనైషధము, రెండవది శ్రీరాయల

విష్ణుచిత్తీయము. వీనిలో పగముకన్న యెక్కువ సంస్కృతము వాడఁబడి యున్నది. శ్రీనాథుడు కవిసార్వభౌము డైనను యాతఁ డాంధ్రీకరణమందే స్వేచ్ఛామార్గ మవలంబించెను. ఈతడు సంస్కృత సమాసాలను నాంధ్రమున కీడ్చెను. కాని యీ సంస్కృతసమాస పదభూయిష్ఠమందుకూడ మధురత్వము కలదు. స్వకీయ కల్పనా రచనా చాతుర్యములకు రాయనిదే యగ్రహస్తమని చెప్పకతప్పదు. దిట్టకవి యనిపించుకొన్న రామకృష్ణుడుకూడ పదగుంభనంబుతో కావ్యంబువల్లినాడు. ప్రతికవియును తన కవిత్వరీతిని గ్రంధాదిని పేర్కొనును. శ్రీహర్షుడుగూడ "గ్రంథిగ్రంథి" యను శ్లోకమున బేర్కొనినాడు రాయలీ పద్యమున తెలిపియున్నాడు.

సీ॥ పలికితుత్ప్రేక్షోపమలు జాతిపెంపెక్క
రసికులౌ నసఁనుదాసల చరిత్ర

భావధ్వని వ్యంగ్యసేవధిగాఁగ జె
ప్పితిని సత్యావధూ ప్రీణనంబు

శ్రుతిపురాణోప సంహితలేర్చికూర్చితి
సకలకథాసార సంగ్రహంబు

శ్రోత్రపుచ్ఛటలు విచ్చుగ రచించితి సూక్తి
నైపుణీజ్ఞాన చింతామణికృతి

మరియు రసమంజరీముఖ్య మధురకావ్య
రచన మెప్పించుకొంటి గీర్వాణభాష
ఆంధ్రభాష యసాధ్యంబె యందునొక్క
కృతివినిర్మింపుమిక మాకు ప్రియముగాక.

దీనినిబట్టిచూడ యీతడు గీర్వాణ కావ్యములు వ్రాసినట్లు తెలియవచ్చుచున్నది. కాని పీనిలో కొన్ని కానవచ్చుటలేదు. సత్యావధూప్రీణనము దొరికినదని వేదమువారు, జాంబవతీపరిణయము దొరికినదని భావరాజు కృష్ణారావుగారును, సకల కథాసార సంగ్రహము దొరికినదని వేటూరువారును, ప్రత్యేక వ్యాసరాజములద్వారా [illegible] పడియెట్లున్నను యీతని కవిత నలంకారయుక్తముగను, రెండవ చరణమువల్ల భావధ్వని వ్యంగ్యప్రధానముగను, వినువారికి పాపహరంబుగ నుండుననియు, వేదముల నీతివిశేషముతో రాజిల్లుచున్నదనియు తెలియవచ్చెడిని. ధ్వని ర్గుణీభూతం వ్యంగ్యమ్ కావ్యమ్ ఉత్తమమ్ యను నలంకారికుల

పలుకునుగూడ యీగ్రంథము సార్థకముచేయుచు న్నది. వేదమునందలి వాక్యములకు సంబంధ ముండునట్లు కావ్యమల్లినాడు. పాపహారంబుగను కూడ వున్నది. ఏలన సీతమ్మ వ్రాసినది పరమ భాగ వత చరిత్రయేకదా! దీనికి నామాంతరము విష్ణు చిత్తీయమనయేకదా విష్ణు కథలు వినువారలకు పాపములు "నలినీదళం నకుర్వంతి మంభసా" యనురీతి నంటవనిగదా శ్రీకృష్ణరాయలుండు వాక్రుచ్చినది. మధురమగు శైలిలో వ్రాసెనను టకు యీ పద్యముదాహరణము.

మ॥ లలితోద్యాన పరంపరా
పికశుకాలాప ప్రతిధ్వానము
లల్వాభీ నీలహారిన్మణే
పికశుకస్వానభ్రమంబూన్ప మి
న్నులతో రాయు సువర్ణసౌ
ధముల నెందుంజూడ జెన్నొంది శ్రీ
విలిబుత్తూరు సెలంగు పాం
డ్యనగరోర్వీరత్న సీమంతమై.

ఇందులోని పాండ్యనగరోర్వీ రత్నసీమం తమై యనునది కడుంగడు సుధా మధురారస

ధారల నొల్కుచున్నయది. ఇందే "సేమ మహా మతీ" యని శ్రీమన్నారాయణుడు వ్రాక్రుచ్చిన పద్యముకూడ సుధారసము జిప్పిలిచున్నది. ఈతని కవన మలంకారయుక్తము గనున్నదనుట కెన్నియో పద్యము లుదాహృతము లు. మొదటిదీ విలిబు త్తూనువర్ణన. దీనిలో భ్రాంతిమదలంకారము ఇంక నీ గ్రంథము ధ్వనిప్రాధాన్యమ్ కావ్యమ్ ఉత్తమమ్ అనుదానికి చక్కని యుదాహరణమం జూడుడు.

మ॥ తరణుల్ తగ్గ మొరంగు చం
బలును పంద చైత్యత్యముల్ దీ
ముత్తై పరదేపం జను దెంచి
గాక రవిదీప్తిం గుప్పింగి పాతా
ళ గహ్వరముల్ తూరిన వా
రి నీ యుత్తకు తారాళ్ళా తెచ్చు
వా దీర్ఘ తచ్ఛిర కృష్టింగనునట్టి
శైత్య మలరించె నూతులందత్తరిన్.

ఇందు కవి చెప్పదలచిన విషయమొకటి వ్రాసిన వొక్కటి. దీనిలో గ్రీష్మమును వర్ణించుచు భర్తలు భార్యలతో సుఖించుటకై ప్రచండ

మార్తాండుని కిరణములైనను నోర్చి వత్తురని వ్యంగ్యముగ చెప్పెను. ఇట్టివింక చాలగలవు. వాటిని పాఠకమహాశయులే గ్రంథపరనవల్ల తెలిసికొందురుగాత. దీనిలో వేదవాక్యములుకూడ వున్నవని చెప్పితిని. అందు కుదాహరణము,

క. చంపకు చమువుల మేయుచ
తింపని శాస్త్రములె మాంసతింపని శ్రుతులే
యింప నవి, నమ్మవే "ప్రథ" మాం
సిబతే నహిన్నాయనెడి మాటవుగాదే.

ఈ వాక్యము దేవీపురాణములోనిది. ఇంకను నుపనిషద్వాక్యంబులున్నవి. విష్ణుచిత్తుడు స్వమతస్థాపన చేయుచు "సయేష సర్వభూతాన్తరాత్మా పీహతపాప్మాదివ్యా దేవ ఏకోనారాయణః" యను వాక్యంబుల నాగముట్టమున్ ప్రయోగించెను. ఇంకేటి గాఢబంధదము శ్రీనాథుని యందు గానము. దాని కుదాహరణము కాశీఖండము.

సీ. దోర్దండఘట్టనత్రుటితత్రగవ్రగావ,
ఘూశపాశమిళి ద్యుస్థలములు

ధ్వజపటపల్లవోద్ధత మరుత్సంపాత
పరికంప మానోడు పరిస్తృతములు

గ్రాసాభిలాషానుగత విఘుంఠోపహాసః
త్రాస్త, చక్రవ్యథోపద్రవములు

శ్రాంతాశ్వసిపిడపిశ్వాస ధారాధృత
స్వాస్థ్యసిద్ధ్యరీ జలచరములు

గగనపదలంఘునైన జంఘాలికములు
పద్మవన బాంధవుని రథప్రస్థితములు
నాగనది దక్షిణాయన సమయమగుట
దద్దరము మోదమలయ భూధరముమీద.

దీనికంటె నెక్కువ కాఠిన్యముతో సృష్టించుటకును నాతికష్టతరముగు దశావతారస్తవమున "స్యందనస్థితబీజః" యను పద్యమును వ్రాసెను.

# 7

## కవనము-పాకము.

శ్రీ రాయలను సాహితీపటిమలో నాచన సోమునకి పోల్చవచ్చును. శ్రీ రాయలు రచించిన "చసిరాంచేఽ పిరజాభి" యనుదానికి సోము డుత్తర హరివంశమందీ క్రిందిపద్యము రచించినాఁడు.

"గాండీవారావ పుంపాఘుఃశీత భయద వాకః పురాతః ఘుర్ఘ్రీ గండాభోగ శ్రమాంభః కణకలుషిత గంగా తరంగాభిషంగా ఖండాస్మ త్ర్యాండ పాళీ కవళిత సకలకంగాకాశ సీమా నిశాం తోద్దండా తిక్రాంత గర్భాంత యుమాభట సంతానముం గానసైతిన్" ఇందుక ప్రథమమున సగము కన్న నెక్కువ సంస్కృతము వాడియుండెనని యుల్లేఖించియుంటిని. అందుల కుదాహరణమున కీ పద్యముల తిలకింపుడు.

శా. అర్థాం దాగ్నిబుధమ్మహార్వచః
కివ్యాహార మహావచ
సిద్ధమాస్త్రః కృతాంతాం గతః
కలిశిలి శ్రీసూక్తి విద్యాధర

మిశ్రగ్రా ధత్వయుగాల్లసత్యాం
హింసాధియా మిద్ధం వదతిక్క-స్నర
మ్మశ్ధ్ర రాగ్రణి గెల్బు టుత్పవము
సందయ్యో స్నభమ్మంతయుః.

శా॥ కాంచెన్ వైష్ణవుడస్సమోజన
జటాఘాటోన్నత శాఖోప శా
ఖాంచద్ఘూటచరన్మరుత్రయ దవీయః
ప్రోషితోద్యచ్ఛదో
దంచత్కీట కృతవ్రణాచ్ఛలి
సలిప్యాపాది తాధ్యాస్య ని
ష్పంచారోత్త మహాఫలోపమ
ఫలస్ఫాయద్వటక్ష్మాజము:ః.

మ॥ చసికాంగ్రెన్ విరజాభిధాం
తరవప్పస్నహోద్యద్భవాతీర సం
దనవాటీ విలయద్రుమావళి
దళాంతర్ద్రుశ్య హాపాళిభం
జనచాంపేయ సుమాయమాన
విసమస్వర్ణావృతిప్రాత ర

శిశ్న భస్మప్రక్ష్మ ఖరాతిదీపకలికా
శృంగంబు శ్రీరంగమున్.

ఈ పద్యము లెంత సంస్కృత ప్రౌఢదీర్ఘసమాన ఘటితంబుగనున్నవో పరికింపుడు. ఎట్లుగు నను గ్రంథము ప్రౌఢవాక్పాటమైన శైలిని నలరారుచున్నది. పాషాణకల్పకము, నారికేళ పాకము అని పాకములు రెండు.

ద్రాక్షాపాకోథవేత్రో
యం బహిరన్తః స్ఫురద్రసః
బహిః ఖరోనారికేళ
పాకస్త్వన్తర్నిదుర్భవేత్.

(సాహిత్యరత్నాకరము)

ఇందు చమవంగనె యర్థమగునది ద్రాక్షాపాకము. దాని కుదాహరణములు మనుచరిత్ర పారిజాతములు. పైకి నాతి కఠినముగనుండి లోపలి యర్థము మృదుమధురముగా నుండునది నారికేళ పాకము. దీని కుదాహరణములు ఆముక్తమాల్యదా నైషధాదులు. పాకమన నేమి? అర్థభావ గాంభీర్యమే పాక మనంబడును. పైకి చదివిన

యెంత శీఘ్ర వేదన జనించినను యర్థము తెలిసికొను యోపిక మనకుండెనేని మనము కావ్యరసైకలోలురమై యెందము దానందసందోహ నిష్యంద పారావార తరంగ భంగడోలికలలో తేలియాడుదుము !

అదియేకదా మంచి కావ్యలక్షణము; ఎట్లు భోజుడు తనకుగల గీర్వాణ వాఙ్మయ సర్వజ్ఞత్వమును చంపూరామాయణములో ప్రకటించెనో తద్వతే శ్రీరాయలు తనకు గీర్వాణాంధ్ర వాఙ్మయము లందుగల యఖండ విద్యాప్రావీణ్య వైదగ్ధ్య కౌశల్యంబు లాముక్తములో యెల్లరకును తేటప గావించినాడు. వేయేల ఆముక్తమాల్యద గీర్వాణాంధ్ర నికషోపలము యని నొక్కివక్కాణించుటకు నేను సాహసించుచున్నాడను. వేదము వేంకటరాయశాస్త్రిగారు ఆముక్తముపై నిచ్చిన యభిప్రాయ మొకించుక వీక్షింపుడు. "శ్రీరాయలకు గీర్వాణాంధ్రాది కావ్యాది వాఙ్మయమెల్ల జిహ్వాగ్రగతము. సంస్కృతశబ్దశాస్త్ర పాండిత్యం బపారంబు. ఇమిడికకు బిగువున కాంధ్రవాఙ్మయము లోనిది యగ్రగణ్యము. ఆశ్వాసాంత పద్యములు షష్ఠ్యంతంబు లసమానములు"

ఈతని కవిత్వములో యచ్చటచ్చట మాధుర్య ప్రసాద కావ్యగుణంబులు కానవచ్చెడిని. అందుం దోజోగుణముకూడ కలదు. మాధుర్య ప్రసాద కావ్యగుణములకు

చ. విను మొకమాట రాత్రిచర వే-
గిర మేటికిన్ జయింతు రే
అనిమిషులైన భాజనతాన్నము నే
సిక నెందు బోయెదన్
పెనగక ప్రాణరక్షణము
పేక్ష యొనర్చుట పాపమిం కున్నై
కనలకు నాకు మేనియెడ కాం
క్షయు లేదిది పోవు చేయుగుణా.

సుకుమార కావ్యగుణమునకు "వెలది యొకండ నెల యెంత?" యనుపద్య ముదాహృతము. ఓజో గుణమునకు "కాంచెన్ శ్రీష్ణవు" డనుపద్య ముదాహరణము. అందంతు శ్లేష గాన్పించెడిని. అందుల కుదాహరణము

శా. అప్పాల్వారిధి చేతబుచ్చికొని ..
కార్యంబైన మున్గోన్న యు

యుష్మ స్ద్రాచనియు స్వ
వృత్తికముగా నవార్థకే తీర్పగా
నష్టార్జ్యాతి విశగ్ధజపుడు ని
జాచ్ఛాఁగంబులం దోచు న
ట్లాహ్వార్తెర్ శశిబింబ గ
ర్భితములై దోర్యచాంతశ్శుభ్రముల్.

గాఁపియాను కావ్యర్దీకకి "కాంచెర్ వైష్ణవ
దర్ధనోజస" యనుపద్య మిదాహృతము. భట్ట
హర్షుని నైషధము నాంకేవ పాదములో
గలదు. ఆతడు తన గ్రంథములో ముద్దుగల
పెంతనో యాతడు గ్రంథాదిని సన్నిహించియున్నాడు.
శ్రీహర్షుని సూక్తిని గనుడు.

"గ్రన్థ గ్రన్థిరిహ క్వచిత్క్వచి
దపి న్యాసి ప్రయత్నాన్మయా
ప్రాజ్ఞమ్మన్యమనా హఠేన
పఠితీ మాస్మిన్ ఖలః ఖేలతు
శ్రద్ధారాద్ధగురుశ్లథీకృత
దృఢగ్రన్థి స్సమాసాదయ

శ్రేయస్కామున కర్తవ్యము

జన సుఖ వ్యాసజ్యం సజ్జనః

అర్థము :— ప్రారబ్ధ మనుకున్న చోట్ల నాలోని మమతలు దిగ్విశీశు. అని సామాన్యముగ బోధపడును. పండితు ప్రభువు కీర్తి నిద్రాభక్తి సామాన్యముగాంచి పరమానందములో ప్రకీర్తించుచుండగా! శ్రీ కావ్య రసికులకు సత్కావ్యములు "ఉపాధ్యాయ పూర్వ నాట్యార్థరూపి నమశ్శివః" అను యోగానము లను గురువు ఖ్యాతిగా తెలిపిన క్రొత్త సాహిత్యటీకలందు దక్షిణ్యమిత్రులుండగా! మన సుఖ సుఖ జ్ఞానుల్లోకు చెల్లును. పంపిన నిద్ర నుడు లోకధర్మము కలదు గురుని గాంభీర్య సాహసము గ పొల్పు నెరిని కనబడు సర్వజ్ఞిత్వ ధారమో గాని చనవు నుం డించి నిలువు జనించును. కనికరించి సహాయ సౌఖ్య సంపద లోకంగుడ్డి మహాకల్పవృక్ష మీ మూడ్రను దయతో తెరిచెను లభింపబ. స్వర్గధామ కలె శాశ్వతకీర్తి. ప్రమదము స్వర్గలోక సంతానాస దాయిలమునకు ప దా ప్త వారి తెరించిగడుడు. శాశ్వతకీర్తి, నిరంతర పుణ్యలోకావాసము నందును, నిహలోక సౌఖ్యములకు, సత్సంగములకు,

సద్గుణము మనఃస్థైర్యమునకు, సుజ్ఞానార్జనమునకు యీ కవి గ్రంథ మొకటి యాధారము. కావున మాన మొక్కడామీకు నగ్రాల్యక చెపుదు వినుడు. శ్రీ రాజు ఉమాకాంత విద్యాశేఖరులవారు రాముక్కమా ల్యదలో దోషములు లున్నవని వచించిరి. కాని వాటిని "ప్రమాదో ధీమతా మపి" యని మన్నింప వలెను. ఇది లాక్షణికుల "కావ్యం కాంతా సమ్మిత తయోపదేశయుజే" యనుదానికి ప్రతిపద నార్థము జేయుచున్నది. రాయలు మంచి ప్రకృతి శాస్త్రవేత్త. పల్లెటూరి జీవితముల చిత్రించినాడు. ఇతడు సార్వకాలీన మహాకవి. ఇతని పద్యముల తూగునకుగా, శబ్దార్థపుష్టిము లెన్నటికి తీసిపోదు. వేయేల నీతని కవిత యీ క్రింది పద్యమును ప్రతి పదార్థము చేయుచున్నది.

మ. పదలాలిత్యము, వర్ణశుద్ధి
యును శబ్దస్థైర్యమున్ మంగళా
స్పదభావంబును రాజ్యయోగ్య
తయు దోషస్ఫూర్తి రాహిత్యమున్

పదలంకార విశేషములు గలిగి
విశ్వప్రాణ సౌభాగ్య సం
పదమై తేజముపోలి ప్రాలు
పలచా పద్యంబు హృద్యస్థితిన్.

ఇంక దీనిలోని సాహిత్యమును, రసమును కొంత చెప్పెంతము.

# 8

# సాహిత్యము-రసము

## నాటి విజ్ఞానము.

ఇండలి సలక్షణమైన ప్రాంధికభాష నేటి వలె వ్యావహారిక భాషగాక సిద్ధంపు ముద్దులొలుకు జిలిబిలి పలుకులతో నలరారుచున్నది. ఇది కట్టువు ప్రబంధమైనను యందందు వాఙ్మాధుర్యం బొప్పు కదము లందందు గాన్పించెడిని. గ్రంథకారిపం

ధులు, అన్వయసంధులే యుందలి దోషములు, భావాను గుణమగు భాష, భాషానుగుణమగు రచన ప్రశంస నీయము.

పూర్వ మాంధ్రభాషయన్న గీర్వాణాంధ్ర సమ్మిళితమనియే వారి యభిప్రాయము. తెనుగులో వ్రాతునని గీర్వాణాంధ్రి వాక్ప్రౌఢిమలు పొడలగ వ్రాసినాడు. దీనికి సాహిత్యమందున్న స్థాన మింతింతని చెప్పనలవికాదు. పలువ దేశీయ పదప్రయోగములు, క్రొత్త పోకడలు, వర్ణన లింపుగలవు.

రాయల కాలమునుండియే ప్రబంధ యుగ మారంభమైనది గనుక ప్రబంధము లన్నిటిలో ఆముక్తమాల్యద ప్రౌఢప్రబంధమై యొప్పారుచున్నది. అఱవజాతీయములుకూడ యందందు గన్పట్టుచున్నవి. శ్రీనాథుని నుడికారపు పెంపు లోకోక్తుల పోహళింపుకూడ యీతనికి కుదిరినది. కాని వాటిని వ్యాసవిస్తరభీతిచే నుదహరింపనైతిని.

రసములు ముఖ్యముగా పది. కాని కొందఱు రసములు తొమ్మిదని వాదించుచున్నారు. ఈ

గ్రంథమందు భక్తి, రౌద్రము, వీరము, భీభత్సము, అద్భుతము, శృంగారములు అభివర్ణితములైనవి.

భక్తికి "గృహసమ్మార్జనమో"; శృంగారమునకు "వాతెరతొంటికైవడి"; రౌద్రమునకు "ధనధాన్యద్విరదాశ్వ"; భీభత్సమునకు "ఏల సీటి బొండెంబులు"; ఇత్యాద్యుదాహృతములు.

ఆముక్తమాల్యదలో పవిత్రమైన శృంగారమభివర్ణితము. పోతనామాత్యుడు రుక్మిణీ కల్యాణ యిత్యాది ఘట్టములలో చేసినట్లు, ఆముక్తమాల్యదలో ఆముక్తమాల్యద విరహము భగవంతునిపై నున్న అనురాగపూరిత భక్తిని ప్రకటించెడిని. అదియే పవిత్ర శృంగారము, భగవంతుడు గోదాదేవిని తనలో నైక్యమ్ము చేసుకొనునప్పుడు సంభోగ శృంగారము కలదు.

కావ్యమున కఖండత్వమును కల్పించునది నాయకాశ్రయమైన రసమని సాహిత్యవేత్తలు సిద్ధాంతీకరించిరి. ఈ రసము నాయకునియందే యభివ్యక్తమగుచున్నది. పాఠకుడా రసాస్వాదన చేయుచున్నాడు. దృశ్యకావ్యమున పాఠకుడు

దృశ్యరూపేణ యనుభవించుచున్నాడు. శ్రవ్యకావ్యమున తనకు తానే యనుభవించుచున్నాడు. ఆముక్తమాల్యద నిశ్చయముగ, నిస్సందేహముగ నిశ్శంకాస్పదముగ కావ్యమే. ప్రధానరసము భక్తి, అంగి శృంగారము. విష్ణుచిత్తునికథ ప్రధాన కథ. యాతడు సంపూర్ణ భక్తస్వరూపుడు. ఆతని భక్తికే మెచ్చి శ్రీమన్నారాయణుడు కూతునొసంగి నాడు. ఆమెను మరల శ్రీహరియే యర్పించి యల్లునిగా జేసుకొనియె. ఆముక్తమాల్యద చరిత్రయే శృంగారరసపూరిత మాయినది. ప్రధానరసము భక్తి అంగిరసము శృంగారము.

# 9

# నాటిసంస్కృతి

## కృష్ణరాయల చరిత్రము.

మనకు సంస్కృతిచరిత్రయే లేదు. దానికి సమగ్రాధికార చరిత్ర వ్రాయబడలేదు. ఎప్పుడు రచి

యింపబడునో మనము నిశ్చయముగా తెలుపజాలము. కాని ఈ సంస్కృతి కొంతకొంత పూర్వకవుల కావ్యములయందు సాహిత్యదర్పణములందు కొంతవఱకు ప్రతిబింబించును. కావుననే షేక్స్పియరు కావ్యము ప్రకృతికి ముకురమేయని వచించెను. ఇది కొంతవఱకే సమంజసము. కృష్ణరాయల కాలపు సంస్కృతి కొంత ఆముక్తమాల్యదలో ప్రతిబింబించి యున్నది. తత్కాల సాంఘికాచార వ్యవహారాదుల తెల్పుట కేవలము ప్రబంధరాజ మొక్కటే కాదు, యింకను మనుచరిత్ర, వసుచరిత్ర, పారిజాతములు తోడ్పడవలెను.

| కాకతీయులకాలములో శైవమతమెక్కువప్రచారములో నుండెను. కాని శ్రీరాయలకాలము వచ్చునరికి శైవమతస్థానమును వైష్ణవమత మలంకరించినది. రాజులు సాహిత్యప్రియులైరి. స్వభాషానురాగము పొటమరించినది. సంస్కృతాంధ్ర నికషోపలములగు గ్రంథములకు నాడు ఎక్కువ ప్రచారముండెడిది. నాడు కావ్యములు భాషాజ్ఞాన మవశ్యకమను దృష్టితో సాహిత్యాభిమానులాదరించుచుండిరి. ప్రభువులుకూడ భోగలాలసులై కవులై

కవిగోష్ఠిలోలులై వాగ్వ్యాసంబుల గావించుచుం
డిరి. రామకృష్ణ కవిసాంగ్రహుడు నాటి బిరుసు
వాఙ్మయ విమర్శకుడై యలరారుచుండెను.
రాజులు నేటివలె Divide are Rule విధించి
పాలింపకను న్యాయమనుసరించియే పాలించుచుం
డిరి. శ్రీరామచంద్రుని పగిది నగరీ పరిశోధనార్ధ
మరి గూఢచారులవలన (C. I. D.) శత్రురాజుల
సన్నాహముల తెలిసికొనుచు, "రాజానాం బహు
వల్లభః" అను నా భాషణమును ప్రతిపదసార్థకము
చేయుచు సాధుజనసన్నుతుడై బ్రాహ్మణసమ్మ
తుడై పాలించుచుండెను. నాడు విజయనగరము
మహోన్నత రమ్యహర్మ్యములతో నలరారుచుండె
డిది. విద్యానగరము నైజ సౌందర్యము మించు ప్రాసా
దములతో క్రీడాంగనల చతురపరిహాస విలాసో
క్తులతో, కవయిత్రుల వేశ్యల విలాసములతో
దేవేంద్రాది యాస్థానముల ధిక్కరించెడి కొలువు
కూటములతో, ఆస్థాన విద్వాంసుల వాగ్వాదముల
సంధానధ్వనములతో యలరారుచుండెడిది.

నాటివారలు సంతతము శ్రీమన్నారాయణుని
పాదారవిందకలిత చింతరంగులై యనవరత
మాతపితసన్నిధి జేసుటే పరమధర్మమని యెంచు

నాడెడివారలు. పాష్యలోపాయిలు పూవులమున్నను నిలువ నిర్భయముగా నొక్కజేయుచుండిరి వర్తకులు దేశాన్యవగా వర్ధిల్లియుండెను. విద్యోత్తములు నేక శాస్త్రములకు కొంత గౌరవముండెడిది. వేదము వైష్ణవులకు యుపాసనా శైవులు లక్ష్మీపూజలును గావించిన స్త్రీలలో కృష్ణ రాధా విగ్రహములలో దేవాలయము సంగాయము లేదు. భక్తనాహ్యలును భక్త శిరోమణులు సూక్తి సూక్తి ముక్తిభుక్తి యుండు చుండిరి. నాటివారలు (స్త్రీలు) నా వలు యిత్యాది వస్త్రములను భక్త్యభ్యాస చేయుచుం డుగా నెంచుచుండిరి. పతివారును తమకర్మ నిర్వర్తించుచుండిరి. (శ్రీహస్త్రాన్నముసు యుగా డున్న గౌర మాతంగని శాస్త్రజ్ఞులు! గ్రన్థ ములు గాసుడై శ్రీమన్నారాయణుడు నాటి యాజీగములు చేయుచుండెడివాడు. జ్యోతిష ములు నక్షత్ర నిర్ణయములుండెను. వేదాంతశాస్త్రమున్ను రాజసభలలో విద్వాంసులు వివిధమనోజ్ఞ వాదములు గావించుచుండిరి. సర్వం విష్ణుమయం జగత్ యనా పెద్దలను తెల్లనైయుండెను.

జెలిచెలికూర బొంటినూనియలతో వండి భక్షించుచుండిరి. రాజనీతి యొక్కువ ప్రబలియుం

[illegible]

[illegible] Envircnments [illegible]

[illegible] జరుగుచుండెను [illegible]

[illegible]

[illegible] దేవాలయ మూర్తులనో, [illegible]

[illegible] తిరుకట్ట కై ంకర్యము

చేయుటయో యిత్యాదులే, ఆనాడు కూడ యీనాటికంటె యెక్కుడు నాగరికముగు అక్షరణములుండెను. భగవంతునియందప్పుడే యింకను నమ్మకము అడుగంటనేలేదు. వేయేల ఆముక్తమందు వైష్ణవోత్సవముల కాడుగుట్టలు, రెడ్లలోభత్వము, రాజనీతి, ఎలనీటి బొండెము లనుపేర నమ్మబడు లేత కొబ్బరికాయలు, యుద్యానతోపులలోని ప్రసూనమంజరులు, విద్యానగర సౌందర్యము, వైష్ణవుల కింపగు నీరుమజ్జిగలు, బ్రాహ్మణసంతర్పణలు, వైష్ణవుల మంగళస్నానములు, రాజుల చేష్టలు, విద్వాంసుల ప్రశస్తులు, వివిధాగ్రహారములందలి విచిత్రచర్యలు, ద్రవిడాంగనల చతురపరిహాస విలాసోక్తులు, భోజనములందుపయోగింపబడు శాకపాకములు అచ్చుగ్రుద్దినట్లు వర్ణింపబడినవి.

ఇంకకొంత కృష్ణరాయల చరిత్రము పరిశీలింతము. కృష్ణరాయలను దాసీపుత్రుడందురు. కాని యిట్లయినను యేతద్గ్రంథము వ్రాయుట బట్టి యీతడు తరించి విష్ణుభక్తుడై విష్ణుసాయుజ్యమును పొందియుండెనని సిద్ధాంతీకరించవలసివున్నది.

ఉపాసకీ స్వప్నమువచ్చినదని చెప్పుటచే శ్రీమన్నా రాయణుడు సాక్షాత్కరించియుండవలెనని చెప్పని నొప్పించుట యెవ్వనికొప్పును? ఎట్టివారయు సహా సించువాడెవ్వడు? శ్లోకములు గాని పుత్రుడనుట కేగ్రంథమును దెలియు నట్టి విశ్వాసప్రమాణము లేదు. శ్రీరాములు నాచి పరిక్ష్మితశాస్త్రవేత్త, వేదవేదాంగ పారంగతుఁడు. వైష్ణవాగమ పక్షపాతి, జ్యోతిష్కుఁడు, గిరాంధ్రభాషలందు దక్షుఁడు ప్రజ్ఞ నాఱ్ఱుచు మెరిగాక యోగసిద్ధిపరాయణ భాషలందు గూడ గొప్ప కవియైయుండెనుట తప్పక నొప్పుల కుప్పలండలు గొప్పగున్నట్లు తెలియును.

# 10

# సంఘటనాసంవిధానము—వర్ణనలు

## కంకలి సంఘట్టనలు 5

1. కష్టాదుని కథ. 2. భాండిర్య కోతిజ వాదము, 3. యామునాచార్య చరిత్రము, 4. చండాల బ్రాహ్మణుల సంవాదము, 5. ఆముక్తమాల్యద.

# విష్ణుచిత్తుని కథ.

ఇంక స్మార్తాది వైష్ణవప్రసంగాల విభేదముల కొంత ప్రశంసనాలేశము. విష్ణుచిత్తుని కథలో ఈ ప్రసంగమునకు మూలాధారము గావున నేడీ మద్గ్రంథమునకు విష్ణుచిత్తీయమని నామాంతరము కలదు. ఈ విష్ణుచిత్తుని కథకు మూలమును గాసికొని దీసికొని మా గ్రంథకర్తలు ప్రబంధముగనే చెప్పించినాడని విష్ణుచిత్తుడు భక్తిపరుడయ్యును న్యాయార్జిత ద్రవ్యమున వైష్ణవోత్సవములను అతిథి సత్కారపూజాదుల నాచరించెనే గాని యన్యాయార్జితధనమునగాదు. అతడు నిరాడంబరజీవి. షడ్రసోపేతమయిన భోజనములు పెట్టుచు స్వయముగా భోక్తవ్యమని వైష్ణవోత్తములను ప్రార్థించినాడు. ఆత్మస్తుతి గొప్పవారలకసహ్యముగదా! అతడు పూర్వజన్మ సంస్కారమువల్ల సకలవేదోపనిషద్రహస్యములు నెఱిఁగియు శ్రీమన్నారాయణుతో “ఆరామత్త్రిఖలక్రియా ఖలఖలిత్రిధాప్రిహింత్రోద్యశిక్షాస్తోమా స్వీకరణ” అని తెల్పుకున్నాడు. అదియును రాజసభలో జనులత్యాశ్చర్య మొందునట్లుగా వైష్ణవమతస్థాపన చేసినాడు. తనకు

జగాముకెల్లనదని గ్రహించి నిజభక్తిని గానముచేసెను. తొంటికాలంబు యొక్కటు భక్తితో కొలుచుచుండిన శ్రీమద్రామచంద్రుడే రాతని భక్తికిలోబడి శ్రీదేవితో సహస్రేతో కొన్ని కృతులను రచించినాడు. ఇట్లు నిష్ఠాపితుని భక్తి సంగీత పరాకాష్ఠనందిన నారాయణుని అల్లునిగా జేసుకొన్న మహానుభావుడు.

# 11

## ఖాండిక్య కేశిధ్వజ వాదము.

ఈ ఖాండిక్య కేశిధ్వజ వాదము విష్ణు పురాణమునుండి గ్రహింపబడినది. వెన్నెలకంటి యొక్కన రసవత్తరముగ రాగములు రచించినాడు. దీనిని వైష్ణవమతస్థాపన చేసి విస్తరిస్తూ వైష్ణవ మత ప్రాశస్త్యము చెప్పుటకే వాదమును జొప్పించినాడు. ఈ ఖాండిక్య కేశిధ్వజవాదమును రచించుటలో గొప్పనేర్పు జూపించినాడు. ఈ ఘట్టమునందు కొన్ని విషయములు ప్రత్యక్షముగ నున్నటు

గర్జించినాడు. ఇట్లు చేయుటెంత గొప్ప కార్యమో పరిశీలకులకే స్పష్టమగును. ఇందు యాజ్ఞగవి పాత్రఘటనాత్మకమైన ముహూర్తమాత్రమైన నే తాలుడు వెళ్లగొనిపోయినప్పుడు మోహము హృదయసంక్షోభ ప్రేరితమై యున్నది. దానిని దలంపుడు.

ఉ॥ గబ్బున ముక్కిలించుచును మొ
గంబుల వర్దరు వర్గముల్పడన్
ద్రొబ్బుచు గార్ద్రగిళ్ల రో
దంబులు బిరిగించెదు బొబ్బరింతగా
దుబ్బలి సంజ్ఞగా జెవు
లూదిన నల్లవు దుర్విగాలగా
బెబ్బులి గొంతు కొల్లుచు
పిల్లుల మార్జాల ద్రెళ్లదాటుచున్.

ఈ పద్యభావము యథార్థముగ ప్రత్యక్షముగ నున్నది. కేశిధ్వజుడు భాండిక్యునకు వేదాంత ముపదేశించు ఘట్టము కూడ చాలి రసస్ఫూర్తి సహృదయ హృదయంగమముగనున్నది. ఖాండిక్యునకు రాజ్యము వేడదికి కారణము చెప్పు పద్యమెంతో హృద్యముగ నున్నది.

మ॥ విను కేశిధ్వజ ధాత్రి వేదమికి
నావేదించెదఁ హేతు వ
జ్ఞానకుంగాక వివేకి కేవల జ
నియించున్ లౌల్యమెందుఁ గాం
బున బాడిఁ రిపుగెల్చువాడియు
బ్రజాపోషంబు ధర్మంబురా
జున కౌనైన నశక్తుత్వద్విజిత
రాజ్యాస్న న్నఘుంబంటునే.

ఇస్త్రీ యీగా షట్పమంతయు రత్నమయూ ప్రా
యుఁ దారు చున్నది. ఇంక కొంత వేదాంత స్య
మును పరికీంతము. భావనాత్రయ స్వహాపమెంతో
హృద్యముగ వ్రాసినాడు.

ఆ॥ ప్రాణికోటికెల్ల బంధంబు మోక్షంబు
చేరుటకును మనషు కారణంబు
విషయ సంగిమైన విను బంధకారి ని
ర్విషయమైన ముక్తి విభవకారి॥

అదియునుగాక శ్రీమన్నారాయణు
స్థూలరూపమెట్లు వర్ణించి చెప్పెనో గనుము.

సీ॥ శరదిందు చంద్రిక స్మేరముఖాబ్జ ప్రసన్నాస్య
దొడ్డ కెందమ్మి కలికోయువాని
నతికమ్ర గల్లభాగాభోగ వాలాఘ్న
మకరాంక రత్న కర్ణికలవాని
గాంబవోద్గ్ర చ్ఛిడంబన్నత శిరోధ
సీరపాలుపు మిచ్చు పేరురమువాని
నతవాభిముఖ నలినాయు శాంకోకగు
జానులంబి చతుర్భుజములవాని

గరి కరకరోరు, రుచిర జంఘానవోజ్జ
సమునబొందిన పద పల్లవములవాని
హైమానవసను కిరీట హారాంగదాది
కలితు శంఖ రథాంగాదు లెలరువాని.

# 12

# యామునాచార్య చరిత్రము.

యామునాచార్య చరిత్రము జ్ఞానసంబంధ
ముగు భక్తిని ప్రకటించును. యామునాచార్య

చరిత్ర కూర్పులో దేశకాలాదిపాత్రానుగుణముగ మార్పులు గావింపబడినది. అయినను కవనమే. మూలము [మూడవది వాసిష్ఠ వారి శ్రీమహాభక్త విజయము] అందు రామునకు 10 ఏండ్లలో శాస్త్రాదశ నిష్ణాతుండగునట్లు వర్ణితము. అతడు రాజసభలోనికి ప్రవేశించజేసిన దానిని గూర్చి. కాని దీనిలో యతనికి రాజదర్శనము రాజమహిషి ద్వారా కలిగినది. అదిగాక రాజు దీనిలో శైవుడు, విష్ణుపక్షపాతి శివుని పూజించి వారికే యగ్రహారము లిచ్చెను. విష్ణుభక్తులను తన కొలువుకూటమునకు రానివ్వడు వినువనిన నుండిపడుదు. విష్ణుభక్తుల నానావిధముల హింసించుచున్నాడు. ఆ మూలములో యేమాత్రము చెప్పబడలేదు. ఇది యంతయు శ్రీరాములు మార్పే. రాజు రాజమహిషులు చేసుకొన్న ప్రతిజ్ఞ లౌకికమైనగాని వాదములు భిన్నములు.'

మూలములో నిట్లుగలదు. రాజసభాస్థలిలో విద్వాంసు డాతని గనగాని "నీవు విద్వాంసుడవైనను బాలకుడవు. మాతో వాదింప శక్తి నీకు లేదు. గావున నీకు తోచిన మూడు లౌకిక

వాక్యములు పలుకుము. ఖండింపఁజాలను. లేదేని నేను పలికెదను నీవు ఖండింపు" మనెను. అందు లకు యామునుడు తానే

" నీ తల్లి గొడ్రాలు కాదు "

" ఈ రాజు సార్వభౌముడు "

" ఈ రాజమహిషి పతివ్రత " అనెను.

అందుల కా యాస్థాన విద్వాంసు లందఱును నిరుత్తరులైరి. ఇదియే మార్పు. ఇంటిలో కూడ రాజుకు కూరదెచ్చి యిచ్చుట తత్కారణమున నాతడు శ్రీరంగమునకు తిరుగుట కలదు. కాని దీనిలో శ్రీరంగము కేగుఘట్టమున 84 పద్యములు గల రాజనీతి ఘట్టము జొప్పించి నొప్పులనుప్పుల మెప్పించె. ఈతను ఈతడు వ్రాసిన గ్రంథములు 1. సిద్ధిత్రయము. 2. ఆగమప్రామాణ్యము. 3. పురుషనిర్ణయము. 4. చతుశ్శ్లోకి. 5. గీతార్థసంగ్రహము. 6. స్తోత్రరత్నము. 7. మాయావాద ఖండన. ఆముక్తమాల్యదలో యామునాచార్య ఘట్టము. 250 పద్యములతో విరాజిల్లుచున్నది. దీందులో రాజనీతియను 84 పద్యములు గలవు.

ఈ రాజనీతి రెండు మాటలలో జెప్పి ముగించిన బాగుండెనేట కాని యట్లు చేయక విపులీకరించుట యా నాటి పరిస్థితులకు ప్రతిబింబమ్మై యుండును. ఈ రాజనీతి కొంత సంక్షిప్తముగా యిచ్చట బొందు పరచుచున్నాను.

# 13

## రాజనీతి.

ఈ రాజనీతి ఘట్టము చాలా పెద్దది. 81 పద్యములు కలవు. రాజనీతిని వర్ణించుట నీతడే ప్రథముడు కాడు. ఈ రాజనీతిని రుక్మాంగద చరిత్రలో, భారతము శాంతి పర్వములో, కళాపూర్ణోదయములో కాదంబరిలో పంచతంత్రములో, శకుంతలా పరిణయములో గల సద్గ్రంథములలో సభి వర్ణింపబడియె. కాని యింత వివరముగా గాదు. సూక్ష్మీకరించి వర్ణించిరి. (ఇంత విడివిగా వర్ణించి రాజనీతిని వ్రాయుట కాంధ్రభోజునకు హేతువులు

లేకపోలేదు. మొకటి దేమన యాతడు వర్ణనాంశైచి త్రియందు యపరబాణు డనిపించుకొన దలచినాడు. రెండవ హేతువేమనగా యా రాజనీతి నాడు శ్రీరాయాష్ట్రాగ్రభు డవలంబించి యా సూత్రముల ప్రకారము రాజ్య మేకచ్ఛత్రాధిపత్యముగ నేలెనని నొక్కి వక్కాణించుటకే. నిజము పరికింప శ్రీరాయ లొక్కడే 'నావిష్ణుః పృథివీపతిః' యను నా భాషణమును సార్థకముచేయుచు రాజ్యమేలినది శ్రీరాయలుచెప్పిన రాజనీతి కొంత శుక్రనీతి సారములో, భారతములో, భాగవత యిత్యాదులలో కలదు. శ్రీరాయల రాజనీతి నిట సంక్షిప్తముగ బొందు పఱచుచున్నాను.

ఎట్టి కష్టములనుండి యేనియు నీసుగొనక పాలింపుము. ప్రజాసంరక్షణమే రాజు భారము కావున ప్రజల కయ్యాలించి లాలించి పాలింపుము. రాజు ప్రజారంజకుడైన ప్రజలు రాజుమేలు కోరుదురు. అందువలన రాజునకేమి ప్రయోజన మనరాదు. అడవిగొల్లలు బోయలు లోనగు పాలెగాండ్రకు అడవిలో ఆజ్ఞచెల్లును. ఎట్లనగా వారు ఎవనికైన అభయమిచ్చినచో వానిచేతికి యంపకట్టైను

గాని నూతిపోగునుగాని గుప్తుగానిత్తురు. దానిఁగని వారి ప్రజలైన దొంగలు వానిని చెనకరు. అని ప్రసిద్ధి. అట్టివారికే యాజ్ఞయీవలె దుర్గములు నీ తృప్తియుఁ బ్రాహ్మణోత్తములకీవలెను. వారి మీఁద శత్రువులు వచ్చినను నిర్భయులై తెగ టాడ్పుటకు నీయనర్గళాఘ రాజ్యమువలన యీ దుర్గములందు వసించు సేనలు సమృద్ధిగా నుంచవలెను. దుర్గాధిపతులు బ్రాహ్మణులుండుటే శ్రేయము. ఎంత గొప్పవాడైనను వానికి క్రమ క్రమముగా వారి సంగతి గుత్తాటింగి వృద్ధికితెమ్ము. రాజు రాజ్యము చక్కగానుండ కోరెనేని నీచకుల జుని బోయులనడుమ జీవించువానిని, గురుశుశ్రూష చేయనివానిని, అసత్యవాదిని, అధర్మపరుని, పర దేశాగతుని తన దరి జేర్పరాదు. జాతిభ్రష్టుడైన బ్రాహ్మణుని దరిజేర్పరాదు. శుక్రనీతిసారము యిత్యాది రాజ్యాంగ గ్రంథములు చదివినవానిని మంత్రిగా ప్రతిభావంతుడగువాని నుంచుకోవలెను. అట్టి మంత్రి దొరకనిమొదల రాజు తనంతకు తానే రాజనీతిప్రకారం బనుసరించి పనులు చేసుకోవలెను. ఒక దొర చేయవలసిన గొప్ప కార్యమును పలువురు దొరలను నియమించుట మంచిది. ఆ పలువురలో

వారి వారి యోగ్యతలు వుండదు గావున హింసింతురు. తగ్గించినచో దుఃఖింతురు. గొప్పవని యేదియేనియు వున్న యిది పలువురు గలిసినగాని పూర్తి గాదు. కావున దొరలను వశీకరణము జేసుకొనుటకు హేరాళముగ ధనము నీయుదురు. రాజు మంచి యమాత్యుల సంగ్రహించికొనవలె. తగిన మంత్రి తమకులేని రాజ్యంబు గాలిలోని దీపకళికవంటిది.

రాజు బ్రాహ్మణుని గొప్ప యధికారమందు నియమింపవలె. అట్లొనర్చుటచే మేలొందును. రాజునకార్జింపవలసిన యధికారము దేవాలయ ధనార్జనాధికార మొకనికే యీయకూడదు. ఇద్దరికి పై యధికారములు వేఱువేఱుగా యియ్యన్. రాజు దేశమును స్వాధీనముచేసుకొని సిరప యారాజ్యము కాపాడుకొని యచ్చటచ్చటి శత్రువుల నిగ్రహింపవలెను. కొండెగాని, అప్రజ్ఞావాదిని దరిజేర్పక జాగరూకుడవై మెలంగుము. చోరశేషముగాను సాంద్రారణ్యములందు నివసించుచు రాష్ట్రపీడ చేయు కిరాతకుల నివానము తాత్కాలికముగా పరాయిశూరుల కొనగుము. వారిద్దఱు యెట్లు కీచులాడినను నీకు మంచిదే. లోకులకు చెంచులకు నడవి మనుష్యులకు స్వల్పములోనే స్నేహద్వేష

ములు కలుగును గావున జాగరూకుడవై వర్తిల
వలెను. ఉత్తమాశ్వమును, ఉత్తమ గజమును
యాప్తయోధునకే నీయవలెను. అతడు నీ సేవకే
వాటిని వినియోగించును. ఒకడొకనిపనిని సరిగా
కనిపెట్టి సభలో తెలుపగా వానిమీది ద్వేషముచే
మఱియొకడు కాదనెనేని యా జాడను కనిపెట్టి
యా యిరువురి పలుకుల నిషేధింపక సంభావించి
పిమ్మట యా మొదటివాడు చెప్పినదే గ్రహించిన
మేలగును. దుష్ట సచివులు సేయు దుండగముల కను
జాగరూకుడై ఱేడు మెలంగవలెను. రాజు యెప్పు
డును సేనను తన చేతిలో నుంచుకొనవలెను. జీవన
భంగముచేయక తే డధికారులతో చరింపవలె.
రాజెప్పుడును బలముల తన చేతిలో నుంచుకొనుటే
శ్రేయస్కరము. జీవనభంగము చేయక నీ కొలువు
వారలను గాపాడుము. ఇక్కట్టులో నెవడు చెరుపు
సేయ ప్రయత్నించునో వానిని నీకు పిలక దొరిక
తదుపరి శిక్షింపక వాని సిరిమాత్రము గైకొనిన
కోరలు పీకిన పామువలె కీడుచేయకనుండును.
దేశ మెంత విస్తీర్ణమైన నంత ఆదాయ మెక్కువ.
ఆ యాదాయమునకుగాను యెంతచిన్న భూభాగ
మందైనను జలాధారముల నిర్మించి పంటకాల్వలు

త్రవ్వింపవలెను. పేదలకు పన్ను తగ్గింపవలెను. అట్లయిన నాదాయము బాగుగవచ్చును. నష్టపడి సేద్యములు చేయలేక వెడలిపోవువారల కుయ్యాలించి లాలించి పాలింపుము. వారికి తగు సాయమొనర్పుము. రాజు తన యాదాయము నాల్గుపాళ్లుగాజేసి యందు స్వానుభవమున కొకభాగమును, చతురంగబల రక్షణ శిక్షణార్థము రెండుపాళ్లు, భండారము నిండుట కొకపాలుగా ధనమంత విని యోగింపవలెను. దొంగ దొరకినవెంటనే దండింపుము. శిక్షించుటలో నుపేక్షచేసిన రాజుకే మోసము వాటిల్లును. రాజెప్పుడు నీతిమార్గము వదలకూడదు. ఎఱుగవలసిన విషయములన్నియు మాప్రాతికవంతులా నెఱుగవలెను. మిగిలిన నాలునవంతు యాప్తమిత్రబృందములవల్ల తెలుసుకోవలెను. తన మతమే జరుగవలెనని దురభిమానమొందక యాపదలందు పరాధీనుడు యాతడు చిరకాలము రాజ్యమేలును. రాజు కేవలము సుఖాస్వాదలోలుడు కాగూడదు. నొకవేళ నట్లయిన భూరుహాగ్రముమీద యుచ్ఛృంఖల్లంబు నిద్రించుగతి మెలంగవలె. జడదారులకు, సన్యాసుల గుణములకు మెచ్చి యగ్రహారము లీకుము. ఇచ్చిన వారు బ్రహ్మ

చర్యవ్రతము చక్కగ పాలింపక చెడిపోదురు. అప
రాధులను మూడుమార్లు క్షమింపవలెను. అపా
యము కల్గించెడు వధ్యుని తప్పక శిక్షింపుము.
రాజు తన కొలువుకూటమందలి వీరులుపల్కు
శూరాలాపములు వినవలె, వినినచో వారి కుత్సా
హము గల్గును లేకున్న క్షీణించును. రాజు గుఱ్ఱ
ముల, యేనుగుల, రత్న చందన మౌక్తికాదుల
పెంచినటుల వర్తకమును పెంచి రేవులయందు దిగుమ
తికి సౌకర్యములు కలిగింపవలెను. ఆగంతకులొ
చ్చిన వారిని తగురీతి గౌరవింపవలెను. పరరాజు
బలవంతుడాయెనా యాతని సత్కారముల స్వీక
రింపవలె లేక అబలుడైన జయింపవలెను. రాజు
పలువిధముల తన రాజ్యమందలి కంటకుల వెదకి
నిర్మూలించి సుఖమున నుండగావలె. త్రివిధోత్పా
దము లొదవిన తచ్ఛాంతికై రాజు బ్రాహ్మణులకు
భోజనములు, దేవతలకు పూజలు, అగ్నికి హోమ
ములు చేయుటకుగాను ద్రవ్యము వినియోగించవ
లెను. రాజు తన గొప్ప యధికారులయందును,
చోరులయందును నొకరిమీద నొకరికి పోటీలు
పెట్టవలెను. దానివలన వానిగుట్టు వీడు వీనిగుట్టు
వాడు బయలుపెట్టుచుందురు. దానివలన రాజ్యము

సుఖముగనుండును. ఎల్లయరులమీదికి రాజు తాను స్వయముగా పోగూడదు. అందువలన తనకు విశ్రాంతిగా తనకుమాఱుగా దండెత్తిపోవుటకొక దొర నేర్పరచుకొనవలెను. ఆ దొర కొక దుర్గము భూమి నిమ్ము. అట్టి యధికారము బ్రాహ్మణునకే యీవలయును. నీ దేశపడవుల వృద్ధిచేయించుము. తత్కాంతారమధ్యంబుననుండు దొంగలను శిక్షింపుము. అడవిలో దుర్గమప్రదేశమందుండు మన్నెగాండ్రతో చెలిమి పాటించియుండుట మంచిది. వారు మన కవసరమగునప్పుడు సాయము కై వత్తురు. క్రొత్త యధికారికి మంత్రాలోచన యివ్వరాదు. మంత్రము బయలుచేసిన యీడో[illegible]యు చెడును. రాజు తన మేలుకోరువారలకు, [illegible]ద్వాంసులకు, ఛాందసులకు దుర్గములొసంగి వారి [illegible]గమున కగునట్టి ధనము ధారాళముగ నివ్వవ[illegible]ను. రాజు కాలానుసారముగ వైరిని గెల్వవలెను కాని ప్రతిజ్ఞ చేయరాదు. రాజు తన హితుడగు [illegible]రసంగతి చారులవల్ల తెలిసికొనుచుండవలెను. స్వర్ణాది లోహముల గను లెక్కడనున్నవో తెలిసికొని వాటిని కాపాడవలె. రాజుల దినచర్య యిట్లుండవలెను. ప్రాతఃకాలమున కార్తాంతికుల

బ్రాహ్మణోత్తములు దర్శింపవలె. ఝాముప్రొద్దెక్కి-
నంత యార్థికపరిస్థితుల నెఱుంగవలెను. ఆదాయ
వ్యయములగూర్చి మంత్రాలోచన చేయవలె.
వ్యాయామము, మల్లవిద్య, వేటకాండ్ర శాజ్ఞలు
యిత్యాదు లానంగుట. మాధ్యాహ్నము దేవతా
ర్చన సజ్జనసల్లాపము. భోజనానంతరము కవి
విదూషకాలాపములు. నాలవజామున చారులకు
దర్శనము. రాత్రి ప్రేయసితో సుఖించుట.
వైద్యులు, కార్తాంతికులు, విద్వాంసులు, కవులు,
పురోహితులు, రాజుకు హితులు వారలు దుర్విధ
ములు చరింపకుండ కాపాడవలెను. అనగా తనకు
వ్యతిరేకము గాకుండ హవ్యములకన్న కవ్యములే
సూక్ష్మదర్శులు అగుటచే వేదాధ్యయన సదాచార
చాంద్రాయణాది వ్రతములచే శాంతచిత్తులయిన
వైష్ణవులకు శ్రాద్ధదేయములనిచ్చిన పితృదేవతలకు
గతులు గల్పింపుము. రాజుచేయు షోడశమహా
దానములు బ్రాహ్మణ పోషణమునకు తనయొక్క-
పగతశ్ర జ్ఞానమున క్షేమమున కనుగుణముగా
వర్తించుచు రాజు తన పాపముల మాయుటకై
రాజ్యాంతమునగల్గు నరకమును తప్పించుటకై
శ్రీమన్నారాయణుని ప్రార్థింపుము. రాజు పద్ర

షోపేతముగు భోజనము గావింపవలె. ఆకలి లేనిది భుజింపకూడదు. అట్లయిన వాము వాటరు వాడు నవశ్యకత కల్గును. రాజాజ్ఞలుడై యుండుటకు యొక మణిని ధరింపవలెను. రాజు వారవారము వేలు గై నేతచే వెలుగుచుండవలెను. వేయేల రాజు యన్న నావిష్ణుః పృథ్వీపతిః రాజ్యమేల చేయువలె పాపములేల సంపాదింపవలెనని వెనుదీయుక శక్తివం చనలేక రాజు పాపములుచేయకుండ రాజ్యమేల వలెను.

యామునాచార్య ఘుట్టముంతయు రసవత్తరము, ప్రశంసనాతీతము.

అందు కుదాహరణములు:— పాండ్యరాజు రాణి యామునుని సభకురమ్మని చెప్పినందులకు యామెపడిన తత్తరపాటు నెట్లు వర్ణించెనో తిలకింపుడు.

తే. గ్రీష్మసమయ నిరుత్సాహ కేకిరమణి
నవఘనధ్వని కలరుచందమున నలరి
యేకతపు నర్మగోష్ఠి బ్రాణేశుతోడ
సలని విధ మెఱిగింప నిట్టట్టుపడుచు.

అదియునుగాక రాజు యామునునిగాంచి యడిగిన విధమును గనుడు.

గీ॥ సంగతియె యోయి యనుచుంత సింగరాద్రి
తన్నె గ్రిన్నయు వాదంబు తరమె నీకు
నోడితేనియు బట్టి మొట్లో యనంగ
లింగమును గట్టుకుడుగ మెటింగికొదువు.

అదియునుగాక రాజు భట్టునితో చేసిన ప్రతిజ్ఞ యెంత రసవత్తరముగ గంభీరముగ వర్ణించెనో గనుడు.

క. అస్మన్మతస్థుఁడోడిన
భస్మము రుద్రాక్షములను బాసి యతని చే
విస్మయముగ దప్తముర
ఘస్మర చక్రాంకితుండగా గలవాడ౯.

తే. ఉవిద యీ నీదు విద్వాంసు డోడెనేని
నీకు నతఃకినన్న పూనిక యొకున్న
నొప్పితిమి దేవర్తానతి దప్పకున్న
జాలుమతి పంచభూతముల్ సాక్షిగాగ.

# 14

# ఆముక్తమాల్యదా చరిత్రము.

ఇదియే గ్రంథములోని కెల్లను శృంగార రస ప్రధాన ఘట్టము. కాని ఈ శృంగార మనురాగ పూరితమైన భక్తి ఇదియే పరమ పవిత్రము. శ్రీ రాయలు కూడ శ్రీనాధునివలెనే యీమె సౌందర్యమును 48 పద్యములలో వర్ణించినాడు. ఆనాడు రుక్మిణీదేవి విరహ వేదన బడలేదా! ఎప్పుడు చెలులకు మీరు పాడిన హాంచందములే పాడి గడలుప వచ్చునని యడుగుచుండును. ఈమె విరహవేదనను ప్రబంధ నాయికలవలె యెంత మనోహరముగ వర్ణించెనో గ్రంథపఠనమువల్ల గనుడు. నైషధకారుడు నలుని విరహము వర్ణించుచు వ్రాసిన సీసపద్యము వలెనే శ్రీ రాయలు కూడ నొక సీసపద్యమే వ్రాసినాడు.

శ్రీ రాయలు :—

**సీ.** నఖముఖోజ్ఝిత పరాఙ్ముఖముక్త బాష్పాంబు
పటిమ దీపపు చిటపటలు దేలుప

బోదినుపాంశూత్క్షిప్త పూత్కృత్కృతు ల్కృశోమళ్ళ
పార్శ్వ ముహుఃప్రకంపనములు దెలుప
నోదవెడు గాద్గద్య మదరుపాటున బల్క
రింప బుట్టెడు కేకరింత దెలుప
వలవంత నిసువుకాంతల వృట్టు దూషించు
కారణంబులు తొంటి కథలుదెలుప

గీ. వలత బానుపుపై బొరలాట తెలుప
దెగువ లోలోననే నవ్వు నగవుదెలుప
గలక మామిడి పనిలేని కసరుదెలుప
పొలతి దేలు నీయుస్కియో పులుగు కాదె.

శ్రీనాథుడిది పద్యము—"జాగరోద్భూత" శృం—నై. ౧—౮౬. ఆదియగునుగాక యింకొక పద్యము గనుడు. ఇది శ్రీరాయల యుపజ్ఞతివమాన భావనాపటిమను వ్యక్తము చేయగలదు.

మ. తలిరుంగైదువు జోదునానతి వ
ధూ ధైర్యంపు బెన్గోటగం
దళితా హార్మ్యఖయంత్రకారు డలు
కన్నానాటికిం ద్రెళ్ల గో

మల మార్తాండ కురిచి దీపకళి
కోపమ్మంజూడియే యుందళ
ద్దళ పాథోరుహ లోహానాళ కుహ
రోద్యచ్ఛంచరికాళిమ్మముల్.

దీని భావము:—

ఆమెకు సూర్యోదయము లందు దమ్మికొలంకు లోని సూర్యకిరణములు నిగుడుటయు, ఆ తమ్ములు వికసించుటయు, వానినుండి మత్తభృంగములు బయలువెడలుటయు జూడగా వలరాజు నాసతిచే లేకువయను ఫిరంగివాడు ఆమె ధైర్యమనెడి పెన్కోటనుగూల్ప ప్రతిదినమును కోపముతో సూర్యుని కిరణమను సన్నని దివ్వె మొగ్గను తన చేతిలో ఆ తామరలనెడి ఫిరంగుల చెవులకంటించి అందుండి ఆ తుమ్మెదలనెడి యినుపగుండులను ప్రయోగించుచుండెనా యనునట్లుండెను. చూచితిరా భావమెంత లలితముగా గాంభీర్యముగా నిమిడియున్నదో. ఇట్టి కొంచము కూత ఘనమనునట్లు పద్యము 80 అక్షరములైనను యెంత భావ మిమిడియున్నదో, ఈ ఘట్టముకూడ 160 పద్యములు గలది కాని

ఆముక్తమాల్యద జననము, విరహమంత 96 పద్య
ములే. మఱల వసంతఋతువు ఆముక్తమాల్యదను
వేపుక తినుటకు బయలుదేరింది ఇందు వసంతకాల
మును వర్ణించుచు నొక మహాద్భుత పద్యమొక్కటి
రచించినాడు. దాని భావ మెంత గాంభీర్యముగ
నున్నదో నొక్కసారి తిలకింపుడు.

మ. మదనస్యందనతాస్వవృత్తి దెలి
పెం బాందీరభూభృద్వల
న్మృదువాతం బలి పక్వపాదపల
తా వృంతావళీ మూలరం
ధ్రదళత్పంకజ కర్ణికాగణ హా
రిదాగ్రీభంగ భాభాసుర
చ్ఛదనచ్ఛద్మ నివర్తి కాంచనక
నచ్ఛత్రచ్ఛటాచిత్కృతిన్.

ఇట్లు కృష్ణరాయల వర్ణనా బాహుళ్యమును
పాఠకులు గమనింతురుగాక. శ్రీమన్నారాయ
ణుడే యాముక్తమాల్యద వయోరూపలావణ్యా
దులజూడ యాతని మనోప్రపత్తి యెట్లున్నదో
కవి యెట్లువర్ణించెనో గనుడు.

సీ. దీని చూపులు పెక్కు గానెకా సిరిపట్టి
కిని బోరబిరుదు డెక్కెంబుగలిగె
దీని కౌనల్లాడగానెకా గర్వించి
యుర్వీశ పుత్రునకు గాలూదగలిగె
దీని పాలిండ్లుబ్బగానెకా రతిచేతి
కిన్నెరమ్రోతకు వన్నెగలిగె
దీని మోము ప్వారగానెకా వాణి రా
యంచలేమకు గులాయంబుగలిగె

దీని పెన్నెఱులేపారగానెకా ప్ర
పోషితమయూరికి విరాలిపొందుగలిగె
దీని యడుగులు రంజిల్లగానెకా పి
పాసబసు తేటులకు మెట్టుపంటకలిగె.

ఈమెను గాంచి కాముకుడివలె మోహించి కామించి ప్రేమించి పెండ్లి కాకమునుపే మైక్యము గావించుకొన్నాడు. ఎంత అన్యాయము, అయినను పరమేశ్వరున కేమితప్పు. ఆమె యాతనికి పూర్వ జన్మమందు భార్యయేకదా! అదియునుగాక వివాహము కాకమునుపే వలచి వివాహమాడి నాడు. నేటివలె కొన్నిరోజులు కాపురము చేసిన

తర్వాత దాని జీవితము పాడుచేయుట. ఈ పని చేయనందుకు విష్ణుదివ్యాజ్ఞచే వాళ్లకు పాలయినాడు భగవంతుడు. మామ లీలాటించెనే అల్లుణ్ణి కొట్టుట నాటకమందియే యున్నట్లు గన్పట్టెడిని మా మామవలె.

# 15

# చండాల బ్రహ్మరాక్షస సంవాదము

మూలము—వరాహపురాణము.

ఈ చండాల బ్రహ్మరాక్షస సంవాదము బ్రహ్మరాక్షసుని మూఢభక్తి తెలుపుటకే వ్రాయబడినది. దీనికి మూలము వరాహపురాణమునుండి గ్రహింపబడినది. అందు పలుబడినార్గవ సర్గలో గలదు. వరాహపురాణాంతర్గతమగు బ్రహ్మరాక్షస సంవాద మొక్కడ, విష్ణుభక్తి ప్రాముఖ్యమయిన గ్రంథరాజమొక్కడ. అనగా పెక్కుచిక్కులు

యుక్తిప్రత్యుక్తి చేయుచున్నవి. ఈ ఘట్టమును యాత్వాత్మ్యము యుష్మితిమూర కవితాప్రతిభ గనబరచినాడు. మాలదాసరి బ్రహ్మరాక్షసుని రాక్షసులు అసురులౌగా అని చెప్పెను. అంతట నా బ్రహ్మరాక్షసుండు ఓరోరి మాలంగి మేము మాంసభక్షకులైన తప్పేమియు లేదు. నీవును అగ్ని భక్షింతువు గాదా! అగ్ని సర్వభక్షకుడుగదా! కావున మేము చేయునదేమి తప్పుగాదని బలుకు టెంత గమ్యముగానున్నదో పఠింపుడు.

మ. నిలు మోహాంధము మాను విప్రహతులను
చుమీ నీవంటివార లుర్విదా
కులపూతాత్ములు గారటంటె ప్రతి
పక్షోన్మాంసము గ్రోలు చున్
జ్వలనుండంటక నొందు నిన్నడిగ
దన్ సర్వాశిగాడా యతం
డిలదన్యాయము చాలు మాను నఘ
మే వృత్తానుచారంబికన్.

దీనిని విని మాలదాసరి మాతంగినిమాచి నేను ప్రతిదినము "సఖ్యంసాప్తపదీన మన్మంసమిధ

ప్రాజ్ఞస్య" యను వ్రత మాచరించుచున్నాను. అందుకే నజ్ఞయిమ్ము. తరువాత నీ శాహారం మైద నని చెప్పినతర్వాత యూత డంబుల కిత్యాగోనిన తర్వాత యూతడునుపోయి తన కార్యమును నిర్వ ర్తించి దుంటిసిలో గట్టనెను. బ్రహ్మరాక్షసుడు వాలదాసరితో చెప్పినదాసిస గినుడు.

శా. ఈ సర్గం సహా దేవ దానవనుహీం
భూ స్నాని వాచాలప
శ్రీ సర్వస్వము నే నెదన్యాకృతులం
జెప్పండు న్ఘోంపూ
నీ సత్యంబురక్షితా తమలు నెం
తే వృద్ధై నుంటనే
నా సత్యంబిక నిన్ను బోలె గృతసం
ధా ధూర్వహుల్లేమికీ.

ఈతని వర్ణనలుగూర్చి యొక్క మాట (ఈతడు వర్ణనలందు భానుస కేమియు తీసిపోడు. "కాంచెనై (ష్టవ)" యిత్యాదు లుదాహృతములే కాన దాన యాతని వర్ణనాచతుర వ్యక్తమగును. అయినను యింకొక పద్య ముదహరించి పూర్తిచే తును. సోమశర్మ యైనవిధము,

సీ. స్నిగ్ధత్రిభాగముండిన శిగశిఖతోడ
హేమ ధవళోపవీతములతోడ
బుణ్యపద్ద్వ్రాతి యోర్ధ్వపుండ్రవల్లులతోడ
దులసికాబ్జప్రసవావళులతోడ
గాఁచిన కటిసూత్ర కాషాయయుగితోడ
జలపూర్ణ శుభ కమండలువుతోడ
బాణిస్థ దివ్యప్రబంధ సంపుటితోడ
నుత్తర వాక్యాప్యకోక్తితోడ
బసిడి జిగితోడ బ్రహ్మవర్చసము వొల్చు
భాగవత లక్ష్మితో ధూమపటలినుండి
వెడలు శిఖివోలె సస్మ్రనువెడలి చూడ
చుండ వైష్ణవుడై నిల్చె సోమశర్మ.

ఇమ్మహా కవికంఠీరవము వర్ణనా బాహుళ్యమున దనసామానుడని చెప్పుచుంటిపగా, ఇతడు నాడు భోజనాదుల నుపయోగించుకొనెనే కూరలను, ఫలహారములను, బ్రాహ్మణులు అన్యాయముగ డబ్బు నెట్లుగడించిరో యెంత మనోహరముగ వర్ణించెనో యీ క్రింది పద్యము వ్యక్తపరచును. ఈ క్రిందిపద్య మానాటి భోజనమునందలి కూరగాయలనుకూడ నెట్లు వదలక వర్ణించినాడో గనుడు.

మ. గురుగుం బెంచలి దమ్మి లేదిగిర
పాకుం దింత్రిణీపల్లవో
త్కరముంగూడ బొరంటినూనియలు
తోఁ గట్టావి సిద్ధాడి కోఁ
గిరముల్ మెక్కి తిమింగలాల్పాలము
లోఁ గ్రేంక్ మెయు లాత్మకమే
కెరవుం గుంపటి మంచ మెక్కిరి ప్ర
భూత్వైకాస్తి రెడ్డిజ్జడిన్.

ఇట్లింకేని ఇమ్మహాకవి వర్ణనా బాహుళ్యమును వర్ణింపవచ్చునుగాని గ్రంథవిస్తరభీతిచే నాకతాళన్యాయముగా జెప్పి పాఠకులను మన్నలను గోరుచున్నాను.

# 16

# ఆముక్తమాల్యద-వర్ణనలు.

వర్ణనా వైచిత్రిలో శ్రీరాయలు గీర్వాణ కాదంబరి కర్తయగు భట్టబాణునికేమియు తీసి

పోడని వచించియుంటిని. అత డేవర్ణన చేసినను యెక్కువగా జేసెను. అది తన పాండిత్యప్రజ్ఞల ప్రాజ్ఞులకు తెల్పుటకే. ఇందలి మధురాపురవర్ణన, విల్లిబుత్తూరు వర్ణన, పుష్పలాలిక వర్ణన, ఋతు వర్ణన, రాజనీతి వర్ణన యే గ్రంథముయొక్క యెక్కువభాగము కాచేసినవి. గ్రంథము మొత్త ముపైన 870 పద్యములున్న 350 పైన వర్ణనలే కలవు. బాణుని కాదంబరి కథ రెండుమూడు దీర్ఘవాక్యములలో చెప్పవచ్చును కాని యాతని గ్రంథమం దంతేయు వర్ణనలతో పాండిత్య ప్రక ర్షలతో నిండియున్నది. ఆముక్తమందు శ్రీరాయలు దేవాలయమును, వైష్ణవులను, అతిథిసత్కార పూజావిధానమును, దక్షిణాంగనల చతుర పరిహాస విలాసోక్తుల, భాగవతోత్తముల దినచర్యలు, రాణి వాసపు కాంతల కార్యములు, వసంతఋతువున తుమ్మెదలుచేయు ధ్వనిని, చిగురించు పల్లవముల సుకుమారత, రాజుల చర్యలు, రాజనీతి ప్రకా రము, యుద్ధమునందు భక్షించెడి భక్ష్యభోజ్య చోష్య లేహ్యాదులను, యాస్థానములందు నిరంత రము జరిగెడు వాగ్వాద గరిమలను, భగవత్ సాక్షాత్కారమును, విష్ణుచిత్తుని భక్తిపారవశ్య

ప్రాధాన్యము, శైవమత నిరసనప్రకారమును, బ్రహ్మ
ణాక్షులపై నుండెడి నాటి గట్టి నమ్మకములను,
గాంగేలు కాంతులకై నొందెడి విరహవేదనలు,
లక్ష్మీకల్యాణములు, దుర్వ్యసనులైన బ్రాహ్మణులు
చేయు ఘోరకార్యములను, సర్వ దుర్వ్యధముల
గర్వాంధత్వమున వారు గడించునట్టి ధనము
లేఋంగు, వర్ణులకిచ్చి ధనమార్జించుట, శూద్రులు
యొక్కువ ముక్కువతో మత్స్యాది జలచరముల
భక్షించుట, మాన్యనుష్యముల నెమ్మరైన చోరు
లాభరణములు హరించు విద్యార్థులైన యౌవనమున
వారు పన్ను పన్నాగములు, మాతంగులుకూడ
శ్రీహరి కృపాకటాక్షవీక్షణకు పాత్రమగు విధమును,
రాజుల గర్వాంధత, నాడు జరుగు ఘోరరణముల
సంగతి, నొకని మేలుచూచి యొకరోక ఓర్వకుండ
యీర్ష్యాభావ సంపన్నులగుట, తమ్ముని రాజ్యము
కూడ తన రాజ్యము చాలక హరించుట మరల
యూతనివద్దకి కార్యార్థమై వెళ్లుట, విశిష్టాద్వైత
మత సిద్ధాంతమును, వైష్ణవమత ప్రాబల్యత,
బ్రాహ్మణులకున్న గౌరవము, యీస్థానములందు
వారికున్న స్థానము, విషయసుఖాస్వాదలోలుపత్వ
మున తమ్ము తమ నిర్వర్తించుకొను కార్యముల

షటించి యుక్తాయుక్త వివేక విచక్షణలేక సంతతము కాంతాజన సమాలింగిత సౌభాగ్యవంతులైన ప్రభువుల సంగతి, రాజులు "రాజానాం బహువల్లభాః" యను నాభాషణము సార్థకంబుచేయుట యిత్యాదు లాముక్తమాల్యదలో అచ్చుగ్రుద్దినట్లు నక్షింపబడినవి. ఉదాహరణములిచ్చిన గ్రంథము విస్తరముగును. అయినను కొన్నియిచ్చి వానిలోని విశేషాంశముల చర్చింపబోవుచున్నాను.

మ. అలపర్జన్యుడు కేకిపాత్రముల గుం
    పాడించుచో మేఘమం
డలపుర్ మద్దెళ గ్రుంగలేవగ మరి
    న్మార్దంగికుం డర్థి నా
త్తలరిన్ నేలకు వ్రాలుచున్నగయుచున్
    చారాడు నల్లుల్లజ
ల్లుల రెంగుచ్చులు నవ్యోఘారలును ద
    ల్లోతేంద్ర గోపంబులన్.

ఇది వర్షాకాలమునుగూర్చి వ్రాయబడిన పద్యము. దేవేంద్రుడు నెమళ్లనెడు పాత్రములను గుంపుగా నాట్యమాడించునప్పుడు మద్దెళగాడు మేఘమండలమనెడి మద్దెళను నటనానుసారముగా.

క్రిందికిని మీదికిని దించుచు ఎత్తుచును నుండగా ఆ మేఘమండలముతోఁగూడ క్రిందికి వచ్చినప్పుడు భూమికి చేరువుననుండి అతి పైకి బోయినప్పుడు భూమికి దవ్వుననుండియు మేఘమండలమునుండియో వాఁగిలుచుండు వర్ణధారలను వాని దుదియందుండెడి యూరుద్రఘురుగులును మృదంగము క్రిందికి వచ్చినను పైకిపోయినను మృదంగమునుండియే వ్రేలుచుండు తెల్లజాలరులును వాని తుదినుండెడి ముత్తెపు కుచ్చులుగా నొప్పుచుండినవి. చూచితిరా యెంత భావగభీరమో? ఇట్టివెన్నియో కలవు. ఈ రెండు పద్యములు వసంతకాలమందలి భృంగముల విలాసమును చిగురాకు వర్ణనను తెల్పును.

" మునువనల్దుమిటట్టి మంగాళ్ల ముకుళజో
డనల బీలిచి పసర్పోనిన విడచి "

"మరుదూష మలయూహి గరఘూస్వులను గళ
న్మనసి జరథపదాంజన కళికలు "

యను రెండు పద్యము లుదాహృతములు.

చిగురాకు వర్ణన.

సీ. ఙ్ఞానవశారక్త రాంకవమరగ్యాసీమ
ఘూది తాపణిమవల్ల్యురగునని

కోగ్గతి, తరుగరుత్మద్గగ్గణము క్రీ
డాహర్మ్యజీమూత రోహితంబు
నవమిళింద ప్రాహుబదాకని మంత్రణశోభ
నాక్షతపత్రిసతి వాయసనవిభక్త
పరభృతౌఘప్రాప్తపత్త్రిక మాలతీ
తాత్రిసాంమయూరవహార్ద్రిక్షుతజము

ప్రమద వనవన దేవతా సముదయాంగ
రాగ మిగజహరిజ్జగపాత్రిణశాణ
కషణ దళితదళ్ళుత సకాత్రింతకాంతి
ఘనమణిశిలాంక చిగురాకు గలయ మొలచె.

ఇట్లే గ్రంథమంతయు వర్ణనాప్రక్రియములతో నలరారుచున్నది. పురవర్ణన బాగుగగావించినాడు. అందు కుదాహరణము "లలితోద్యాన పరంపర" యను పద్యమే, షడృతు వర్ణన చేసినాడు. ఆ పద్య మిదివఱకే నుదహరించియున్నవాడను. విష్ణుచిత్తుడు వాదము గెల్చినతర్వాత సభామండలమున యక్షగంధర్వాదులు చూపు సంతస మభివర్ణించిన పద్యరాజమగు "అగ్రావాగ్వైబుధం" యిదివఱకే యుదాహృతము. గ్రీష్మఋతువును వర్ణించిన పద్యము "తెరగన్నల్" అను పద్యముకూడ నుదహ

ఁించినాను; యెక్కువగా వర్ణించినచేగాని దేశక్కెనను వైశిష్ట్యము రాదని తలంచి సంస్కృతాంధ్ర పదభూయిష్ఠమగు దీర్ఘ సమాసాలతోనింపి తనకు గల ప్రకృతిశాస్త్రగరిమ పాండితీ ప్రకర్ష యిత్యాదుల పండితప్రకాండులకును సాహిత్యాభిమానులకెల్లరకును తెల్లముచేసినాడు. ఈ గ్రంథమందలి కథనలన్నింటి సారస్యమును తెల్పగోరిన గ్రంథపరిసమే యత్నమును తోచెడిని.

ఆముక్తమాల్యదా వివాహము, ఆమె హరిలీలావిలాసాదులగాంచి సంతసమొందుట యిత్యాదులు బాగుగ వర్ణించినాడు. వివాహ సమయమున ప్రతి యంగ యంగమున శృంగారింపగబెట్టు శృంగారాభరణముల క్రమమునుగూడ తెలిపినాడు. భగవంతుడును, శ్రీమన్నారాయణుడునునగు శ్రీరంగేశ్వరుడుకూడ ఆముక్తమాల్యదా రూపసౌందర్య విలాస విభ్రమాదులగని మనంబు కలంగ పంచేషు విలుఁదలుఁదిత చిత్తుడగుచు లోపల నైక్యముగావించుకొని విష్ణుచిత్తుని యొక మాయానాటకమాడించి తుదకు నా చేడియను పెండ్లాడినాడు. ఈ విషయమును శ్రీ రాయ లెంతో అన

వద్యహృద్యగరిమతో సహృదయ హృదయంగమం బుగా వర్ణించినాడు.

శృంగార రసవర్ణన యితడు మానుకోలేదు. కొంత చేసినాడు. కాని యసభ్యశృంగారము చేయ లేదు. భక్తిభావమునుమాత్రమును అపర పోత నామాత్యునివలెనే నెలకొల్పి యచ్చటచ్చట జిలిబిలి పలుకులతోను, యచ్చటచ్చట అచ్చతెనుగు పదములతోను, అచ్చటచ్చట గీర్వాణాంధ్ర వాగ్గుంభనా గుంభోపేతములతోను నింపి విద్వచ్చక్రవర్తి యని యనిపించుకొన్నాడు. విద్వత్కవిశ్రేష్ఠు డెప్పటికిని విద్వత్కవిరాజకంఠీరవుడే! వర్ణనా వైశిష్ట్యమునందున యాతనిని బాణుడనిన తప్పేమి యులేదు. బాణుని అచ్ఛోదసరోవరవర్ణన శ్రీ రాయల వటవృక్షజవర్ణన రెండును పూర్తిగ సమా నముగు కవితాప్రతిభతో రచియింపబడినవి.

రాజుల నిత్యవృత్తికి.

"సౌఖశీయనిక భిషక్పూర్వకము కాల్య
వేళ గార్తాంతిక ద్విజులగోష్ఠి"

యను పద్య ముదాహృతము.

దొంగలతో పరిభాషలాడు సంగతి.

"పసలేదు నిలరోయి పాతకులారని
దేవాంగుధంబును బూవువాణు"

యను పద్య ముదాహృతము.

# 17

## కృష్ణరాయల ప్రతిభా విజ్ఞానములు

కృష్ణరాయలు బహుభాషా పండితుడు. దానివలన క్రొత్త క్రొత్త మాటలు గ్రంథములోన నిమిడ్చినాడు. ఈతడు వాడిన పదజాలము (శ్రీనాథుడు, రామకృష్ణుడు తప్ప) యింకెవ్వరును వాడలేదు. అరవజాతీయము, కన్నడపదములు యిత్యాదులు చాలా యీతని గ్రంథమునందు జీర్ణమైపోయినవి. కొన్నిటి యర్థము విచిత్రముగనున్నవి. మనమింతవరకెన్నడును వినని పదజాల మాతని కవనమందు పొదుగబడి వున్నది. కొన్ని

పదము లీతని సర్వంకషపాండిత్య మునకు ఫలములు
అవి యే పద్యమునం దిమిడ్చబడి వుండునుగాన
యవి చాలా తుక్కుముక్కల హుక్కుచిక్కు కల్గిం
చును. ఈ గ్రంథమందలి గరుడస్తుతిలోనిదొక
పద్యమగు "ఖన పత్ప్రయోధ్ధి వీక్ష్య రసాతలా
న్యోన్య" యను దానిలో కొన్ని పదములు గలవు.
పిండీకృతములు ఝంపాతే, ఇరమ్మదను లిత్యా
దులు. ఇంకను కొన్ని పదములు కలవు వాటి
యర్థస్థాపనకై నేటి పండితప్రకాండులు వాదవివా
దాలకు తర్జన భర్జనలకు పాలగుచున్నారు. ఇటీవల
పాడబ శబ్దార్థనిర్ణయమునకై నలుగురు పండితవరే
ణ్యులు వరుసగా నొకరొకరివి ఖండించుచు భార
తిలో వ్యాసముల ప్రకటించిరి. ఇందులో యేది
నిజమో తెలియరాకుండ వున్నది. దీనిలో లింగ
డంబైన యను పద్యమందు కస్తూరపునాభి యని
వాడినాడు. నాభియనగా యిచ్చట నాభి బిలము
గాదు. మొగముపై పెట్టుకొను కస్తూరిబొక్క
యంచే మనము తెలిసికొనవలెను. సంగతియెు
దూయి యనుమంత లింగకావు అని యింకొక చో
ప్రయోగించినాడు. అది కర్ణాటపదము. కాని దాని
యర్థ మిదమిత్థమని చెప్పుట యసంబద్ధ వాదనయగు

చున్నయది. ఇంకనులో యింకొక శబ్దము ఫీత్కార యని కలదు. ఈ ఫత్కార శబ్దార్థముయొక్క వస్తువ నొక్కినప్పుడు కలిగిన ధ్వనియని తెల్పవలసి వచ్చు చున్నది. ఇంకను కొన్ని మాటలు ప్రబంధయుగాం న్త్యాల నురకములు కన్పట్టుచున్నవి. దీనిలోనున్నంత జటిలపదభాగ మెక్కువ యెక్కడను లేదు. కృష్ణ రాయల సర్వంకషా పాండిత్యస్ఫోరకములని అరా లని వేదమువా రుదాహరించి యున్నారు.

ఇందులో దివాణము, తెండి, తృణత్రా యిత్యాదులు నాకు క్రొత్తగా యెన్నడువిననట్టివిగా గన్పట్టెడిని.

“సాయంకాలములం దదీశమురజిత్పద్మస్వ నద్ధ్వందః భీ” యను పద్య మెంత క్లిష్టముగనున్నదో గనుడు. దానికన్నను యెక్కువ పాండిత్యస్ఫోరక భరితముగ నున్నదని “స్యందనస్థిత” యను పద్యము దక్క వేఱొక్కటుండునని వేఱె నొక్కవక్కాణించ వలెనా ? ఇది యుచ్చారణకుకూడ నసాధ్యమై నల రారెడిని. ఇట్లు ప్రతిభావిజ్ఞాన ధురంధతతో వ్రాసిన శ్రీ రాయల ప్రతిభ తెలియుగ నెవరితరము.

అందులో నాబోటి జ్ఞానలవదుర్విదగ్ధుని కేమియర్థమగును. విద్వద్వరేణ్యులకే యర్థముకాక విసివి వేసారి యీ గ్రంథమును చూడకుండ యుండినపుడు అందుకే కాబోలు ఆంధ్ర ధ్వన్యాలోక గ్రంథకారగు శ్రీ వేదాల తిరువేంగళాచార్యులవారు వేదము వారికి దక్క దక్కొరులకు యర్థముకాదనియు తత్కావ్య రసామృతాస్వాదన మన కశక్యమని విచారపూర్వకముగ బల్కిరి.

## 18

## కావ్యప్రాశస్త్యము.

కావ్యప్రాశస్త్యమనగానే దానియొక్క భాషాకాఠిన్యమని యను ప్రశ్న కల్గుచున్నది. ఈ గ్రంథము నిస్సంశయము నిస్సందేహముగ అనయూన వాగ్గుంభనలతో నలరారుచున్నది. కాని యిట్లు వ్రాయుటకు కారణమేమని యడిగిన యది యానాటి యాచారమైయుండెను, పూర్వ ప్రబంధ

ములు సామాన్యముగ నెవ్వరికర్థమగును. అ
యసమాన వాగ్గుంభనాగుంభోపేతమగు రచనాచే
కావ్యకవిత్వయుగమం దాదరణీయముండినది. అప్పు
డున్న వారలు విద్యావంతులు, గీర్వాణాంధ్ర భాషలం
దసమాన పండితప్రకాండులు. ఈ నాడు సంస్కృత
మన్ననే భయము. ఏ వ్యావహారికమో వచ్చిన
జాలు. ఇట్లున్న పూర్వపు ప్రబంధము లెట్లు అర్థ
మగును. కర్మము చాలక యే పాఠ్యగ్రంథముగనో
చదువవలసివచ్చినప్పుడు నా గ్రంథమును నా గ్రంథ
కర్తను దానిని పాఠ్యగ్రంథముగా నిర్ణయించినవా
నిని తిట్టుట. ఈ గ్రంథ మంత కఠినముగ నుండు
టయే నేటి సాహిత్యాభిమాను లాదరింపకపోవుట.

గ్రంథము చదవనంతమాత్రాన దీనికి లోపమేమి? రత్నము నెఱుగని వారలు తక్కువ మూల్యము చెప్పిన దానివిలువ తగ్గునా? భాషాజ్ఞానము కావలసిన వారికి యిట్టి గ్రంథములు పఠించుటయే కర్తవ్యము. పూర్వకాలము (అనగా ప్రబంధకాలము) ప్రబంధాలన్నియు సిక్లిష్టమయియున్నవి. వసుచరిత్ర నిర్వక్రప్రౌఢితో వాగ్వైచిత్రితో నలరుట లేదా! నైషధము ప్రౌఢ దీర్ఘ సమాసపదములతో చెలంగుటలేదా!! పాండురంగమహాత్మ్యము

సమాన వాగ్గుంభనా గద్దితముగలేదా !!! కాశీఖం
డము సమాస జటిలముగలేదా !!!! ఇట్లుదాహరణ
ములు. కాని పై వానియందు కొంతశైలి మృదు
మధురముగ నున్నది. ఇది శ్రవణానందముగ లేదు.
అన్ని శ్రవణానందముగవున్న కటువుగ నేవియును
నుండవలదా ! ఈ గ్రంథము కృష్ణరాయల యప్రతి
మాన ప్రతిభావిజ్ఞానముల న్వ్యక్తపఱచుచున్నది.
సామాన్యముగ నిది ప్రాజ్ఞులు, రసజ్ఞులు పఠింపదగిన
గ్రంథము. కాని కొందఱికి నచ్చదు. దీని కర్తృత్వ
విషయము చర్చించుచో చాలవఱకు సాధ్యమౌను.
ఇంక దీనిని సావధానముగ చదువువా[illegible]ను. ఈ
గ్రంథము ప్రౌఢప్రబంధములలో నొకటిగా గావ
చ్చును. ప్రౌఢప్రబంధము లెవ్వియో ముందు
సందేహంబు డింపడ తెల్పియున్నాను. ప్రౌఢ
మనగా శైలియందా, పాకమందా, కవిత్వమందా,
వాగ్గుంభనలయందా, భావమందా యనిన యన్ని
టియందని చెప్పవలసివున్నది. కొందఱి కొందఱి
కవుల కొక్కొక్క దానిలో ప్రౌఢతనుజేర్చి కావ్య
మల్లుశక్తి గల్గియుండెనని కృష్ణరాయలుకూతురు
తెల్పియుండలేదా ! ఈ కావ్యము సర్వవిధముల
పండితజనాదరణీయమై యులరారుచున్నది. వేయేల

గీతా ప్రబంధము ప్రౌఢమగు నొక యుద్గ్రంథము. దానిని యీరోజు యెక్కువగా చదువకపోవుటచే దానికి ప్రాశస్త్యము పోవునా? 500 ఏండ్లనుండి యిప్పటివరకు నిల్చివున్నదనిన యిదియే యెంతదు గ్రంథరాజ ప్రాశస్త్యమును వేనోళ్ల జాటుచున్నది. దీనిలోకూడ చక్కని లోకోక్తులు గలవు. ఉదా.

1. కుంపట్లో తామరలంబోలె
2. పుట్ట మజ్జి నూతులుద్రవ్వ బేతాళముల్
3. మిన్నుమ్రింగిన గ్రుక్కవారిధికిం గొరతయే
4. పుణ్యమునకు కప్పురముపెట్టి వుప్పుగొనుట.

పైన పేర్కొంచినవిధమున నిక్కముగ ఈకావ్యరాజమునకుగల ప్రాధాన్య మప్రతిమానము గావున దీనిని యెల్లరును చదువుటొప్పు.

# 19

# ఆముక్తము-కాంతాసమ్మితమగు నీతి

ఆముక్తము నిస్సందేహముగ, నిశ్చయముగ యొక్క ప్రౌఢప్రబంధము. కావ్యప్రయోజనమును చెప్పుచు సంస్కృతాలంకారికులు కావ్యమునకు రెండు ప్రయోజనములని. ఒకటి పరనానందము, రెండవది కాంతాసమ్మితమైన నీతిని చెప్పుట. కీరములు నృపశాసనములు, సుహృద్విజ్ఞాపనములు పురాణాది గ్రంథములు, అంగనాజన విలాసాలాప భీలాసముప్రాదుర్భావములు కావ్యములు కర్తవ్యోపదేశవాదప్రక్రియలు, కావ్యమహిమల సమాసము అసాధారణము, అమేయము, అప్రతిమానము, అనన్యసాధారణము. ఇట్టిదే ఆముక్తము. ఈ గ్రంథమందెల్లెడలను నీతివెల్లి విరియుచున్నది. కాంతాసమ్మితయోపదేశయుజే యనగా ప్రేయసి తన ప్రియునకు యేమండి మీరు పోవద్దని ఘల్లు ఘల్లురను అందెల రావములతో చేతిగాజుల రావములతో చెక్కిలి నొక్కుచు చెప్పక చెప్పెడి నీతి. ఏ గ్రంథమైనను యొక్క నీతిబోధగా యుండుటకే వ్రాయబడును.

ఈ గ్రంథము ముఖ్యముగా భక్తిప్రబోధకమై వ్రాయబడినది. అతిథి సత్కారమును పరిచారము సేయుటకు, జాతిభ్రష్టులగు బ్రాహ్మణులకన్న జాతి చండాలుడేయని చెప్పుటకు అపరిమత్తులై స్వచ్ఛందముగ కాంతావిరహార్తులగుంది విషయసుఖాస్వాదలోలురగు ప్రభువులకు బుద్ధిసెప్పుటకు, వేదాంతమే ప్రశంసనీయము. నారాయణుని సాక్షాత్కారములేనిజన్మ వృథాయని తెల్పుటకు. అవివాహితకాంతలను బలవంతమున్న జేయరాదు. పరదారల నంటరాదను నీతిని బోధించుటకై, రాక్షసులు నిశ్చలభక్తి యొక్కటీవున్న వారేమిచేయజాలరని తెలుపుటకు, దేవతలను మెప్పించుటకై యజ్ఞయాగాదులు చేయనలెనని. భక్తియే ముక్తి, భక్తియే శక్తి తదితరయుక్తులన్నియు వ్యర్థములని సెప్పుటకు, వ్యావహారికము వ్యావహారికమను వాదములాడువారి బుద్ధి బగులగొట్టుటకే. ఉద్గ్రంథములు లేనికాలమున పరీక్షలకు పంసియగ్రంథముగానుండి చదువురాని బాలురకు భాషాజ్ఞానము కల్గించుటకు. పాండిత్యపరికర్ష సాహితీపటిమ యొక్క కావ్యములో తప్ప యింకొకదానిలో చూపుట సాహసిక్యమని తెల్పుటకు. తగుదీః

యుద్ధముచేయుమని నేము పోరాడుజాతులకు బోధిం
చుటకై, రాజులకు రాజనీతి తెలిసియుండుట
యనవశ్యకము. రాజకీయ వ్యవహారాదుల చక్క
పెట్టుకొనలేకచ్ఛత్రాధిపత్యముగ తగు యమాత్యా
చార్యుల సహాయముచేత సామ్రాజ్యము వైరి
రాజోరగవైనతేయుడై పండితజన కమలాకర
కమలాకరుడై యేలుమని, ఆంధ్ర భాషాభివృద్ధికి
పాటుబడుమని, - ఆంధ్ర సరస్వతిని మణుల నొకసారి
యలంకరించి శృంగారమైన కదంబమును గుచ్చి
యామె కంఠములో చంద్రహారములో వేయుమని
ఆముక్తమాల్యద కృతిని యు[illegible]ంచి కా[illegible]ంచు
చున్నది. ఆనాటినుండి [illegible] గౌరవ
ము[illegible] యుంత అభిమానము [illegible]లచేత
చనుచు[illegible]న్నదని దానిలోని నీతి [illegible]
క్షింపవలెనా! రాజులు కూడ కవులే. వారు
బండారాయూం బ్రూహిగా నుండరనుటకు అనురాగ
పూరితమైన భక్తి, మూఢభక్తి, జ్ఞానపూరితమగు
భక్తి యను త్రివిధమగు భక్తిలో నేదేని యొక్క
టుండినజాలని తెల్పుటకు, వివాహములు స్వక్రమ
పద్ధతిలో విప్రోత్తములచే వైదికరీతిలో జరిపింపమని
కామాతురులకు లజ్జాభయము లుండవని స్త్రీబుద్ధి

పతిశుశ్రూషయె, యెంత గొప్ప దేవుడైన స్త్రీ యుపాంగవీక్షణమునకు గురియేయని, ప్రకృతియే ప్రేమయని, ప్రేమశృంగారము లేనియెడల మానవుని జీవితము మనోరంజకముగ నుండదని గృహస్థాశ్రమమే యాశ్రమము లన్నింటిలోకల్ల ప్రశంసనీయమని, వేదాంత జ్ఞానము కల్గియుండుటయే పరమ శ్రీమంతమని తెల్పుచున్నది. చివరకు విష్ణు వొక్కడే దేవుడని యాతడే యెల్లర కుపాస్యుడని యాతడే శ్రీమన్నారాయణుడనెడి శ్రీరంగక్షేత్ర స్వామియే యనియు శ్రీరంగము దర్శించినంత మాత్రాన సర్వపాపములు పరిహారమగునని ఆ శ్రీరంగమే వైకుంఠమని గోదాదేవియే రత్నాకర రాజ్ఞియని తెల్పుటకు, ఇంక యెంతనీతిగావలె నీతిశతకము.

# 20

# పాత్రపోషణ.

## విష్ణుచిత్తుడు.

ఈతడు విష్ణుభక్తుడు. భగవంతుని భక్తిచే మనసులో బంధించిన మహానీయుడు. పూర్వజన్మ వాసనచే వేదాంతజ్ఞానము కలవాడు. న్యాయార్జిత విత్తమున యతిథిసత్కారపూజ చేయుచున్నాడు. ఆత్మస్తుతి, సాధుమతముగాదు గావున యతీథుల రావించి షడ్రసోపేతమగు భోజనముచే సంప్రీతి గావించియు నాస్తిశాకబహుతా నాస్తుష్ణతా కృపయా భోక్తవ్యమన్న భక్తాగ్రేసరుడు. నాగేంద్రశయాను దివ్యప్రబంధసంధాన ద్వారము లను నావతో సంసారసాగరమును దాటుచుండెను. పాండ్యునిసభకేగుమని భగవంతుడు పురికొల్పగా "స్వామీ నన్ను నితఃపురాపఠిత శాస్త్రగ్రంధ జాత్యంధునా రామక్ష్మాఖననక్రియా ఖనఖనిత్ర గ్రాహితోద్యత్కిణ స్తోమాస్నిగ్ధకరుణ" అని తన వృత్తిని చెప్పుకున్నాడు. ఈతనికి శ్రీహరి ప్రత్యక్ష మెప్పుడన్న యప్పుడే. వెదకుకొనన పనిలేదు.

ఈతనికి శ్రీమన్నారాయణుడు యామునాచార్య
చరిత్ర వినిపించినాడు. తనకీతని భక్తికిమెచ్చి
ఆముక్తమాల్యదను తనయగా నొసఁగి మరల
భార్యగా గైకొని తానితని కల్లుడైనాడు. విష్ణుచి
త్తునికథ యున్నకారణమున దీనికి విష్ణుచిత్తీయమను
నామము అన్వర్థాభిధానమైనది. ఈతడు
సంస్కృత భాగవతమునకు వ్యాఖ్య (భాష్యము)
వ్రాసినట్లు తెలియవచ్చుచున్నది. అదియును
బృందావనములో ప్రకటింపబడినదట. దీనిని
సారస్వతోపాసకులు గమనింతురుగాత.

## ఖాండిక్యుడు.

ఈతడు నిమివంశాలంకారుడగు నృపాల
నందనుడు. కేశిధ్వజుని తమ్ముఁడు. కర్మశూరుఁడు.
మొదట కేశిధ్వజు డోడించుటగాంచి "దుర్మత
గెడపెద న్యారంపుభల్లంబునన్" అని వచించి
నాడు. కాని యాతఁ డగుదెంచినదానికి నిమిత్తంబు
చిత్తంబునం దరసి శరణన్నవానిని చంపుట తప్పని
యాతనికి ప్రాయశ్చిత్తముచెప్పి (ప్రజలు చంపు
మనిసను చంపక) యాతని కృతార్థునిచేసి గురు
దక్షిణకై యాతడు వచ్చినప్పుడు రాజ్యముగోరు

మని ప్రజలు తెలిపినను కోరక సంసారసాగరమును దాటుమార్గమడిగి యాతనితో భావనాత్రయ స్వరూపమగు భగవంతునిజేరు మార్గము తెలిసి కొని విరాగియై తరించిన మహనీయుడు.

## కేశిధ్వజుడు.

ఈతడు ఖాండిక్యుని యోడించినవాడు. ఓడించియు శునకముని ఖాండిక్యునే ప్రాయశ్చిత్త మడుగుమనగా గర్వములేకపోయి మరల నతనినే అడిగినాడు. తుదకాతడు చంపిన క్రతుఫలము దక్కుననియు, చంపకున్న యాగము సఫలించునని యెట్లైన మంచిదేయని తలచి యాతన శాశ్రి యించినాడు. గురుదక్షిణ యిచ్చుటకై పోయి నాతడు సంసారసాగరమునుండి తరింపుమార్గ మడిగి నను యీర్ష్యలేక భావనాత్రయ స్వరూప ముపదే శించెను. తుదకు ఖాండిక్య కేశిధ్వజులు నిమివం శము పావనముచేసిరి.

## యామునాచార్యుడు.

ఈతడు బ్రహ్మచారి—విష్ణుభక్తుడు. అష్టాదశ విద్యలం దసమాన విశారదుడు. విష్ణువు యాదే

శానుసారము వైష్ణవమత ముద్ధరింపగవచ్చిన గుజ్జి. పాండ్య మహీపాలుని పట్టమహిషి వైష్ణవభక్తురాలని తెలిసికొని యామె సహాయమున పాండ్యుని సభాస్థలి సాత్రెంచి వైష్ణవమత స్థాపనజేసిన మహా సీయుడు. ఈతడిది జ్ఞానపూరితమగు భక్తి. రాజు సభలో విజయమొందిన తర్వాత రాజు చెల్లెలిని వివాహమాడి కేవల విషయసుఖాస్వాదలోలుడై కాలము గడుపుచుండె. తర్వాత కొంతకాలమునకు శ్రీ రంగేశ్వరుని పాదారవిందములు మోదంబుతో స్వప్నంబులోన వీక్షించి విరాగియై రాజ్యమును తన కుమారునకప్పగించి రాజనీతి బోధించి శ్రీరంగ మరిగి తరించిన భక్తపవరుడు.

## పాండ్యుని రాణి.

ఈమె పతివ్రత, విష్ణుభక్తురాలు. ఏకాదశీ వ్రతము నిష్ఠతో నాచరించుచుండెను. ఈమె శీలమును చక్కగా శ్రీరాములు "వింగడంబైనట్టి" అను పద్యంబున తెలపియున్నాడు. యామునాచార్యునికి సభాప్రవేశమున కవకాశమిచ్చిన భక్తురాలు ఈమెయే.

## రెండవ పాండ్యరాజు.

ఇతఁడు శివభక్తుఁడు. విష్ణుభక్తుల నాదరింపఁడు. శివభక్తులకే యగ్రహారముల నిచ్చును. భగిష్ఠులైనను శైవులను శిక్షింపఁడు. విష్ణుభక్తుల పరిహాసముచేయును. ఇతని దురంతం బింతింతయని చెప్ప నలవికాదు. తుదకు వైష్ణవుఁడై యామునికి తన చెల్లెలినిచ్చి వివాహాము చేసినాఁడు.

## మాల దాసరి.

ఈతఁడు మాతంగుఁడు. విష్ణుభక్తుఁడు. ప్రతిదినము మంగళకైశికిరాగమున కురుంగడిఁ పాడుచుండు భక్తశిరోమణి. భగవంతుని తీర్థప్రసాదములను ప్రతిదినము గ్రోలనిది యింటికిపోఁడు. ఇతఁడు తనకు నిర్దేశింపబడిన ధర్మమును తప్పక నాచరించుచుండేను. బ్రహ్మరాక్షసునితోఁగూడ భయములేక మాట్లాడి నాతని మెప్పించి యాతని చరితము విని యాతనినికూడ నొక భక్తునిగా జేసిన మహాపురుషుఁడు.

## బ్రహ్మ రాక్షసుఁడు.

ఈతనికి భగవంతునిపైనున్నది మూఢభక్తి. ఈతఁడుకూడ విద్వాంసుఁడై తార్కికుల ప్రాజ్ఞుల

పరిపాలించుచుండెను. సర్వదుర్గధముల గర్భములో ధనమార్జించి శ్రీమంతుడై దొంగలచే దోచుకొనబడి రాక్షసాకృతిబొందినవాడు. ఇతని నివాసస్థానము చోళభూమి. మరల మాలదాసరివచ్చి తనను భుజింపుమని అడిగినపుడు అతని భక్తికిమెచ్చి తన కౌగిటనుంచుక గారవించినాడు. నన్నవక్యము శ్రీహరి కటాక్షించునని తెలిపెను.

## ఆ ము క్త మా ల్య ద .

ఈమెయే కథానాయిక. దానచే ఈ గ్రంథమున కీ నామమునిడ్డినది. ఇట్లు పేరుపెట్టుట యందు భట్టారకుని యనుకరించినాడు. విష్ణుచిత్తునకు భగవత్ప్రసాదమున దొరకిన కూతురు.

ఆముక్తమాల్యద యనగా ఆముక్తమనగా ధరింపబడిన, మాల్యమనగా పూలదండను మాల్యమ ఇచ్చునది. దీనికిసరియైన నామము ద్రావిడభాషాపరముగ శూడికొడుత్తాళ్, ధరించునది. దానినే 3 దా శ్రీమన్నారాయణుందు శ్రీరాయలను తన హైగచేత ఆముక్తమాల్యద వ్రాసి ఆడది మాలధరించివేసిన కొడుక తీర్పుమన్నాడు. ఈమె చక్కనిది.

యవ్వనము రాగానే లక్ష్మీకల్యాణములు జూచుచు తానా శ్రీహరిని నాథునిగా బడయుటెన్నడో యని నిట్టూర్పులూరుచు తన జనకుడు చేసిన మాలికలు తాను ధరించి నీళ్ళలో ప్రతిబింబమీక్షించి మురియుచు తుదకాతనినే వరించినది. ఈమెది అనురాగభరితమైన భక్తి. ఈ ప్రేమయే నిత్యము శాశ్వతము. దివ్యము నిర్మలమైనది. మానవ ప్రేమలకన్న పెక్కురెట్లు శ్రేష్ఠమైనది.

## శ్రీమన్నారాయణుడు.

ఈతడే యీ గ్రంథపాత్రలకు సర్వాధికారి. సర్వం విష్ణుమయమ్ జగత్ అను నాభాషణము నీ గ్రంథమందు ప్రతిపద సార్థకము గాంచినది. గోదాదేవియగు ఆముక్తమాల్యద తనయొద్ద నిలిచి యుండ ఆమె త్రిభువన మోహితమైన రూపవిలాస విభ్రమాది సౌశీల్యంబుల మనంబున ముదంబు గొంది పంచేషు విలుంతలుంచక మనస్కుడై యైక్య మొసరించుకొనియెను.

# 21

## గ్రంథ దోషములు.

ప్రతి గ్రంథమందును దోషము లుండకపోవు. ఎవ్వడును సర్వజ్ఞుడు కాడు. ఈ గ్రంథము వ్రాసిన రాజు కావున కొన్ని తప్పు లుండకపోవు. అట్లయినను శ్రీహరిని మెప్పింప తనదే సత్కవిత యని నడిపియున్నాడు. దీనిలో వ్యాకరణ దోషములు మొదటి దోషములు. స్వార్థేకార సంధి, ఇత్వసంధి, అత్వసంధి యిత్యాదులు సంధి దోషములు. సాహిత్యతత్త్వవేత్తలు ప్రసాద రాహిత్యము శ్రుతికటుత్వదోషములకు అకాండప్రకాశన కారక మాముక్త మార్యాద యని నుడివియున్నారు. ప్రసాద రాహిత్యమున్నది నిజమేకాని దానిని యొక దోషముగా పరిగణింప కూడదు. కొందరు కవులు నారికేళపాకములో రచియింతురు, కొందరు ద్రాక్షాపాకములో ముక్కుతిమ్మనవలె ముద్దు ముద్దులొలుకు బిలిబిలి పలుకు లల్లగ వ్రాయుదురు. ప్రసాదగుణము యీ గ్రంథమందు స్థాలీపులాక న్యాయముగా నున్నది. ఈ విషయములో వీరు

నగర మహారాజావారి సంస్కృత కళాశాలాంధ్రో పన్యాసకుడగు మేడేపల్లి వేంకటరమణాచార్యులు శ్రీరాయల ఆముక్త మంతే యు నోజోగుణ భూయిష్ఠమనిరి. కాని వారనిన దానిలో మూడు భాగములు సరియని ఒప్పుకొనక తప్పదు.

ఈ గ్రంథము వినువారలకు కటువుగా నుండును. ఏలనన పదజాల మావిధమైనది ఉపయోగింప బడినది. శ్రీరాయలు తన పాండిత్యప్రకర్ష కర్ణకఠోరమగు పదములతో చెప్పి పద్యములల్లెన కాని తన గ్రంథమునకు గౌరము రాదని యెంచెను. ఈ గ్రంథశైలినే శ్రీహర్షునిసూక్తి చెల్లునని మొదటనే వచించితిని. శ్రుతికటుత్వముకూడ నొకదోషముకాదు. అట్లయిన పాండురంగ మహాత్మ్యమునందీ దోషములు లేవా! ఈ గ్రంథము చదివిన శిరో వేదన కలుగుననుట నిస్సందేహము, నిస్సంశయము. కొన్ని పద్యములు మనము సరిగా నుచ్చరింపనుకూడ నుచ్చరింపలేము. శ్రుతికటుత్వమున కుదాహరణము లసంఖ్యాకములు. ఈ గ్రంథమునం దొక పద్యమున్నది. అది దశావతార స్తవము కానిది. శ్రీనాథుడు కాశీఖండములోని "దోర్దండ"

(ఇదివరకే యుదాహృతము) అను పద్యముకన్న మిక్కిలి కఠినతరముగా స్యందనస్థిత యను పద్యము. దానినే యిచ్చట నుదాహరించుచున్నాను. ఈరీతి కఠుత్వమున కిదియే మంచి పరిమాణము. ఇంతటి యశిథిల జటిలపదబంధనము మరి యెవ్వనియందును గానము. ఆముక్తమాల్యద యర్థము కాకున్నంత మాత్రాన దాని గొప్పతనమును మనము తూలనాడకూడదు. అది యర్థముకాలేదన్న యది యర్థము చేసుకోగలిగిన సామర్థ్యము మనకు కల్గలేదని విచారింపవలెను.

సీ॥ స్యందనస్థిత బింబజః క్షతత్ర జాడ్యకృ
    (ద్ఘ) ఘర్మరుద్గరుజ్ఝాటకృతములు
క్రవ్యాసిరాడ్ఘాతి కదనసృగ్ఘ్రాణ
    స్ఫుటకల్య హావభు కృత్కృతములు
మోధవర్మిత హత్పుటోత్క్రాంత పిజపాత
    సాలాశ్మకృత ముహుష్ఠాత్కృతములు
పరితోగ్రి రక్షః కబంధు ఘోరత్ప్రగారి
    భగ్న భోగ ఘటేంద్ర ఫూత్కృతములు

కాంతి రధ్యపిరంతర ఛాయుచితములు
దివ్య కావేర కాద్మనోర్త్రేపితములు

కలుషము లపంచముగాత లంకాపురాంగ
ణాంబర చలత్కలంబ కదంబకములు.

శ్రుతికటుత్వమంత నుదాహరణము. ఇంకను "కాంచెక్ క్షుణ్ణవ్న" "అర్ధావాగ్య బుధం" ఇత్యాదు లుదాహృతములు. ఎట్లయిననేమి ఆముక్తమాల్యద భస్మసంవృతమైన మహాగ్ని కణము, బహుజనపల్లి సీతారామాచార్యులవారు గూడ కొన్ని వ్యాకరణ దోషంబు లున్నవని వచించిరి. కాని పై దోషముల పర్యాలోచన మప్రస్తుతము.

ఇంక అకాండ ప్రకాశనముగూర్చి కొంత పరిశీలింతము. పై విషయమునకు కొంత కథా సంవిధానము చర్చింపవలెను. అకాండ ప్రకాశన మనగా సన్నివేశములను హఠాత్తుగా జొన్పుట. ఇందలి సంఘటన లిదివరకే తెలిసియున్నాము. విష్ణుచిత్తునికథ, ఆముక్తమాల్యద చరిత్రి యీ రెండు ప్రధానగాథలు. గ్రంథనామమునకు సరి పోయినది. కాని మధ్యన యామునాచార్య చరిత్రము, ఖాండిక్య కేశిధ్వజవాదము, చండాల బ్రహ్మరాక్షస సంవాదములు మధ్యలో కల్పించి

నాడు. ఈ కథలను గుర్చి వ్రాయుటలో శ్రీరా యలకున్న లక్ష్య మిదివరకే వచించియుంటిని. విష్ణుచిత్తుడు స్వమతస్థాపన చేసిన తర్వాత తనమత ప్రాశస్త్యమును తెలుపుటకే ఖాండిక్య కేశిధ్వజసంవాదము చూపెను. అకాండ ప్రకాశనమనగా కారణ కార్య సంబంధములేనిది యే విషయము సంభవింప కూడదు. ఖాండిక్య కేశిధ్వజ సంవాదములో విశిష్టాద్వైతమత సిద్ధాంతము చక్కగా చెప్పబడినది. ఆత్మ నారాయణ స్వరూపమని, ప్రాపంచిక బంధంబు మోక్షంబు చేరుటకును మనస్సే కారణమని వేదాంతతత్త్వబోధ వివరముగా చెప్పబడినది. విశిష్టాద్వైతమత సిద్ధాంతమంత వివరముగా విపులముగా పృథివీపతికి చెప్పినగాని యాతనికి వైష్ణవమతము దెక్కుడు గౌరవము భక్తి కుదురదు. 4 వ ఆశ్వాసము పూర్తియగువరకు అకాండ ప్రకాశన మెచ్చటను లేదు. విష్ణుచిత్తుడు మనుపు గృహమునకు కేతెంచునపుడు శ్రీమన్నారాయణుడు సాక్షాత్కరించె. ఇక్కడ తానెందుకు సాక్షాత్కారము గావలెనన్నది మూలములో కలదు. దానిని శ్రీరాయ లేమిచేయుగలడు. కాని ప్రబంధమునకు శ్రీమన్నారాయణుని దశావతారస్తవ మవసరము

ప్రకాశనమునకు ప్రసాదమాహాత్మ్యమునకు శ్రీ కవిత్వమున కాకరము ఆముక్తమాల్యద యను టలో తప్పియుండదు యెవ్వ.

# 22

# కృష్ణరాయల ఆత్రీయత- చిత్తవృత్తి.

**ఆముక్తమంయుదోబ్బోధింపబడిన [illegible] శ్యము.**

కృష్ణరాయ [illegible] క యు [illegible] త [illegible]. ఆతని [illegible] మన్న [illegible] కావునసే దేశంబు తెలుగేను తెలుగువల్లభుండే అని అన్నాడు. తన కవిత్వము శ్రీహరి కళంకము తీర్పగల మహత్త్వము గలదని వచించినాడు. [అదియే మన ఆముక్తమాల్యద పూలమాలను ప్రథమమున ధరించి మరల శ్రీరంగేశ్వరుని కొసంగినది.] శ్రీహరియే యక్కుడువగప్పు ప్రియాపరి

భాస్కర భారతీభూషణ అన్నాడు. అదిగాక నేను తెలుంగు రాయ నేగ కన్నడిరాయుడను కాని అన్నాడు. అంకితముపొందిన వెంకటచలపతికి అది యును శ్రీమన్నారాయణుని యాదేశానుసారమే. అందును నాలెనికి స్వప్నమందగపడి శ్రీ హరి యాజ్ఞాపించెను. అదియునుగాక తన కవిత్వము భావధ్వనియుక్తముగాను, అలంకారయుక్తముగాను ప్రౌఢముగానుండునని మొదటనే వచించినాడు. ఆతడు పరవిష్ణుచిత్తుడే. ఆతడు ద్వయసన్మనవచనుడు కావుననే శాంతిని సుఖదుఃఖములు సమానాములు తత్త్వములుగ నతడు పరిగణించుకొన్నా రాజ్యమేలినాడు ఆతడు రంగాండూర్మధుద్విషద్విషుడు కావుననే యింత భక్తిపూరితమగు పాశ్వ ప్రబంధము వ్రాయగల్గెను. భక్తిపరుడు కాకపోయిన యింత భక్తిభావముల నింత చమత్కృతితో నిముడ్చలేడు. ఛందోబ్బంధత దంతవాగపశనా నిష్పందద్వైతసుసంవిదాలయుడు కావుననే తన కున్న వేదాంతమందలి సంపూర్ణ పాండిత్య మెల్ల రకు తెల్లముగావించినాడు.

ఆముక్తమాల్యద వ్రాయుట విశిష్టాద్వైత మత సిద్ధాంతమును సిద్ధాంతరీకరించుటకే, ఆనాడు

శైవమతమునకున్న నిరసనము పూర్తిగా వర్ణింపబడియున్నది. రెండవ పాండ్యరాజును యామునాచార్యుని సహాయమున, భార్యసహాయమున వైష్ణవ మతానుయాయినిగా జేసినాడు. ఆత్మ శ్రీమన్నారాయణ స్వరూపము సృష్టి స్థితి లయముల కధిపతి యతడేయని నిర్వచించుటకే ఆముక్తమాల్యద వ్రాయబడినది. "ఏకోనారాయణాసీః" అను నుపనిషద్వాక్య మొక్కటియే సత్యము. మిగిలినది యబద్ధము. ఆత్మ శివస్వరూపముకాదు, అసలు శైవమతము మతమేగాదు. శైవమతావలంబి లింగము కట్టుకొనవలెను, వైష్ణవమత మవలంబించినవాడు శంఖచక్రాంకితుడు కావలెను. ౧౦౮ విష్ణుచిత్తీయమునందు ప్రతిపాదింపబడిన వైష్ణవ మతమును, వైష్ణవమత సిద్ధాంతములను వివరముగ, విశేషముగ, విమర్శనగ, వక్ష్యమాణ విధమున తెలుపుచున్నాను.

నారాయణు డొక్కడే సత్యము. మహేశుడు నాస్తి, బ్రహ్మ, భూమి, నభము, సూర్య చంద్రాదులు లేరు. నారాయణునికన్న మించిన దేవుడులేడు. తానుగానట్టి దేహమందు తానునెడి

తలంపును, బంధు మిత్ర కళత్ర పుత్రాదులు తనవారను నీ రెండు నజ్ఞానవృక్షమునకు మూలబీజము పంచభూతాత్మకమయిన శరీరమందు జీవాత్మ అవిద్యవలని దట్టంపుతెరులచే నావరింపబడినవాడై అహంకార మమకార భ్రాంతిలో తిరుగుచుండును. ఆత్మ పృథివ్యాపస్తేజో వాయ్వాకాశములకంటె వేఱయి ప్రకాశించుచుండుకాన దేహ మాత్మ గాదు. పుత్ర మిత్ర కళత్రాదులు దేహమునకు భోగ్యములు కాని యాత్మకు చెందవు. మానవునకు జనియించిన పుత్రులను తనవారలని తలంపరాదు. దేహ మాత్మకాదు. పాంచభౌతికమయిన శరీరము పాంచభౌతిక భోగానుభవములచేత నిలుచును. భౌతికము కానట్టి యాత్మకు భౌతికములయిన భోగములంటవు. సంసారియైన జీవుడు వేలకొలది పుట్టు-పయనములుగల సంసారసాగరమందు అనాదికర్మ వాసనలనెడి ఘూర్ణిలో మునుగుచు అవిద్యయనెడి వేడినీళ్ల స్నానముచే ఆ కర్మవాసనాధూళిని కడిగికొనునో అప్పుడవిద్యారూపసంబంధము బడలిక తీరిపోవును. అజ్ఞానాంధకార తమసము పటాపంచలై జ్ఞానజ్యోతి ప్రకాశించును.

ప్రాణులకు బంధమోక్షములకు మనసే కారణము. ఆమనస్సు సవిషయమైనచో బంధముం జేయును. నిర్విషయమైనచో మోక్షముచేయును. చిత్తము పరాయత్తముకాకుండ బ్రహ్మము ను చింతించుటయే యోగమనబడును. అది మోక్షమునకత్యావశ్యకంబు. బ్రహ్మమే యోగాశ్రయము. బ్రహ్మము ద్వివిధములు మూర్తము, అమూర్తమని. పరము, అపరమును బ్రహ్మమిరుదెఱంగులు అందు పరము ముక్తమైయున్న యగాత్మ అమూర్తమగుటంచేసి ఉపాసనకు శక్యముగాదు. [illegible] హిరణ్యగర్భాది రూపంబులనుండు బద్ధజీవసంఘాతమగు నపరబ్రహ్మము మూర్తివంతమగుటంజేసి నుపాసింప శక్యమయినను భావనాత్రయము కలదై యుండుటచేసి నుపాసనకర్హముగాదు. భావనాత్రయము నుపాసించుట శుభాశ్రయముగావున విష్ణువు నుపాసించుటే శ్రేయస్కరము. యోగులకు హృదయమందు ధ్యానోపయోగియై అమూర్తమైన ముక్తినొక రూపము నిష్ఠానామకము కలదు. దానినే ప్రాజ్ఞులు సత్తని వ్యవహరింతురు. ఆ రూపమే సమస్త శక్తులకు ఆశ్రయమై కల్యాణగుణములు కలదై మహిమాతిశయముచే నొప్పుచుండును.

ఆ విష్ణువునకు (దేనిని ప్రాజ్ఞులు సత్తని యందురో) యీతని కొక స్థూలరూపము కలదు. యేదనిన

“ శరదిందు చకచకస్స్మయ జిత్వరిసన్నాస్యు
దొడ్డ కెందమ్మి కన్దోయివాని ”.

యిదివరకే నుదాహృతము. ఇటువంటి స్వరూపము గలవానిని చింతింపవలెను. ఇదియే యిందు బోధింపబడిన పరమోద్దేశ్యము విశిష్టాద్వైతమత సిద్ధాంతము.

ఆనాటి మత్స్యధ్వజుడే శ్రీ రాయలు. అతడు మంచి దానపరుడై నగరీపరిశోధనార్థము శ్రీరామచంద్రునిపగిది యసగుచు బుధజనవిధేయుడై వేదాంత కవితాగోష్ఠులతో కాలము గడుపుచుండెను. శ్రీ రాయలు మంచి రాజకీయవేత్త. దానసే చక్కగ యంత వివరముగ విభజించి పాలింపుమను రాజ్యపరిపాలనావిధానమును బోధించెను. అతడు మంచి జ్యోతిష శాస్త్రజ్ఞుడు. అందుకు ప్రబల ప్రమాణ మీ క్రిందిపద్యమే.

మ. మునుపే చంద్రబలంబుగల్గి మల
యంపుఁ గమ్మలేగాడ్పు దే

రుననే తెంచు లతాంత బాణునకు
సూర్యాంశుస్నిహిం గ్రొత్తగా
ననుకూలించె జలంబునన్ వరహి
ణీ పాన్థాపహారంబు సే
యన నూహించువిధాతకృత్యమది
యేలా మాను నెప్పట్టునన్.

కృష్ణరాయలుకూడ మంచి భక్తుడు. బుధ జన విధేయుడు. అతని కొలువుకూటము సంక్రందనుని కొలువుకూటమువలె నలరారుచుండెను. అతడుకూడ "రాజానాం బహువల్లభాః" యను సామెతను సార్థకముచేసినవాడే "ఆంధ్రుడే"

ఇంక ఆత్మీయత (Personality)ను కొంత పరికింతము. అతడు మొదట రాజు. తరువాత సామాన్యజీవితము గడపినవాడు. నీలమేఘము డాలుడీలు సేయగజాలు యని వర్ణించిన పద్యము కొంచె మాతనికి వర్తించిన నక్షీణముగట్టి కొలువుకూటమున సింహాసన మధిష్ఠించి నకుంఠిత గరిమతో రాజ్యమేలిన రాజన్యుడు. ఇతర రాజన్యుల రాజ్యంబుల సామ్రాజ్యంబున కాజ్యంబుపగిది గావించినవాడు. సంగీత విద్వాంసుడు. వేదాంతోపాసనగలిగినవాడు.

# 23

# శ్రీ రాయల కావ్యస్థానము.

ఇప్పుడాముక్తమాల్యదను పంచ ప్రౌఢ కావ్యములతో పోల్చి కావ్యలక్షణములబట్టి కావ్య స్థానము నిర్ణయించవలసివున్నది. కావ్యలక్షణము లన్న మహాకావ్యలక్షణములు మరియు ప్రసాద మాధుర్య కావ్యగుణములు. పంచప్రౌఢ కావ్యము లేవనగా

1. శ్రీనాథ కవిసార్వభౌముని విద్వదౌషధమగు శృంగార నైషధము.
2. శ్రీనాథ విద్యాధికారి అయఃపిండమగు కాశీఖండము.
3. పెద్దనామాత్యుని మనుచరిత్రము.
4. తెనాలిరామకృష్ణుని పాండురంగమహాత్మ్యము
5. శ్రీరాయల విష్ణుచిత్తీయ నామాంతరమగు ఆముక్తమాల్యద.

సంస్కృతకావ్యమే ఆంధ్ర ప్రబంధమని వచించియుంటిని. కావ్యలక్షణములు సంస్కృతాలంకారికులీరీతి నుద్ఘోషించియున్నారు.

నగరార్ణవ శైలర్తు చంద్రార్కోదయవర్ణనమ్
ఉద్యాన సలిలక్రీడామధుపాన రతోత్సవాః
విప్రలంభో వివాహశ్చ కుమారోదయవర్ణనమ్
మంత్రద్యూతప్రయాణాజి నాయకాభ్యుదయా అపి
ఏతానియత్రవర్ణ్యంతే తన్మహాకావ్యమిష్యతే
ఏషామష్టాదశానాం తైః కైశ్చిదూనమిష్యతే.

(విద్యానాధుని ప్రతాపరుద్రీయము)

ఈ పై యష్టాదశవర్ణనలలో ఆంధ్రప్రబంధ కర్తలు కొన్ని వర్ణనలనే పాటించిరి. అవియే పుర వర్ణన, నాయకవర్ణన, వేటవర్ణన, ద్యూతవర్ణన, విప్రలంభవర్ణన, చంద్రార్కోదయ వర్ణనములు, ఉద్యాన సలిలక్రీడలు, వివాహవర్ణన, శైలఋతు వర్ణన లిత్యాదులు.

ఆముక్తమందు పురవర్ణన, ప్రయాణవర్ణన, విప్రలంభవర్ణన, ఋతువర్ణన, ఉద్యానవర్ణన, వివాహవర్ణన, దశావతార స్తవము, రాజనీతి యిత్యాదులు వర్ణింపబడియె. కావ్యమునగానే శృంగారమేకాని, భక్తియేకాని, వరమేకాని ప్రధాన రసముగా నుండవలెను. ఇందు భక్తిశృంగారములు

కలవు. విష్ణుకీర్తనకథ భక్తిరసమును, ఆముక్త మాల్యదా చరిత్రము శృంగారరసమును తేటతెల్లము చేయుచున్నది. ఈ గ్రంథరాజమందు సామాన్య వర్ణనలేగాక కొన్ని యనన్య సామాన్యవర్ణనలు జొప్పించినాడు. పల్లెటూరి జీవితముల దృశ్య ములు, నాడు భోజనమం దుపయోగించెడి పదార్థ ములు, రాజనీతి చెప్పుటలో తనొక రాజకీయవేత్త యని తానారీతి రాజ్యమేలితినని చెప్పుటకుచేసిన పన్నాగము. ఋతువర్ణనలు విసువుజనింపనట్లుగా జేసెను. కృష్ణరాయలు మంచి ప్రకృతిశాస్త్రవేత్త. ఈ పై పేర్కొనబడిన యధికమగు క్రొత్త వర్ణనలు శ్రీ రాయల గ్రంథమునకు ప్రాశస్త్యము గల్పించు చున్నవి. ఇతడు ఋతువర్ణనలో చూపినప్రతిభ య ప్రతిమానము. కృష్ణరాయల ఋతువర్ణనయందున్న విశేషమన యాతడు ప్రకృతిలోని సామాన్యమగు స్వాభావిక విషయములను సంపూర్ణ విమర్శతో వర్ణించును. మచ్చునకై యీ చిన్ని విషయమును గనుడు.

అలపర్జన్యుడు భానుడన్గలిమిలో
నభ్రింపు పెన్గొప్పరన్

జలమార్గా బిసుగుక్కజాత్యపు టయ
స్కాంతంపు సత్తున్కలో
పలజూప న్మహిమాది లోహరజముల్
పైబర్వెనాలిచెనా
త్కాల ప్రాగ్ధావముషుతోగ్నిలోన్నదల గ్ర
ద్దంతై దివిన్ లేచినన్.

వర్షాకాలమున సూర్యుడుండగానే మేఘముగుట, వెంటనే సుడిగాలివీచుట, తరువాత గ్రీష్మకాలోష్ణవాయువులు భూతలమునుండి మింటికెగయుట సహజముగదా! ఇదే విషయమును కవి చెప్పదలచినది. దానిని చక్కగ సూర్యుని కొలిమిగాను, ఆకాశము వర్షాధిదేవతయైన యింద్రుడు ఋతుకాలము యథామితికై వృష్టినోసంగ నుంచుకొన్న కళాయిగా నుత్ప్రేక్షించినాడు. పది నెలలనుండి నీరునింపక పడవైచినందున త్రుప్పేమయిన బట్టి బెజ్జములుపడి అతుకులు నోరుదెఱచిన యెడల కళాయిలోని నీరు నిలువక కారిపోవునుగాన కళాయిని ఆ కొలిమిలో కాల్చి మరమత్తుసేయుటలో కరము దిట్టవరచుటకై దానిలోపెట్టిన పిడుగు జాతియొక్క సంబంధమైన సూదంటురాయిగాను

వెంటనే సుడిగాలి వీచుటయు వానిచే భూతలము నుండి కదలిన వేసవికాఱుమబ్బులు సెగలు మీటికెగయుటయు యీ సూదంటురాయిచే ఆకర్షితములై భూమిమీంది యినుపగజములు లెగిరిపోయి ఆ రాతి తోనుకపైబడి అతుకుకొనినట్లుండెను.

సామాన్య విషయమును అనన్యసామాన్య నుత్ప్రేక్షాలంకారములచే నూతనముగజేసి నొక్క విషయమునే మరల మరలచెప్పి మనమనములలో గూడ భావమును గ్రహింపచేయుటయే యీకవి లక్ష్యము.

శృంగారరస వర్ణనకు శ్రీనాథునికి, భక్తిరసమునకు పాండిత్యమునకు రామకృష్ణునకు, వర్ణనాపటిమకు పెద్దనకు, నిస్సందేహముగ పోల్చవచ్చును. శ్రీరాయలు శృంగారరస వర్ణనయందు శ్రీనాథునకుగాని మహాకవి శ్రేష్ఠులగు కాళిదాసునకుగాని యేమియును తీసిపోఁడు. శ్రీనాథుడు శృంగార రస సామ్రాజ్య సర్వజ్ఞుడు.

## కాళిదాసుని మేఘసందేశము.

తన్వీశ్యామా శిఖరిదశనా పక్వబింబాధరోష్ఠీ
మధ్యేక్షామా చకితహరిణీ ప్రేక్షణా నిమ్ననాభిః

శ్రోణీభారాదలసగమనా స్తోకనమ్రాస్తనాభ్యాం
యాతత్రస్యా ద్యువతివిషయే సృష్టిరాద్యేవ
ధాతుః

శ్రీనాథుని శృంగారనైషధము.

సీ. నిబిడశైశవ యౌవనీయ సంధ్యావేళ
యౌనన చంద్రబింబామృతంబు
లవనామృతాంశు బాలప్రభాజాలంబు
బంధుజీవలతాంత బాంధవంబు
పరిపక్వబింబికా ఫలవిడంబనముద్ర
విద్రుమద్రుమలతా విభ్రమంబు
మదననారాచ కోమల హైంగుళచ్ఛాయ
యస్మన్మనోను రాగాంకురంబు
మహిత లావణ్యగుణ జాయమాన బహుళ
మాధురీ చిత్రశోభా సమన్వితంబు
ప్రార్థనాకల్ప పాదపప్రాజ్యఫలము
తీయపూదేనియల త్రోవి తీవమోవి.

ఆముక్తమాల్యద.

క. లేగౌదిగ నితంబము
వ్రేగున త్రెంపుడియగని విరించిబిగింపఁ

లోకముఁడీ యుగీయొనదలుగ
నాగోకస్త్రీని గభీరనాభిసొంగుఁ.

పాండిత్యమునకు శ్రీరంగము వర్ణించు
"చని కాంచెఁ విరజాభి"
యిత్యపూర్వ ముదాహృతము చూడు పేజి 57.

అను పద్యమునకు కాశీఖండములోని

శా. గాంచెఁ గాంచనగర్భసంభవుఁడు ద
  గ్రగ్రావకోటిస్థల
చంచన్నిర్ఝరవేణికాసలిల సం
  జాతాబ్జ సౌగంధ్యముఁ
బంచాస్య స్ఫుటకంఠనాదహత శుం
  భత్కుంభి గర్వాంధ్యముఁ
స్యంచద్ఘాటక భూమిభృచ్ఛిఖరగ
  ర్వావ్యంగ్యముఁ వింధ్యముఁ.

అను పద్యమునకు బోల్పవచ్చును. మనుచరిత్రకారుడుకూడ రాయల పండితపరికాండుడే. ఆత డుద్ధీవాగ్విబుధం అను పద్యమునకు

మ. చకిత్రైణాహుతి దావమావలిత ఘృ
చ్ఛస్వల్పకచ్ఛాంత
రస్సుకమద్వగ్రిహాయోంకుభల్లుకము వ
గ్రోభాగ నిష్టిక్తడిం
భక వల్గస్సవగీకదంబముహ్రాదాం
భః ప్రోద్ధితక్రోడనా
యకమాభీలముఖ ద్విపిస్థపుంశితం
బయ్యేౕ తనంబున్ రేఁ.

అదియునుగాక రాయలాముక్తదా వివాహ ఘట్టములలో ఆముక్తదాలంకార క్రమము తెలుపుచు పద్యమొక్కటి వ్రాసెను. శ్రీనాథుడు దమయంతి నలంకరించు ఘట్టములో వచనము వ్రాసె. సరి,

శ్రీనాథుడు:—

వ. "కనకవేదికాంతరంబునం బసిండి పీఠంబున నునిచి ప్రతిపత్తికంబును" అను వచనము.

ఆముక్తమాల్యద:—

సీ. యావకద్రవమున నరుణాంఘ్రి నఖపంక్తు
లభ్యక్తములుచేసె నతివయోష్టు

నయికల వ్రేళ్లమట్టియలు బిల్లాండిడి
పాయవట్టము బెట్టి బైనొకర్తు
నెరికవట్టి పసిండినీటి వ్రాతచెలంగు
వలిపట్టు రహింగట్టి వెలదియొకర్తు
కటిసీమ గనకమేఖలజేర్చి తారవపో
రములు గలించె గంఠముననొకర్తు
కటకములు హస్తసరము లంగదము లంగు
ళీయకములును బాహువల్లికల వ్రేళ్ల
నిలిపి తాటంకనాసామణుల నమర్చి
బొనిపె సీమంతవీధి జేర్చుకక్కయొకర్తు.

శ్రీనాథుడే పరిబంధపోకడల కనుకరణేయు డనకతప్పదు. పోతనామాత్యుడు వ్రాసిన "ఎవ్వనిచేజనించు" నను పద్యమునకు "ఎవ్వనిచూడ్కి చేసి జనియించు జగ"మను పద్యము వ్రాసినాడు.
రామకృష్ణుని పాండురంగమహాత్మ్యము:-

శా. అంభోరాశి గభీరభీరహిత చి
త్తాభోగభోగావళీ
సంభారాపుర రాజరాజకృత పూ
జా యోగ యోగర్ధి మి

శ్రాంభోజా హిమధామసుధాంశుహితా ని
త్యావాస లక్ష్మీనను
జృంభాలంకృతి వక్త్రివక్త్రిభిరాఖ
శ్రీమద్గుణప్రాభవా.

దీనికి "బాలార్కాంశు విజృంభితామల శర
త్పద్మాక్షు"యను పద్యమును పోల్పవచ్చును. అన
యునుగారు యీ క్రింది రామకింగ కవిలింగసి పద్య
మునకు,

శా. శాసోత్తేజిత రత్నలక్ష్మిక గుముశి
న్నావత్కిశోరాకృతిక
రేణుక్షాళన శాలిమూర్తి కలభ
శ్రీదోహదోద్యన్నవ
త్వక్పేశీజపరిభ ముక్తకంచుక ఫణి
స్ఫూర్తిక సధిబాంధవ
శ్రేణిక ప్రణవకారవోజ్జ్వల కళా
తోక్రాంతరైవతక.

దీని నించుమించుగా "స్వామీ నన్ను నిశ్శ
పురాంతకతో"యను పద్యమునకు పోల్పవచ్చును.
పైదాని సంత సింహావలోకనముచేసిన యీతని
కవితాధార యప్రతిమానము. పాత్రపోషణమా

యనన్య సామాన్యము, కథ నడిపించు తీవియూ యనిర్వచనీయము. రచనాసంవిధానమూ ప్రశంసనాతీతము, పాండిత్య మపారము, భావగాంభీర్యమూ యత్యలతేసంస్తుత్యంబు, వర్ణనా బాహుళ్యమూ వర్ణనాతీతము, సందర్భోచిత మృదుకఠినపదలాలిత్య ప్రయోగదక్షతయూ సంస్తుత్యనాతీతము. ఆంధ్ర వాఙ్మయమందా ముక్తమాల్యదకు స్వతంత్ర ప్రౌఢప్రబంధముగ ప్రత్యేకస్థాన మొసంగవలెను. ఈతడాంధ్ర భారతి కర్పించిన సారస్వత ప్రసూనమాలిక యత్యంత సౌరభభరితమైనది. శ్రీనాథుని పెనముల పోకడలు వాగ్గుంభనము, పోతన్న వృత్త ప్రయోగము, సోముని శబ్దార్థపటిమ, రామకృష్ణుని పదక్రమము యీతనికి గుదిరినది. ఆంధ్ర వాఙ్మయమునకు సమగ్రాధికారచరిత్ర లేదు. వ్రాయుబడ లేదు. ఎప్పుడస్మద్గురువర్యులవంటి విద్వద్వ్యాఖ్యలు వ్రాయుదురో తెలియదు. వ్రాయబడిననాడు నాంధ్ర కథనాసంవిధానము చక్కగ నిర్వహించినందులకు శ్రీనాథ కవిసార్వభౌమునకు, ప్రౌఢ ప్రబంధరచకాంధ్రభోజునకు ప్రత్యేకత స్థానమొసంగుదురు—తప్పదు—తథ్యము.

సంపూర్ణము

# క్షమార్పణము.

శా. ఆంధ్రంబన్న మదీయమానస మమం
దానందమా కృష్ణరా
యాంధ్రక్ష్మావిభుడన్న యెంతో యభిమా
నంబా తదీయుండు తా
నాంధ్రుండంచు వచింప వ్రాసిన తదీ
యాముక్తమాల్యంబుపై
ఆంధ్రంబందు విమర్శ వ్రాయ బుధులా
రా నన్ను మన్నింపరే. 1

శా. ఆముక్తంబు ప్రబంధరాజమనుచున్
ప్రాజ్ఞుల్ వచింపంగ నా
కా మూలాగ్రముగా పఠింపగలిగె
న్నత్యాదరంబున్ తదీ
యాముక్తంబుపయిన్ రచించితిని ప
ర్యాలోకనంబంచు యా
నామం బర్హమటంచు మద్గురుడు నా
ణ్యంబొప్పగా జెప్పగన్. 2

మ. వరుసన్ వ్రాసిరి ప్రాజ్ఞులెందఱో మహా
ప్రాగల్భ్యపారీణతన్
సరసాలంకృతమౌ విమర్శనల నీ
సద్గ్రంథరాజంబుపై
మరలన్ చర్వితచర్వణంబనుచు కో
పంబూనకే యీ ప్రభా
కరు మన్నింతురుగాత ప్రాజ్ఞులు కటా
క్షంబుంచి వాగ్దక్షతన్. 3

మ. అభినందింపరు నన్ను తుచ్ఛులయి నీ
ఖ్యావ్యాళిపందష్టులై
అభిమానంబగు గ్రంథరాజముపయిన్
వ్యాసంబువ్రాయంగ వా
క్ప్రాభవంబు న్నెగజిమ్ముల్ గ్రంథమది యీ
ప్రౌఢత్వముల్ తెల్య వా
క్ప్రాభవంబున్ గలదే యటంచు మదిలో
భావింతు రెల్లప్పుడున్. 4

మ. సరసాలంకృతమై విదగ్ధపరినా
సారస్య సంయోగ్యమై

సరళంబై నొకచో నిగూఢమగు భా
షాగుంభనాపూరమై
మెరయన్ కర్ణకఠోరశబ్దములు పా
రీణ్యానుకూలంబులై
మురిపంబొప్పగు కృష్ణరాయకవితాం
భోజాస్య ప్రార్థించెదన్.



మీ కు

ఏ ఆంగ్ల, ఆంధ్ర గ్రంథములు

కావలసినను

# ఆంధ్ర బుక్కుహౌసు

సుల్తానుబజారు :: హైద్రాబాదు.

అని వ్రాయుడు.

« Printed at »
TARANI PRESS
« SEC'BAD. »

# మహారాజపోషకులు.

## శ్రీ శ్రీ శ్రీ విజయనగరము మహారాజావారు.

## రాజపోషకులు.

శ్రీ కిర్నాం సత్యనారాయణగారు సికింద్రాబాదు.
శ్రీ అగ్నిపల్లి రామకృష్ణయ్యగారు ఖమ్మం.
శ్రీ గెల్లా సత్తెయ్యగారు ,,
శ్రీ గెల్లా కేశవరావుగారు ,,
శ్రీ సుగ్గల తిరుమలరావుగారు ,,
శ్రీ బెల్లంకొండ కృష్ణమూర్తిగారు ,,
శ్రీ కారంసెట్టి నరసయ్యగారు ,,
శ్రీ కండె సూర్యనారాయణగారు ,,
శ్రీ దాచేపల్లి వెంకటరామనరసయ్యగారు ,,
శ్రీ రాయపూడి రంగయ్యగారు ,,
శ్రీ మిరియాల నారాయణగుప్తగారు ,,
శ్రీ అకుల లక్ష్మీనారాయణగారు ,,
శ్రీ మొరిసెట్టి లక్ష్మీనరసింహంగారు ,,
శ్రీ సుగ్గల నాగేశ్వరరావుగారు ,,
శ్రీ కంభంపాటి పుల్లయ్యగారు ,,
శ్రీ చలువాది నాగభూషణంగారు మధిర.

## పోషకులు.

శ్రీ రామచంద్రరావుగారు *H.C.S.*
శ్రీ కె. ఐ. విద్యాసాగర్‌గారు *H.C.S.*
శ్రీ కో. చంద్రశేఖరరావుగారు ఖమ్మం.
శ్రీ కురుకుల్ల నారాయణగారు ,,
శ్రీ రాయపూడి రామకృష్ణయ్యగారు ,,
శ్రీ సోమా కోటయ్యగారు ,,
శ్రీ గ. చిన నరసింహంగారు ,,
శ్రీ ములుగూరి పుల్లయ్యగారు మధిర.
శ్రీ గొర్తి లక్ష్మీనారాయణగారు.

# సాధన సమితి ప్రచురణము

★

| | | |
|---|---|---|
| అంజలి | ... | (వివిధరచయితలు) |
| ప్రేంచందు అనువాదాలు | ... | శ్రీకేశవస్వామి. |
| పరీక్ష చదువు | ... | శ్రీభాగి నారాయణ |
| నిర్మాణము | ... | శ్రీ 'సాధక్' |
| పాలవెల్లి | ... | (వివిధరచయితలు |
| భోజరాజు | ... | శ్రీగాదిరాజు వెంకట |
| మధుకిణములు | ... | శ్రీపిల్లలమర్రి |
| సాంధ్యగీతి | ... | శ్రీసూర్య చంద్రులు |
| వాహ్యాళి | ... | శ్రీబూర్గుల రంగనా |
| భగ్నహృదయుడు | ... | శ్రీభండారు |
| ఆముక్తమాల్యద పర్యాలోకనము | } | శ్రీవెల్దండ |
| సాహితీ విపణి | ... | (అచ్చులోనిది) |

సాధన సమితి :: సికింద్రాబా